

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha


PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 330, పేజీలు : 10+4 వెల : 6.50



ఇవిఎం తరహాలో ఇక ఆర్‌విఎంలు 3లో

మతోన్మాద శక్తులను అడ్డుకోవాలి: పినరై 7లో

## విస్తరిస్తున్న కొత్త కరోనా!

### 2023లో మరింత వ్యాప్తి!

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** జనవరిలో భారత దేశంలో కరోనా కేసులు పెరిగే అవకాశం ఉన్నందున రాబోయే 40 రోజులు చాలా కీలకమైనవని, అప్రమత్తంగా ఉండాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. గత కరోనా వేవ్స్‌ను పరిశీలిస్తే, కొత్త వైరస్ వేరియంట్స్ తూర్పు ఆసియాను తాకిన 30-35 రోజుల ≫2

# 783 గ్రూప్-2 పోస్టులు


## ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

## జనవరి 18 నుంచి దరఖాస్తులు

## 18 విభాగాల్లో పోస్టుల భర్తీకి టిఎస్‌పిఎస్‌సి ప్రకటన జారీ

## సెక్షన్ ఆఫీసర్ పోస్టులు అధికం

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీ ఎస్‌సీ) మరో శుభవార్తను అందించింది. ఇప్పటికే గ్రూప్-1, గ్రూప్-3 నోటిఫికేషన్లను జారీ చేసిన టీఎస్‌పీఎస్‌సీ గురువారం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. 18 విభాగాల్లో మొత్తం 783 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్‌సీ గురువారం నోటిఫికేషన్ నంబర్ 28-2022ను జారీ చేసింది. గ్రూప్-2 దరఖాస్తులను జనవరి 18 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు కమిషన్ కార్యదర్శి అనితా రాజేంద్రన్ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి 16 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు. గ్రూప్-2లో అత్యధికంగా జనరల్ అడ్మినిస్ట్రేషన్‌లోని అసిస్టెంట్ సెక్షన్ ≫2



ముచ్చింతల్‌లోని సమతామూర్తి విగ్రహాన్ని గురువారం సందర్శించిన రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో చినజీయర్‌స్వామి, గవర్నర్ తమిళిసై, మంత్రి సత్యవతి తదితరులు



## హైవేపై రన్‌వే

### విమానం ట్రయల్ రన్ సక్సెస్

**ప్రభాతవార్త ప్రతినిధి-ఒంగోలు:** బాపట్ల జిల్లాలోని కొరిశపాడు మండలం పిచికలగుడిపాడు సమీపంలో 16వ నెంబరు జాతీయ రహదారిపై 4.1 కిలోమీటరు పొడవున 33 మీటర్ల వెడల్పున, కాంక్రీట్ ఎయిర్ స్ట్రిప్‌ను నేషనల్ హైవే అథారిటీ నిర్మించింది. ఈ నిర్మాణ పనులు ముగింపు దశకు చేరడంతో గురువారం భారత వాయుసేన అధికారులు నాలుగు ఫైటర్, ≫7

# 8 నెలల్లో ఎన్నికలు!



## బిజెపి టార్గెట్ 90.. మొత్తం 119 స్థానాలకు బిజెపి పాలకుల నియామకం

## జనవరి 16 నుంచి సంజయ్ టూర్

## ఫిబ్రవరిలో ప్రధాని మోడీ రాక

## నాపై ఆరోపణలు చేసిన వారు పర్యవసానాలు ఎదుర్కోక తప్పదు: బిఎల్ సంతోష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్29:** రాబోయే ఎనిమిది నెలల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రావచ్చని మిషన్ 90పై ఫోకస్ చేయండంటూ బిజెపి నేతలకు జెపి జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ పిలుపునిచ్చారు. బూత్ కమిటీల ఏర్పాటుపై దృష్టి సారించాలని, పార్టీ సంస్థాగత నిర్మాణం చేయాలని సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని ఓ రిసార్ట్‌లో రెండు రోజుల పాటు జరిగిన బిజెపి అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పార్టీ విస్తారక్‌లు, పాలక్‌ల భేటీలో గురువారంనాడు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యనేతలంతా ≫2



## ఇక ఇంటర్‌లోనే 'సాఫ్ట్‌వేర్' శిక్షణ

### ప్రభుత్వ జూ. కాలేజీ విద్యార్థులకు ఉచితం: మంత్రి సబిత

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాత వార్త:** ఇంటర్మీడియట్ స్థాయిలోనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రతి ≫2

# ఇన్‌చార్జి డిజిపిగా అంజనీ కుమార్



## ఆరుగురు సీనియర్ ఐపిఎస్‌ల బదలీ

## ఎసిబి చీఫ్‌గా రవి గుప్తా, సిఐడి చీఫ్‌గా మహేష్ భగవత్

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు సీనియర్ ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 31వ తేదీన డిజిపి మహేందర్ రెడ్డి పదవీ విరమణ చేస్తుండడంతో ఆయన స్థానంలో ఇంఛార్జి డిజిపిగా ఎసిబి చీఫ్‌గా వున్న అంజనీ కుమార్‌ను నియమించారు. కాగా ఎసిబి చీఫ్ బాధ్యతలను పోలీసు టెక్నికల్ చీఫ్‌గా వున్న రవి గుప్తాకు అప్పగించారు. హోం శాఖ కార్యదర్శిగా శాంతి భద్రతల అదనపు డిజిగా వున్న జితేందర్‌ను నియమించగా శాంతి భద్రతల విభాగానికి ఫైర్ ≫2






బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో గురువారం గిరిజనులతో మాట్లాడుతున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో గవర్నర్ తమిళిసై, మంత్రి సత్యవతిరాథోడ్ తదితరులు

## ఆదివాసీ, గిరిజనుల పరిస్థితిపై రాష్ట్రపతి సమీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆదివాసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమీక్షించారు. దక్షిణాది విడిదితో భాగంగా సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఉన్న రాష్ట్రపతి గురువారం ఆదివాసీలు, ప్రత్యేకించి గిరిజన సమూహాలు, పీవీటీజీల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సమక్షంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పీవీటీజీల సభ్యులు, విద్యార్థులతో మాట్లాడిన రాష్ట్రపతి ముర్ము విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, రోడ్లు, కనీస మౌలిక సదుపాయలు అమలు జరుగుతున్న తీరుతెన్నులను గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలను గూర్చి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతీ ఏడాది రైతు బంధు ద్వారా 8.50 లక్షల మంది గిరిజనులు, ఆదివాసీలకు ఇప్పటి వరకూ 7,349 కోట్ల రూపాయలను అందించినట్లు చెప్పారు. అలాగే గిరిజన ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందిస్తున్నామని, వైద్య, ఆరోగ్యం నిమిత్తం 437 ఉప కేంద్రాలు, 32 బర్త్ వెయిటింగ్ రూంలు, 7 డయాగ్నొస్టిక్ హబ్‌లను నిర్మించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆదిమ గిరిజన తెగల ప్రాంతాల్లో 31 పాఠశాలలు, కోలముల కోసం ప్రత్యేక ప్రాథమిక, సైనిక పాఠశాలలు, న్యాయ విద్య, ఫైన్ ఆర్ట్స్ కోసం ప్రత్యేక కళాశాలల ఏర్పాటుతో పాటు, దివ్యాంగుల కోసం ప్రత్యేక పాఠశాలను నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. ఇప్పటి వరకూ 918 మంది గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందినట్లు వెల్లడించారు. సింఎ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పథకం కింద 205 మంది గిరిజన యువతకు ఎనిమిది విభాగాల్లో సహకారం అందించినట్లు పేర్కొన్నారు. వీరిలో ఐదుగురు ఆదిమ గిరిజన తెగలకు చెందిన వారు కూడా ఉన్నారని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో గిరిజన సంక్షే శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ కూడా ఉన్నారు.

## 783 గ్రూప్-2 పోస్టులు

>> ఆఫీసర్ పోస్టులు 165 ఉన్నాయి. 126 మండల పంచాయత్ ఆఫీసర్ పోస్టులు ఉండగా.. 98 నాయబ్ తహశీల్దార్ పోస్టులు ఉన్నాయి.

### గ్రూప్-2 పోస్టుల వివరాలు

| | |
|---|---|
| మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-3 | 11 |
| అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్- | 59 |
| నాయబ్ తహశీల్దార్ | 98 |
| సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్-2 | 14 |
| అసిస్టెంట్ రిజిస్ట్రార్ | 63 |
| అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ | 09 |
| మండల్ పంచాయత్ ఆఫీసర్ | 126 |
| ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ | 97 |
| అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ | 38 |
| అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(జీఏడీ) | 165 |
| అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(లెజిస్లేటివ్) | 15 |
| అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(ఆర్థికశాఖ) | 25 |
| అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(న్యాయశాఖ) | 07 |
| అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(ఎలక్షన్ కమిషన్) | 02 |
| డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ | 11 |
| అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ | 17 |
| అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ | 09 |
| అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ | 17 |
| మొత్తం | 783 |

# 8 నెలల్లో ఎన్నికలు!

>> నియోజకవర్గాల్లో పర్యటించి కార్నర్ మీటింగ్‌లు పెట్టాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, వచ్చే మూడు నెలలలోపు ఉద్యమ కార్యారణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. వారానికి ఓసారి మండలం, 15రోజులకోసారి జిల్లా,నెలకోసారి రాష్ట్ర స్థాయిలో సమావేశమై ఆందోళన కార్యక్రమాలను రూపకల్పన చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల హామీలతో పాటు రాష్ట్రంలో ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని వాటిని గుర్తించి ఆందోళన కార్యక్రమాలను కార్యారణ రూపొందించాలని చెప్పారు. జనవరి 16 నుంచి బండి సంజయ్ నియోజకవర్గాలకు వెళ్లనున్నారని తెలిపారు, ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణకు రానున్నారని ఆయన వెల్లడించారు. ఆ సందర్భంగా బూత్ కమిటీల సమ్మేళనం నిర్వహిస్తామని బండి సంజయ్ తెలిపారు. 90 అసెంబ్లీ సీట్లలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని, నాలుగు అంచెల వ్యూహంతో ముందుకు వెళ్తామని తెలిపారు.

మొయినాబాద్ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి బిజెపి జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ స్పందించారు.ఎమ్మెల్యేలకు ఎర కేసుపై తొలిసారి కీలక వ్యాఖ్యలు చేశారు. తనపై ఆరోపణలు చేసిన వవారు పర్యవసానాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు జాతీయ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించాలని పార్టీ శ్రేణులను కోరారు.* ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు సంబంధించి నాపై ఆరోపణలు చేసేవారే సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపైనే ఉందని, నాపై ఆరోపణలు చేసిన వాళ్లు ముందు ముందు పర్యవసానాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. బిఆర్ఎస్ సర్కార్, నాయకులు ప్రజాస్వామ్యానికి శాపంగా మారారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సంపదను రాజకీయాల అవసరాల కోసం దేశమంతా పంచుతున్నారని విమర్శించారు. తెలంగాణ తల్లి పేరుతో ఆమెకే బిఆర్ఎస్ నేతలు ద్రోహం చేశారని ఆరోపించారు. ప్రజలకు నేను ఎవరో తెలియకపోయినా తెలంగాణలో ప్రతి ఇంటికి నా పేరు తీసుకెళ్లారని బిఎల్ సంతోష్ అన్నారు. తెలంగాణలో దుర్మార్గపు పాలనను పారద్రోలాలంటూ కార్యకర్తలకు సంతోషన పిలుపునిచ్చారు. బిజెపి నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలో పార్టీ బలోపేతం,అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం అనుసరించాల్సిన కార్యాచరణపై నేతలు చర్చించారు. బిఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలు,కెసిఆర్ అవినీతి, కుటుంబ పాలన గురించి ప్రజలకు వివరించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ప్రణాళికపై మేధోమథనం చేశారు. కాగా, బిజెపి రాష్ట్ర నాయకత్వం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు పాలక్‌లుగా ముఖ్యనేతలను నియమించింది. నెలలో మూడు రోజుల పాటు నియోజకవర్గాల్లోనే పాలక్‌లు ఉండనున్నారు. నియోజకవర్గాల స్థితిగతులపై ఎప్పటికప్పుడు రాష్ట్ర నాయకత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు,సీనియర్లను పాలక్‌లుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నియమించారు. శేరిలింగంపల్లి పాలక్‌గా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మేడ్చల్ పాలక్‌గా ఎంపీ లక్ష్మణ్, కుత్బుల్లాపూర్‌కు డికె అరుణ పాలక్‌గా నియమితులయ్యారు. జుక్కల్‌కు వివేక్ వెంకటస్వామి, కల్వకుర్తికి రామచంద్రరావు, వరంగల్ తూర్పుకు ఈటల రాజేందర్, ములుగుకు సోయం బాపూరావు, ఎల్లారెడ్డికి రఘునందన్‌రావు,రామగుండం, మహబూబ్‌నగర్‌ల పాలక్‌గా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,పఠాన్‌చెరుకు మురళీధర్‌రావు,చేవెళ్లకు జితేందర్‌రెడ్డి, పరిగికి విజయశాంతి, ఇబ్రహీంపట్నంకు ప్రకాశ్‌రెడ్డి, సిరిసిల్లకు రాణీరుద్రమ, చెన్నూర్‌కు బోడిగె శోభ,జూబ్లీహిల్స్‌కు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,కోరుట్ల సోమారపు సత్యనారాయణ,ధర్మపురికి బాబు మోహన్, హుజురాబాద్‌కు ఏనుగు రవీందర్‌రెడ్డి,ఆందోల్ తుల ఉమ, మల్కాజిగిరికి ఎన్వీ సుభాష్, ముథోల్‌కు రచనారెడ్డి,మహేశ్వరంకు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, రాజేందర్ నగర్‌కు మర్రి శశిధర్‌రెడ్డి, చెవేళ్ల జితేందర్‌రెడ్డి, కంటోన్మెంట్‌కు ఇంద్రసేనారెడ్డి, ఖైరతాబాద్‌కు ఆచారి,నాంపల్లికి అశ్వథామరెడ్డి, కొడంగల్‌కు అందెల శ్రీరాములు, షాద్‌నగర్‌కు జిట్టా బాలకృష్ణారెడ్డి, సూర్యాపేట్‌కు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నల్లగొండకు గరికపాటి మోహన్‌రావు, నకిరేకల్‌కు ఎ.చంద్రశేఖర్, పాలకుర్తికి బూరనర్సయ్యగౌడ్ మెదక్‌కు ధర్మపురి అర్వింద్‌తో పాటు ముఖ్యనేతలకు పాలక్‌లుగా బాధ్యతలు బిజెపి రాష్ట్ర నాయకత్వం అప్పగించింది.

## వారం - వర్జ్యం

30-12-2022 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తె పూర్వాషాఢ
అష్టమి రా.11-41; ఉత్తరాభాద్ర సా.04-56
వర్జ్యం తె.04-41 ల 06-15
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**వృషభం:** ప్రయాణం వాయిదా పడుతుంది. రాజీధోరణి అలవడుతుంది.

**మిథునం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు చక్కబెట్టుకుంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. బ్యాంకులు రుణాలు తీరుస్తారు.

**కన్య:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు సామాన్యం.

**తుల:** వివాదాలకు దూరంగా వుండండి. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. నూతన వాహన యోగం.

**ధనుస్సు:** భోజన సౌఖ్యం. ఉద్యోగం ప్రయత్నం ఫలిస్తుంది. చర్చలు వాయిదా.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. అనుకోని సంఘటన జరుగుతుంది.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. స్త్రీలకు లాభం. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సమతామూర్తి సన్నిధిలో రాష్ట్రపతి ముర్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్29:** శీతాకాల విడిదిలో భాగంగా తెలంగాణలోని ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా, ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో పర్యటించారు. ప్రత్యేక హెలికాప్టర్ శ్రీరామనగరంలో దిగిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్ఫూర్తి కేంద్రంలోని 3వ నంబర్ గేట్ వద్ద త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి సహా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం శ్రీరామనగరంలోని 108 అడుగుల శ్రీరామానుజాచార్య విగ్రహాన్ని,రామానుజుని స్వర్ణ విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా త్రిదండి చినజీయర్ స్వామి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంగళ శాసనాలు ఇచ్చారు. స్వర్ణ రామానుజన్ విగ్రహం... తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం 108 ఉపాలయాలను రాష్ట్రపతి ముర్ము సందర్శించారు. ఉపాలయాల విశిష్టతను చినజీయర్ స్వామి ఆమెకు వివరించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన డైనమిక్ ఫౌంటేయిన్ షో, స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ త్రీడీ లేజర్ షోలను ముర్ము తిలకించారు. సందర్శన అనంతరం ముచ్చింతల్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బొల్లారం బయలుదేరారు.

**నేడు యాదగిరిగుట్టకు రాష్ట్రపతి**

శుక్రవారం యాదగిరిగుట్టలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటించనున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి నేరుగా హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకోనున్నారు.యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి టూర్‌తో యాదగిరిగుట్టలో పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. హెలిప్యాడ్‌తో పాటు... నారసింహుడి ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్‌ను పరిశీలించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:29/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 652591
2nd Prize Rs.7000/- 79294
3rd Prize Rs.3500/-
07784 08320 46822 57711 63908
68776 77875 82702 95204 97064
4th Prize Rs.200/-
1412 2763 2904 3047 3473 5850 7762
8243 8559 8754
5th Prize Rs.100/-
1800 3319 4864 5427 5477 6168 6434
8415 8669 9158
6th Prize Rs.50/-
0056 1402 2968 4644 5982 7273 8840
0176 1736 3138 4820 6044 7675 8843
0197 1815 3151 4838 6093 7746 8968
0286 1837 3161 4951 6098 7758 8977
0539 1886 3407 5118 6109 7782 9376
0570 1993 3780 5174 6279 7843 9514
0596 2253 3884 5194 6442 8029 9672
0645 2301 3970 5349 6565 8068 9919
0740 2377 4021 5351 6578 8075 9921
0772 2453 4166 5421 6601 8090 9941
0789 2469 4180 5528 6680 8146
0798 2555 4232 5750 6838 8163
0939 2566 4454 5883 6897 8380
1148 2693 4455 5901 6967 8387
1244 2865 4471 5973 7024 8460

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 926938
2nd Prize Rs.7000/- 09177
3rd Prize Rs.3500/-
01461 04381 11953 18449 43395
43456 50589 87835 94291 99673
4th Prize Rs.200/-
0127 3113 4995 5538 5653 6376 8324
9214 9460 9654
5th Prize Rs.100/-
0101 0145 1511 1543 2124 3566 4821
6637 6885 7773
6th Prize Rs.50/-
0207 1632 3287 4040 6020 7383 9211
0238 1779 3307 4080 6084 7428 9413
0394 1836 3386 4146 6456 7569 9484
0649 1913 3448 4360 6483 8022 9582
0775 1957 3450 4461 6556 8058 9662
0839 2108 3497 4571 6569 8089 9727
0952 2300 3526 4601 6663 8091 9740
0964 2330 3609 4627 6689 8119 9790
1052 2458 3670 5152 6778 8152 9793
1133 2710 3697 5308 6850 8199 9877
1387 2778 3704 5490 7034 8568
1479 2790 3819 5617 7065 8600
1560 2929 3859 5626 7115 8634
1586 3106 3903 5639 7280 8684
1597 3183 3956 5857 7286 8761

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:29/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 819542
2nd Prize Rs.7000/- 60101
3rd Prize Rs.3500/-
00251 23482 28042 34300 41499
45606 48307 53309 57535 67776
4th Prize Rs.200/-
0490 1103 2020 4053 4352 4733 5932
6700 7411 8444
5th Prize Rs.100/-
1571 1576 2063 4322 5255 5343 5758
6604 8215 9835
6th Prize Rs.50/-
0008 1785 3056 4536 5832 6679 8948
0018 1876 3098 4571 5857 6681 8961
0080 1989 3177 4660 5861 6874 8978
0369 2245 3294 4690 5948 7104 9129
0422 2310 3421 4703 5979 7256 9366
0467 2417 3565 4716 6046 7511 9461
0702 2425 3669 4774 6117 7517 9586
0728 2540 3791 4805 6173 7885 9725
0760 2633 3863 4844 6264 7938 9740
0764 2639 4034 5022 6289 8208 9885
0897 2729 4117 5290 6301 8383
0985 2752 4160 5437 6449 8384
1183 2803 4176 5615 6457 8635
1251 2833 4198 5701 6628 8855
1307 2893 4496 5787 6672 8929

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 257723
2nd Prize Rs.7000/- 70441
3rd Prize Rs.3500/-
04267 08443 08968 17010 77155
77307 80752 82996 97959 99454
4th Prize Rs.200/-
1788 2202 2249 3898 4721 4758 5547
6697 7475 7493
5th Prize Rs.100/-
0251 1253 1463 3598 4186 5236 6004
8644 9221 9351
6th Prize Rs.50/-
0014 1164 2901 3841 5752 7140 8746
0087 1199 3085 3948 5771 7217 8839
0184 1403 3297 3975 5916 7264 8882
0456 1421 3304 4041 6098 7378 9171
0657 1537 3316 4094 6164 7414 9624
0712 1707 3335 4103 6273 7463 9697
0729 1760 3366 4386 6312 7725 9829
0741 2128 3407 4441 6318 7818 9897
0794 2195 3593 4503 6553 7850 9938
0819 2223 3636 4619 6657 8141 9944
0928 2312 3647 4787 6686 8228
0958 2354 3662 4879 6798 8314
1006 2399 3694 4962 6895 8455
1031 2479 3765 5212 6896 8533
1110 2701 3772 5350 6977 8595

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:29/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 541669
2nd Prize Rs.7000/- 66892
3rd Prize Rs.3500/-
05527 20534 21206 34208 44176
46376 61103 80630 82381 97468
4th Prize Rs.200/-
0967 2186 3854 5849 6441 6614 7082
7595 9238 9639
5th Prize Rs.100/-
2471 3285 3875 4960 5263 6483 7073
8284 8809 9361
6th Prize Rs.50/-
0093 2358 3681 4766 5913 7393 8918
0553 2363 3728 4816 6054 7431 8939
0907 2392 3757 4908 6095 7654 9174
1014 2649 3803 4972 6158 7730 9309
1257 2710 3848 5042 6335 7806 9415
1383 2883 3884 5258 6386 7816 9630
1441 2996 3898 5418 6427 7826 9737
1500 3070 3944 5488 6514 7886 9766
1657 3104 4031 5541 6658 8158 9978
1664 3122 4048 5598 6698 8172 9995
1747 3246 4090 5693 6786 8499
1902 3347 4128 5701 6913 8537
1982 3604 4270 5773 7120 8656
2079 3650 4379 5860 7125 8700
2268 3661 4535 5886 7241 8829

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 827875
2nd Prize Rs.7000/- 68978
3rd Prize Rs.3500/-
28569 31261 40600 40755 52137
52192 56549 57724 70310 82760
4th Prize Rs.200/-
0775 1548 3309 3761 3831 3969 4430
5431 8088 8939
5th Prize Rs.100/-
0469 0883 0915 4727 4797 5744 7878
8295 9297 9610
6th Prize Rs.50/-
0033 0844 2713 4918 6151 8058 9368
0088 1008 2935 4977 6298 8330 9454
0097 1098 2975 5002 6393 8342 9474
0145 1346 3314 5045 6400 8449 9596
0159 1363 3724 5238 6427 8500 9619
0198 1557 3729 5444 6484 8552 9623
0207 1770 3962 5644 6517 8572 9711
0322 1885 4043 5739 6526 8726 9810
0362 1917 4257 5762 6630 8736 9939
0475 1999 4321 5791 6726 8770 9949
0527 2111 4353 5848 6880 8772
0667 2210 4355 5866 7146 9008
0713 2227 4560 5902 7483 9169
0830 2386 4654 5971 7740 9245
0835 2421 4706 6134 7843 9367

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:29/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 533703
2nd Prize Rs.7000/- 29146
3rd Prize Rs.3500/-
04165 15987 30857 46150 47664
60419 67069 76181 86459 96104
4th Prize Rs.200/-
0746 2144 2637 5451 5487 7240 8190
8371 9085 9917
5th Prize Rs.100/-
0967 1407 1655 2014 4812 5258 5341
8769 8998 9836
6th Prize Rs.50/-
0193 2422 3932 5112 6213 7716 9240
0219 2535 3960 5175 6215 7838 9309
0269 2587 4108 5318 6418 7974 9429
0283 2600 4343 5330 6586 7989 9502
0757 2629 4393 5349 6610 8074 9574
0871 2749 4447 5394 6654 8086 9702
1328 3036 4524 5407 6814 8174 9761
1415 3083 4612 5448 6820 8177 9877
1462 3143 4672 5455 6877 8240 9891
1650 3365 4695 5623 7100 8330 9936
1883 3474 4750 5809 7145 8680
1988 3581 4772 5907 7416 8824
2062 3642 4789 5958 7608 8842
2343 3903 4816 6100 7612 9163
2362 3917 4893 6201 7615 9191

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 361947
2nd Prize Rs.7000/- 65756
3rd Prize Rs.3500/-
03697 18966 27826 31285 38825
45187 50999 70883 84546 91059
4th Prize Rs.200/-
0769 3107 3493 3975 5190 6598 7169
7188 8032 8449
5th Prize Rs.100/-
0333 3064 3357 3807 4725 5135 6734
7612 7958 9705
6th Prize Rs.50/-
0029 1473 2934 4812 6533 7888 9413
0030 1650 3051 4999 6562 7940 9475
0332 1689 3059 5104 6658 7986 9573
0447 1717 3186 5182 6668 8057 9576
0523 1881 3237 5591 6777 8326 9753
0728 1954 3419 5601 6798 8336 9769
0827 2065 3455 5620 7056 8352 9774
0850 2194 3667 5659 7128 8381 9885
0902 2318 3686 5686 7231 8398 9916
0991 2362 3691 5751 7290 8657 9988
1169 2483 3884 5929 7440 8786
1244 2730 3946 5936 7598 9173
1246 2758 4367 6012 7774 9181
1407 2788 4391 6130 7777 9203
1412 2895 4535 6385 7819 9296

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:29/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 327649
2nd Prize Rs.7000/- 57414
3rd Prize Rs.3500/-
05895 10087 10673 16594 28728
30580 60349 75317 80048 97578
4th Prize Rs.200/-
0405 1516 2408 2770 2869 5042 5759
6743 6974 8946
5th Prize Rs.100/-
0357 0657 1193 4054 4485 4592 5816
7534 8054 8632
6th Prize Rs.50/-
0034 1700 2912 4419 6173 7616 8727
0143 1702 2920 4486 6195 7625 8841
0256 1719 2977 4519 6218 7697 9225
0267 1842 2987 4647 6291 7751 9280
0330 2019 3045 4669 6332 7799 9427
0541 2026 3233 4716 6471 7886 9430
0684 2027 3240 4936 6520 8057 9619
0949 2078 3242 5090 6656 8090 9912
0954 2233 3245 5290 6783 8112 9950
0989 2238 3315 5411 6927 8141 9972
1006 2517 3322 5603 6955 8352
1065 2557 3852 5717 7025 8415
1106 2585 4045 6043 7131 8565
1170 2624 4162 6137 7139 8681
1324 2747 4413 6166 7304 8721

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 732730
2nd Prize Rs.7000/- 47849
3rd Prize Rs.3500/-
23934 32155 36262 54782 60242
75198 75867 86923 89942 95923
4th Prize Rs.200/-
0155 0475 1139 1165 1557 1682 3232
4688 8310 8325
5th Prize Rs.100/-
0037 0086 3904 4967 6012 6597 6827
8269 8540 9347
6th Prize Rs.50/-
0062 1138 2335 4555 5847 7979 9300
0123 1221 2440 4800 5852 8104 9403
0137 1347 2451 4965 6052 8107 9487
0192 1372 2573 5161 6085 8178 9544
0223 1379 2686 5173 6201 8227 9550
0279 1568 2987 5230 6608 8321 9689
0309 1620 3060 5264 6948 8512 9762
0311 1681 3108 5270 6978 8530 9765
0322 1709 3140 5318 7314 8620 9838
0457 1854 3183 5367 7353 8835 9940
0677 2029 3371 5416 7471 8929
0856 2111 3397 5577 7620 8951
0939 2142 3678 5630 7698 8968
1007 2174 3878 5663 7780 8978
1101 2200 4165 5797 7830 9259

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:29/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 436926
2nd Prize Rs.7000/- 93407
3rd Prize Rs.3500/-
14388 25240 36434 47541 58671
69137 69426 71845 82301 93936
4th Prize Rs.200/-
1307 1662 3229 4153 4413 7148 7431
7950 8868 9812
5th Prize Rs.100/-
0053 0387 0804 3438 3711 4281 4324
7180 8175 8484
6th Prize Rs.50/-
0085 2023 3170 4571 6111 7450 8998
0141 2050 3327 4617 6271 7479 9030
0433 2062 3334 4725 6394 7772 9233
0532 2276 3387 4759 6571 7807 9642
0583 2397 3510 4966 6606 7896 9674
0585 2484 3617 5017 6709 8048 9713
0619 2514 3696 5082 6810 8091 9754
0842 2581 3733 5126 6844 8100 9790
1172 2645 3801 5489 6898 8271 9828
1402 2786 3805 5603 6910 8325 9986
1742 2796 3869 5847 6965 8440
1816 2910 3991 5950 7010 8663
1906 2965 4010 6006 7059 8665

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 824815
2nd Prize Rs.7000/- 68189
3rd Prize Rs.3500/-
13485 24399 35149 35615 46705
57655 68596 79484 81224 92744
4th Prize Rs.200/-
0126 0855 3097 3239 4883 6740 6995
7505 8382 9457
5th Prize Rs.100/-
1257 1385 1873 4028 4775 6551 8129
8222 8622 9868
6th Prize Rs.50/-
0190 2082 3197 4451 5748 7549 9176
0282 2137 3317 4777 5890 7649 9262
0300 2172 3360 4857 5967 7847 9287
0333 2193 3406 4896 6019 7892 9472
0347 2308 3535 4997 6076 8045 9552
0370 2430 3612 5048 6091 8050 9617
0395 2704 3630 5051 6189 8086 9641
0612 2775 3682 5154 6271 8176 9700
0668 2816 3829 5201 6319 8177 9703
0989 2896 3945 5433 6538 8209 9887
1062 2924 3947 5464 6636 8514
1262 2957 3967 5492 6690 8584
1423 3025 4014 5515 6796 8784

# ఇక ఇంటర్‌లోనే 'సాఫ్ట్‌వేర్' శిక్షణ

>> ఏడాది 20వేల మంది ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో స్థిరపడాలుకునే విద్యార్థులకు ఇంటర్మీడియట్ స్థాయిలోనే అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం 20వేల మంది ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఈ అవకాశం కల్పించనున్నట్టు మంత్రి వెల్లడించారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించి తీసుకోవల్సిన చర్యలపై విద్యా శాఖ కార్యదర్శి వాకాటి, ఇంటర్‌బోర్డు ఇన్‌ఛార్జ్ కార్యదర్శి నవీన్ మిత్తల్‌తో గురువారం మంత్రి తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్‌లో గణితం మెయిన్ సబ్జెక్టుగా కలిగి ప్రభుత్వ జూనియర్ కాలేజీలోలన ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి నెలలో ఆన్‌లైన్ పరీక్షను నిర్వహించబోతున్నట్టు మంత్రి తెలిపారు. అందులో కనీసం 60 శాతం మార్కులు పొందిన విద్యార్థులకు వర్చువల్‌గా ఇంటర్వ్యూలను నిర్వహించి విద్యారుథలను సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని తెలిపారు. అలా ఎంపికైన విద్యార్థులకు ఆన్‌లైన్‌లోనే 6 నెలలపాటు శిక్షణ ఇస్తారని చెప్పారు. ఈ శిక్షణ పూర్తి అయిన వారికి హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కార్యాలయంలో 6 నెలలపాటు ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పించి.. ప్రతి నెలా రూ. 10వేల స్టయిఫండ్‌గా అందిస్తారని తెలిపారు. ఇంటర్న్‌షిప్ పూర్తికాగానే రూ. 2.50 లక్షల వార్షిక వేతనంతో పూర్తిస్థాయిలో ఉద్యోగం కల్పిస్తారని మంత్రి పేర్కొన్నారు. వారికి ఉద్యోగం చేసుకుంటూనే బిట్స్, శాస్త్ర, అమిటీ యూనివర్సిటీల్లో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ పూర్తి చేసేందుకు అవకాశం కల్పిస్తారని మంత్రి తెలిపారు. వారి అనుభవం పెరుగుతున్న కొద్దీ ప్రతి ఏటాడాది వేతనాన్ని పెంచుతారని మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన పేద విద్యార్థులకు ఇదొక మంచి అవకాశం అని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

**ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్రంలో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లను పూర్తి చేయాలని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ మంత్రి గురువారం తన కార్యాలయంలో విద్యా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నామినల్ రోల్స్ నుంచి పరీక్షలు పూర్తి అవ్వడంతోపాటు ఫలితాలను వెల్లడించే నాటికి ప్రత్యేక కార్యాచరణ ప్రనాళికను రూపొందించుకొని అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కాలేజీల్లోని విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.



కందుకూరులో మృతి చెందిన టిడిపి కార్యకర్తలకు నివాళులర్పిస్తున్న చంద్రబాబు

# మృతుల కుటుంబాలను ఆదుకుంటా

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం కందుకూరు నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో మృతుల కుటుంబాల ఇంటికి వెళ్ళారు. రోడ్డుషోలో 8మంది మృతిచెందిన విషయం తెలిసిందే. వారిని ఓదార్చేందుకు, వారికి అండగా నిలచేందుకు చంద్రబాబు ఆయా ప్రాంతానికి వెళ్ళి ఓదార్చారు. అంత్యక్రియల కార్యక్రమానికి హాజరయ్యారు. నెల్లూరు, ప్రకాశం జిల్లా టీడీపీ నేతలతో పాటు స్థానిక నేతలను తీసుకెళ్ళి ఆ కుటుంబాలకు అండగా నిలబడ్డారు. కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన గడ్డం మధు ఇంటికి వెళ్ళారు. వాళ్ళ తనయుడిని అక్కున చేర్చుకుని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్యనేర్పిస్తానని హామీ ఇచ్చారు. వారికి ఆర్థిక సాయం అందించారు. ఆ మండలంలోని కొండముడిసిపాలెం గ్రామానికి వెళ్ళి సీనియర్ టీడీపీ నేత కలవకూరి యానాది కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో మాట్లాడారు. తన కుటుంబానికి టీడీపీ నేతలు అండగా ఉంటారని భరోసానిచ్చారు. గుడ్లూరు మండలం అమ్మవారిపాలెం చిన్నకొండయ్య, ఆ మండలంలోని గుళ్ళపాలెనికి చెందిన యు.పురుషోత్తం ఇంటికి వెళ్ళి వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తదుపరి ఉలవపాడు మండలం ఆత్మకూరు వరిగచేనుకు చెందిన మృతిచెందిన విజయ, దేవినేని రవీంద్రబాబు కుటుంబాలను పలకరించారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ ఈ ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. తమ పార్టీ కార్యాకర్తలను పోగొట్టుకున్నామన్న బాధ జీవితాంతం ఉంటుందని చెప్పారు. తన 45ఏళ్ల రాజకీయ జీవితం ఎప్పుడు ప్రచారం కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ తరుపున రూ.25లక్షలు అందిస్తున్నామని ప్రకటించారు. ఇది కాకుండా వారి కుటుంబ సభ్యుల్లో చదువుకుంటున్న వారిని ఎన్టీఆర్ ట్రస్టుబోర్డు ద్వారా చదివిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాల నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్ తదితరులు ఉన్నారు.

## ఇన్‌చార్జి డిజిపిగా అంజనీ కుమార్

>> సర్వీస్ డిజిగా వున్న సంజయ్ కుమార్ జైన్‌ను నియమించారు. కాగా సిఐడి చీఫ్‌గా రాచకొండ కొత్వాల్‌గా ఏడేళ్లుగా పనిచేస్తు న్న మహేష్ భగవత్‌ను నియమించగా ఆయన స్థానంలో వెయిటింగ్‌లో వున్న దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను నియమించారు. కాగా వీరి బదిలీలతో పాటు మరో వారం రో జుల్లో ఇంకొందరు ఐపిఎస్ అధికారుల బదిలీలు జరిగే వీలుందని తెలుస్తోంది.

# కొత్త కరోనా!

>> తర్వాత భారత దేశంలో సమూహ వ్యాప్తి అయింది. ఇప్పుడు కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అయితే ఈ సారి ఇన్‌ఫెక్షన్ తీవ్రత తక్కువగానే ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. మరోవైపు కరోనా వేవ్స్ వచ్చినా, మరణాలు, ఆసుపత్రిలో చేరడం చాలా తక్కువగా ఉంటుందని వారు తెలిపారు. మరోవైపు గత రెండు రోజుల్లో భారత్ వచ్చిన ఆరు వేల మంది అంతర్జాతీయ ప్రయాణికుల్లో 39 మందికి కరోనా పాజిటివ్ అని తేలిందని మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి.

ఈ క్రమంలో చైనాను వణికిస్తున్న కరోనా కొత్త వేవ్ భారత్‌లోకి ప్రవేశించబో తుందన్న అనుమానాలను పెంచుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం అయింది. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా ఢిల్లీలోని విమానాశ్రయాన్ని సందర్శించి అక్కడ పరీక్షలు, స్క్రీనింగ్ సౌకర్యాలను పరిశీలించారు. శని వారం నుంచి ప్రతి అంతర్జాతీయ విమానంలో వచ్చే 2శాతం మంది ప్రయాణికులకు ర్యాండమ్ కరోనా వైరస్ పరీక్షను తప్పనిసరి చేసింది. చైనా, జపాన్, దక్షిణ కొరియా, హాంకాంగ్, బ్యాంకాక్, సింగపూర్ నుంచి వచ్చే అంతర్జాతీయ ప్రయాణీకులకు వచ్చే వారు నుంచి 'ఎయిర్ సువిధ' ఫారమ్‌లను పూరించడంతో పాటు 72 గంటల ముందు ఆర్‌టిపిసిఆర్ పరీక్షను తప్పనిసరి చేసే అవకాశం కనిపిస్తోంది.

చైనా, దక్షిణ కొరియా సహా కొన్ని దేశాలలో కొవిడ్-19 కేసుల పెరుగుదల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది. కేసుల పెరుగుదలను ఎదుర్కోవడానికి దేశం సంసిద్ధతను అంచనా వేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ, ఆరోగ్య మంత్రి మాండవీయ సంబంధిత అధికారులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించారు. కరోనా ఇన్‌ఫెక్షన్స్ అనూహ్యంగా పెరిగితే పెరుగుదలను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై భారతదేశంలోని ఆరోగ్య సదుపాయాల వద్ద మాక్ డ్రిల్‌లు జరిగాయి.



## విదేశీ వైద్య పట్టభద్రులకు బోగస్ అర్హతపై సిబిఐ ఎఫ్ఐఆర్

### దేశవ్యాప్తంగా 90 ప్రాంతాల్లో దర్యాప్తు సంస్థ తనిఖీలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** విదేశీ వైద్యపట్టభద్రులను అక్రమమార్గంలో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న ఫిర్యాదులపై కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ దేశవ్యాప్తంగా దాడులు సోదాల ఎనిర్వహించింది. ఈ తరహా సర్టిఫికేట్లు పొందినవారు 21 మంది చైనాలోని వైద్యసంస్థలనుంచి డిగ్రీలు పొందారని, 14 మంది రష్యా నుంచి మరో ఏడుగురు నేపాల్ వైద్యవిద్యాసంస్థలనుంచి డిగ్రీలు పొందినట్లు సిబిఐ దాడులు సోదాల్లో తేలింది. దేశంలోని సుమారు 90 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సిబిఐ ఇప్పటివరకూ 73 విదేశీ వైద్య పట్టభద్రులను ఈబోగస్ డిగ్రీలతో ఉన్నట్లు గుర్తించింది. అలాగే 14 రాష్ట్ర వైద్యమండళ్లలోని గుర్తుతెలియని అధికారులపైనా కేసులునమోదుచేస్తోంది. గత భారతీయ వైద్యమండలి పాలకవర్గంలోని కొందరు ప్రతినిధులను కూడా సిబిఐ టార్గెట్ చేసి సోదాలునిర్వహించింది. చైనా,నేపాల్, రష్యాలనుంచే కాకుండా కిర్గిజ్‌స్థాన్ నుంచి నలుగురు, కజకిస్థాన్, ఆర్మేనియాలనుంచి ముగ్గురు చొప్పున, రొమేనియానుంచి ఇద్దరు, మరొకరు నైజీరియానుంచి వైద్యడిగ్రీలు పొందినట్లు తేలింది. ఈనెల 21వ తేదీనే ఇందుకు సంబంధించి సిబిఐ కేసు నమోదు చేసింది. కొందరు ప్రభుత్వ అధికారులు, కొన్ని రాష్ట్రాల వైద్య మండళ్లు, ఎంసిఐ అనుమానాస్పద తీరుపైనే దర్యాప్తును ముమ్మరంచేసింది. 73 మంది విదేశీ మెడికల్ పట్టభద్రులకు బోగస్ పాస్ సర్టిఫికేట్లు జారీ చేసినట్లు తేలింది. విదేశీ వైద్యపట్టభద్రులు దేశంలో కూడా వైద్యమండలి నిర్దేశించిన పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి న అవసరం ఉంది. 2011నుంచి 2022 మధ్యకాలంలో అ అక్రమాలు జరిగాయని సిబిఐ తన ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. అలాగే విదేశీ వైద్య పట్టభద్రులను వైద్యమండళ్లలో రిజిస్ట్రేషను చేసుకున్న తీరును కూడా తప్పు పట్టింది. ఈపరీక్షల్లో వారికి బోగస్ సర్టిఫికేట్లు జారీచేసారని తేల్చింది. వైద్యవిజ్ఞానానికి సంబంధించి జాతీయ పరీక్షల బోర్డు నిర్వహించే ఈపరీక్షల్లో అక్ర మాలు జరిగినట్లు సిబిఐ సమాచారం. ఈ బోగస్ సర్టిఫికేట్లు జారీతో ఈ అభ్యర్థులు ప్రాక్టీస్ నిరాఘాతంగా చేసుకునేందుకు వీలుకలుగుతోంది. అంతే కాకుండా ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు పొందే ఛాన్స్ఉంది. మొత్తం 73 విదేశీ వైద్యవిద్య పట్టభద్రుల్లో ముగ్గురు తమిళనాడుకు చెందినవారు కూడా ఉన్నారు.

# మావోయిస్టు రహిత, నేరరహిత రాష్ట్రంగా తెలంగాణ

- నేరాలు 4.4 శాతం పెరిగాయి.. టెక్నాలజీని మరింతగా వినియోగిస్తాం
- డయల్ 100పై తక్షణ స్పందన.. ఏడు నిమిషాల్లో బాధితుల వద్దకు పోలీసులు
- సైబర్, వైట్‌కాలర్ నేరాల నివారణకు కఠినచర్యలు
- వార్షిక మీడియా సమావేశంలో డిజిపి మహేందర్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని మావోయిస్టు రహిత, నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేక్రమంలో మెరుగైన ఫలితాలు సాధించామని డి జిపి మహేందర్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో ఇప్పటికే అనేక లక్ష్యాలను అధిగమించామని, రాబోయే రోజుల్లో మరింతగా ముందుకు వెళతామని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరగడం ఆందోళన కలిగించేదిగా వున్నా వీటి నివారణకు మరింత కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గురువారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగిన వార్షిక మీడియా సమావేశంలో డిజిపి మాట్లాడుతూ అనేక అంశాలను వివరించారు. గత ఏడాదితో పోలిస్తే 2022లో నేరాలు 4.4 శాతం పెరిగాయని, డయల్ 100కు మంచి స్పందన వుందని, ఈ ఫిర్యాదులపై ఆయా ప్రాంతాల పోలీసులు ఏడు నిమిషాల్లో బాధితుల వద్దకు చేరుకుంటున్నా రని ఆయన వెల్లడించారు.

ఈ యేడాది పోలీసు శాఖకు శాంతి భద్రతల పరంగా అన్ని కలిసి వచ్చాయని, పలు సవాళ్లు ఎదురైనా అని ్నంటిని ధైర్యంగా అధిగమించామని డిజిపి తెలిపారు. శా ంతి భద్రతల పరంగా బాగానే వుండడం, పండగలు, వేడుకలు సాఫీగానే జరిగిగాయని ఆయన అన్నారు. పోలీసుల సేవల పట్ల సామాన్య ప్రజలు సంతోషంతో వుండ ́డమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజలు తమకు ఇబ్బందులు ఎదురైతే పోలీసు స్టేషన్లకు ధైర్యంగా రావాలని, తమ సమస్యలపై ఫిర్యాదు చేసి, న్యాయం పొం దేలా చేయడం తమ లక్ష్యంగా ఆయన తెలిపారు. నేరాల గురించి డిజిపి మాట్లాడుతూ రాష్ట్రంలో నేరాల సంఖ్య 4.4 శాతం పెరిగాయని, ఇందుకు అనేక కారణాలు న్నాయని ఆయన తెలిపారు. నేరాల పెరుగుదలకు సైబర్ నేరాలు 57 శాతం, వైట్ కాలర్ నేరాలు 35 శాతం పెగడం ప్రధాన కారణమని ఆయన తెలిపారు. నేరాలకు పాల్పడే వారు ఎక్కడి వారైనా..? ఎంతటి వారైనా...? పట్టుకుని తీరుతామని ఆయన స్పష్టం చేశారు. నేరగాళ్ల ఏరివేతకు టెక్నాలజిని వాడడం వల్ల మంచి ఫలితాలు సాధించామని, ఇందులో సిసిటివిలు, ఫోరెన్సిక్, వేలి ముద్రల విభాగం కీలకంగా వున్నాయని ఆయన అన్నారు. వచ్చే ఏడాది దీనిని మరింతగా విస్తరిస్తామని, తెలంగా ణలో నేరాలు చేసేందుకు నేరగాళ్లు భయపడే విధంగా పోలీసు వ్యవస్థ బలోపేతంగా వుందని డిజిపి వెల్లడించారు. నేరాలతో పాటు ఇతర అన్ని అంశాలను ఎప్పటికప్పు డు వెల్లడించేందుకు అన్ని పోలీసు స్టేషన్‌లలో ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్ గ్రూపులు వున్నాయని ఆయన చెప్పారు. హత్యలు, హత్యాయత్నాలు, దోపిడీలు, చోరీలు, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు సంబంధించిన కేసులు, రోడ్డు ప్రమాదాలు కొంతమేర పెరిగాయని, మాదకద్రవ్యాల కేసులు కొంతమేర తగ్గాయని డిజిపి తె లిపారు. ఫ్రీ ఎఫ్ఐఆర్‌లు విరివిగా నమోదు చేస్తు న్నామని దీంతో పాటు వాట్సాప్, ఫేస్ బుక్, ట్విటర్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తున్నామని ఆయన అన్నారు. డయల్ 100కు ఈ ఏడాది 13.77 లక్ష లకు పైగా కాల్స్ వచ్చాయని, ప్రతీ కాల్‌కు వెంటనే స్పందించేందుకు వీలుగా గస్తీ బృందాలకు మొబైల్ కార్లు, మో టారు సైకిళ్లు అందుబాటులో వుంచామని ఆయన తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ఐదు నిమిషాలు, గ్రామీణ ప్రాంతాలలో పది నిమిషాలు, మారుమూల గ్రామాలకు 12 నిమిషాల వ్యవధిలో గస్తీ బృందం చేరుకుంటుందని, మొత్తం మీద ఏడు నిమిషాల వ్యవధిలో బాధితులకు ఊరట కలిగిస్తున్నామని డిజిపి అన్నారు. ఈ ఏడాది నేరగాళ్లకు శిక్షలు పడడం 56 శాతానికి పెరిగిందని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది శిక్షల శాతం ఆరుకు పెరిగిందని ఇది రికార్డని ఆయన తె లిపారు. 152 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్షలు, మరికొన్ని కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడ్డాయని, వచ్చే ఏడాది దీనిని మరింత పెంచుతామని డిజిపి తెలిపారు. నేరగాళ్ల నుంచి చోరీ సొత్తుల స్వాధీనం ఈ ఏడాది మరింత పెరిగిందని ఇది కూడా ఒక రికార్డుగా వుందని ఆయన అన్నారు. మహిళల భద్రతకు సంబంధి ంచి పనిచేస్తున్న షీ బృందాలు అద్భుతంగా కృషి చేస్తూ అనేక కేసుల్లో నిందితులను కటకటాల్లో నెట్టాయని ఆయన కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు స్టే షన్లలో ఒకే తరహా సేవలు అందుబాటులో వున్నాయని ఆయన తెలిపారు. పది లక్షల మందికి పైగా నేరగాళ్ల రికార్డు తమ వద్ద వుందని, ఇదే సమయంలో ఇతర రా ష్ట్రాలలోని కరుడుగట్టిన నేరగాళ్ల జాబితా కూడా వుందని, వీటిని జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలకు అనుసంధానం చేశామని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది 431 మంది నేరగాళ్లపై పిడి అమలు చేశామని డిజిపి తెలిపారు.



గడచిని ఎనిమి దేళ్ల కాలంలో పోలీసు శాఖ మరింత బలోపేతం అయ్యిందని ఆయన చెప్పారు.

**అంతరాష్ట్ర సరిహద్దుల్లో నిరంతర పహారా**

రాష్ట్రంలో మావోయిస్టులను అడుగు పెట్టనివ్వబోమని డిజిపి స్పష్టం చేశారు. మావోయిస్టుల బలపడితే మొత్తం వ్యవస్థలు నాశనం అవుతాయని, దీనివల్ల ప్రజా జీ వితం అల్లకల్లోలంగా మారుతుందని డిజిపి అన్నారు. ఈ ఏడాది మొత్తం మీద 120మంది నక్సలైట్లు అరెస్టయితే 32 మంది లొంగిపోయారని, లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించామని ఆయన తెలిపారు. నక్సలైట్ల ఏరివేతకు ఆయా ప్రాంతాల పోలీసులతో పాటు గ్రే హౌండ్స్ సిబ్బంది నిరంతరం గాలింపులు జరుపుతు న్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర సరిహద్దుల్లో గల ఛత్తీస్‌ఘడ్ నుంచి తెలంగాణలోకి వచ్చేందుకు నక్సలైట్లు ప్రయత్నాలు చేస్తూనే వున్నారని, అయితే తాము వాటిని వమ్ము చేస్తున్నామని డిజిపి వెల్లడించారు. అరెస్టయిన నక్సలైట్ల నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నక్సలైట్ల కా ర్యకలాపాలు లేకున్నా వారి విషయంలో పట్ల నిరంతరం అప్రమత్తంగానే వుంటున్నామని ఆయన తెలిపారు. ఇందుకోసం మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో పహారా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.

కాగా రాష్ట్రంలో ప్రస్తుతం పది లక్షల 25, 849 సిసి కెమెరాలు వున్నాయని, ఇందులో పోలీసు శాఖ నేరుగా పర్యవేక్షిస్తున్నవి కొంతమేరకేనని, మిగతావి ఆయా ప్రాంతాల ప్రజలు సొంతంగా ఏర్పాటు చేసుకున్నవని ఆయన చెప్పారు. రాష్ట్రం ఏర్పాటయిన మొదట్లో లక్ష కెమెరాలు ఏ ర్పాటు చేయగా ఇప్పుడు వీటి సంఖ్య పది లక్షలు దాటిందని, రాబోయే రోజుల్లో మరింత పెరుగుతుందని ఆయన తెలిపారు. సిసి కెమెరాలు ఎక్కువగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లోనే ఎక్కువగా వున్నాయని ఆయన తెలిపారు. సిసి కెమెరాల వల్ల నేరగాళ్ల పట్టివేత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ చక్కదిద్దడం వంటి ప్రయోజనాలు వున్నాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల చీఫ్ జితేందర్, సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్, రైల్వే అదనపు డిజి సందీప్ శాండిల్యా, రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్, పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి విజయ్ కుమార్, ఫైర్ సర్వీస్ డిజి సంజయ్ జైన్, ఉత్తర మండల ఐజి నాగిరెడ్డి పశ్చిమ మండల ఐజి కమలాసన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇదీ కొత్త ఇన్‌చార్జి డిజిపి అంజనీకుమార్ ప్రస్థానం

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన ఇన్‌చార్జి డిజిపిగా నియమితులైన అంజనీ కుమార్ 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. 32 యేళ్ల సుదీర్ఘ సర్వీసులో ఆయన అనేక హోదాల్లో పనిచేసి సమర్థుడైన అధికారిగా పేరుగాంచారు. ఐపిఎస్ అధికారిగా శిక్షణ తరువాత ఆయన మొదటి పోస్టింగ్ 1992లో వరంగల్ జిల్లా జనగాంలో ఏఎస్‌పిగా చేరారు. అక్కడ రెండేళ్ల పనిచేసిన తరువాత 1994 నుంచి 1995 వరకు మహబూబ్ నగర్ జిల్లాకు అదనపు ఎస్‌పి (యాంటి నక్సల్స్ ఆపరేషన్)గా పనిచేశారు. అంతకు ముందు మహబూబ్‌నగర్ జిల్లాకు ఎస్‌పిగా పనిచేసిన పరదేశినాయుడుని నక్సలైట్లు మందుపాతర పేల్చి హత్య చేసిన తరువాత ఆ జిల్లా ఆపరేషన్ విభాగం అదనపు ఎస్‌పిగా అంజనీకుమార్ నియమితులై నక్సల్స్ కార్యకలాపాలను అణచివేశారు. అనంతరం ఆయన పదోన్నతిపై ఎస్‌పిగా ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడ 1995 నుంచి 1997 వరకు పనిచేశారు. దీని తరువాత 1997 నుంచి 1998 వరకు గుంటూరు జిల్లా ఎస్‌పిగా పని చేశారు. అనంతరం ఏడాది పాటు ఐక్యరాజ్యసమితి మిషన్‌లో భాగంగా బోస్నియా దేశంలో అంతర్గత అల్లర్లు జరిగిన ప్రాంతంలో యుఎన్‌ఓ శాంతి పరిరక్షణ దళం పోలీసులతో కలిసి భ సేవలందించారు. దీని తరువాత 1999 నుంచి 2003 వరకు కేంద్ర సర్వీసుల్లో భాగంగా సిఐఎస్ఎఫ్‌లో అణుశక్తి విభాగం, తూర్పు ప్రాం తాలలో విమానాశ్రయాల భ ద్రతను పర్యవేక్షించారు. అనంతరం డిఐజిగా పదోన్నతి పొంది 2004 నుంచి 2005 వరకు గుంటూరు రేంజి డిఐజిగా విధులు నిర్వహించారు. దీని తరువాత 2005 నుంచి 2007 వరకు నిజామాబాద్ డిఐజిగా పనిచేశారు. అనంతరం 2009 నుంచి 2011 వరకు గ్రే హౌండ్స్ విభాగం అధిపతిగా పనిచేశారు. 2011 నుంచి 2012 వరకు వరంగల్ రేంజి ఐజిగా, 2012 నుంచి 2013 వరకు పోలీసు కంప్యూటర్స్ విభాగం ఐజిగా పనిచేశారు. 2013 నుంచి 2016 వరకు హైదరాబాద్ నగర అదన పు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు)గా పనిచేశారు. దీని తరువాత 2016 నుంచి 2018 వరకు తెలంగాణ రాష్ట్ర శాంతి భద్రతల చీఫ్‌గా వ్యవహరించారు. అనం తరం 2018 నుంచి 2021 డిసెంబర్ వరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా పనిచేశారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా పనిచేస్తున్న సమయంలోనే అంజనీ కు మార్‌కు డిజిగా పదోన్నతి లభించింది. ఆయన కొత్వాల్‌గా వున్న సమయంలోనే కరోనా విలయతాండవం చేయగా ఆ సమయంలో సిటీ పోలీసు విభాగం లాక్‌డౌన్‌ను సవ్యంగా అమలు చేయడంతోపాటు సామాన్య ప్రజలకు సేవలందించడంలో అన్నివర్గాల ఆదరణ చూరగొంది. దీని తరువాత ఎసిబి డిజిగా నియమితులై ప్రస్తుతం అక్కడే పనిచేస్తున్నారు. తాజాగా ఆయను ఇంఛార్జి డిజిపిగా నియమిస్తూ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు ఇంకా మూడేళ్ల ఒక నెల సర్వీసు వుంది. కాగా అ ంజనీ కుమార్‌కు హైదరాబాద్ కొత్వాల్‌గా పనిచేసిన సమయంలో లోక్‌సభ ఎన్నికలు సాఫీగా నిర్వహించినందుకు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అవార్డు వచ్చింది. విధి నిర్వహణలో విశేషంగా రాణించినందుకు రాష్ట్రపతి పోలీసు పతకం, ఐపిఎం పతకం లభించింది. ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణ దళంలో పనిచేసినందుకు యుఎన్ పీస్ పతకాలు రెండు సార్లు అందాయి. దీంతో పాటు కేంద్రం ఇచ్చే అంతరిక్ష్ సురక్ష పతకం, సిఐఎస్ఎఫ్ నుంచి మరో పతకం అందాయి. వీటితో పాటు ఆయన పోలీ సు విధి నిర్వహణకు సంబంధించి పలు వ్యాసాలు రాశారు. హైదరాబాద్ పోలీసు విభాగంలో 500 సంవత్సరాల కాలంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల గురించి వెలువడ్డ పుస్తకానికి ఆయన సహ రచయితగా వ్యవహరించారు. కాగా ఇంఛార్జి డిజిపిగా నియమితులైన అంజనీ కుమార్‌ను కేంద్రం నుంచి అనుమతి రాగానే పూర్తిస్థాయి డిజిగా నియమించే వీలుంది. గతంలో అనురాగ్ శర్మ, మహేందర్ రెడ్డిల విషయంలోనూ ఇలాగే జరగడం గమనార్హం.

# ఇవిఎం తరహాలో ఆర్‌విఎం

- ఇక సొంతూళ్లకు వెళ్లకుండానే ఓటేయ్యొచ్చు!
- అవగాహన కల్పించనున్న కేంద్ర ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** దేశంలో ఏ ఎన్నికలు జరిగినా ఓటింగ్ శాతం గురించి ప్రధానంగా చర్చ జరుగుతుంటుంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 67.4 శాతం ఓటింగ్ నమోదు అయింది. దాదాపు 30 కోట్ల మంది ఓటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటింగ్ శాతంలో వ్యత్యాసం బాగా కనిపించింది. సాంకేతికంగా అభివృద్ధి చెందినా వలస ఓటర్లు దూరం అవుతుండడం సరికాదనే అభిప్రాయంలో ఉంది కేంద్ర ఎన్నికల సంఘం. ఎన్నికల సమయంలో ఉపాధి కోసం వేర్వేరు రాష్ట్రాలకు వలస వెళ్లినవాళ్లు ఓటు హక్కును వినియో గించుకోలేక పోతున్నారు. సొంత ప్రాంతాలకు వెళ్లేం దుకు సమయం, డబ్బు రెండూ వృథా అవుతాయనే ఆలోచనతో ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నారు. ఈ తరుణంలో వాళ్ల ఓటింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ పద్ధతిని తీసుకురాబోతోంది. తద్వారా సొంత ఊళ్లకు వెళ్లకుండానే ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఓటింగ్ టూల్ ద్వారా వలస ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంత ప్రాంతాలకు వెళ్లాల్సి న అవసరం లేదు. ఉన్నచోటు నుంచే ఓటు హక్కు వినియోగిం చుకోవచ్చు. ఒక రిమోట్ పోలింగ్ బూత్ నుంచి ఆర్‌విఎం ద్వారా 72 నియోజకవర్గాల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ఈ కొత్త సాంకేతిక విధానాన్ని రాజకీయ పార్టీలకు వివరించేందుకు ఇప్పటికే ఇసి ఆహ్వానించింది కూడా. ఈ నమూనాను వివరించే కార్యక్రమం 2023 జనవరి 16వ తేదీన జరగనుంది. ఈ విధానంతో పాటు టూ వే మెథడ్ ఫిజికల్ ట్రాన్సిట్ పోస్టల్ బ్యాలెట్, ప్రాక్సీ ఓటింగ్, స్పెషల్ ఎర్లీ ఓటింగ్, ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిషన్ ఆఫ్ పోస్టల్ బాలెట్స్, ఇంటర్నెట్ బేస్డ్ ఓటింగ్ సిస్టమ్ ఇలా ఎన్నో ప్రత్యామ్నాయాలను పరిశీలించింది కూడా. దేశంలో రాష్ట్రాల మధ్యే 85 శాతం అంతర్గత వలసలు సాగుతున్నట్లు ఒక అంచనా. కేంద్రం వద్ద ఈ వలసల లెక్కలు లేకపోయినా పనులు, వివాహాలు, చదువు తదితర కారణాలతో ఇలాంటి వలసలు కొనసాగుతున్నాయన్నది పలు విశ్లేషణల ద్వారా తేలింది.



## భద్రతా నియమాలను 113 సార్లు ఉల్లంఘించిన రాహుల్ గాంధీ!


### సిఆర్‌పిఎఫ్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాసిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా సిఆర్‌పిఎఫ్ గురువారం స్పందించింది. సెక్యూరిటీ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం లేదని, రాహుల్ గాంధీ భద్రతా మార్గదర్శకాలను తరచూ ఉల్లంఘి స్తారని పేర్కొంది. 2020 నుంచి ఇప్పటి వరకు 113 సార్లు భద్రతా మార్గదర్శ కాలను రాహుల్ అతిక్రమించారని, ఈ విషయాన్ని ఆయనకు కూడా తెలియజేసినట్లు వివరించింది. జోడో యాత్ర ఢిల్లీలో ప్రవేశించిన తర్వాత జనం రద్దీ పెరిగిందని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. జనం రాహుల్ గాంధీకి అతి సమీపంలోకి రావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మానవహారంగా ఏర్పడి రక్షణ కల్పించాల్సి వచ్చిందని వెల్లడించింది. ఈ క్రమంలో రాహుల్‌గాంధీ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాహుల్‌కు సెక్యూరిటీ మరింత పెంచాలని హోంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఈ లేఖపై సిఆర్‌పిఎఫ్ స్పందించి, సెక్యూరిటీ వివరాలతో వివరణ ఇచ్చింది.

# డయాలసిస్ సేవల్లో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శం

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్యసేవలు
- కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి హరీశ్‌రావు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ వైద్యసేవల్లో దేశానికి దిక్సూ చిగా మారిందని,రాష్ట్ర వైద్య ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి,మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి హరీష్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్,ఐసియూ, జనరల్ వార్డ్, సిజేరియన్ వార్డులకు వెళ్లి పేషంట్లకు అందుతున్న సౌకర్యాలు,వైద్యం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలను,డాక్టర్లు అందిస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం డయాలసిస్ సేవల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింద న్నారు.ప్రతి జిల్లాలో డయాలసిస్ సెంటర్లను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.అదే విధంగా ప్రతి ఏడాది 100 కోట్ల రూపాయలను డయాలసిస్ పేషంట్ల కోసం ఖర్చు చేస్తూన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.డయాలసిస్ పేషంట్లకు వారంలో రెండు,మూడు సార్లు డయాలసిస్ చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం వైద్యరంగం కోసం బడ్జెట్‌లో 11వేల కోట్లు కేటాయిస్తున్నమని పేర్కొన్నారు.ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని,అందులో భాగంగానే కరీంనగర్ జిల్లాకు మెడికల్ కాలేజీని ప్రకటించడం జరిగిందన్నారు.2023లో మెడికల్ కాలేజీలో కోర్సులు ప్రారంభమవుతాయని తెలిపారు.18 కోట్లతో మొదట టెంపరరీ బిల్డింగ్‌లో మెడికల్ కాలేజీ ప్రారంభించి,శాశ్వత భవన నిర్మాణం పూర్తి అయిన వెంటనే అందులోకి షిఫ్ట్ కావడం జరుగుతుందని వెల్లడించారు.మెడికల్ కాలేజీ పూర్తి అయితే మరింత మెరుగైన వైద్యసేవలు పేషంట్లకు అందుతాయని తెలిపారు.జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలలో మెడికల్ కాలేజ్ భవనాలను ప్రారంభించామని అన్నారు.కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే పూర్తి స్థాయిలో ఆధునికరిస్తామన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి అధనంగా 24 మంది డాక్టర్లను కేటాయించమని పేర్కొన్నారు.మాత శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల సుమారు 750 డెలివరీలు జరుగుతున్నట్లు తెలిపారు.మాత శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు మంచి వైద్యసేవలు అందు తున్నాయని స్పష్టం చేశారు. కరీంనగర్‌కు 100 పడకల క్రిటికల్ కేర్ యూనిట్‌ను మంజూరు చేస్తున్నామని తెలిపారు.నీతి ఆయోగ్ ఇటీవలే విడుదల చేసిన నివేదికలో,తెలంగాణ రాష్ట్రం



ఎమ్‌బిబిఎస్ సీట్ల కేటాయింపులో ప్రథమ,పిజి సీట్ల కేటాయింపులో ద్వితీయ,వైద్యసేవలు అందిచడంలో తృత్వీయ స్థానంలో నిలిచిందని వెల్లడించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌కు చోటు లేదని స్పష్టం చేశారు. బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రల్లో వైద్యసేవల్లో చివరి స్థానంలో ఉందన్నారు. 33 జిల్లాల్లో క్యాన్సర్ సేవలను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైద్యసేవల్లో ముందుండేలా కృషి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని స్పష్టం చేశారు.ఈ తనఖీల్లో రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, జడ్పీ చైర్మన్ కను మల్ల విజయ,జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, మేయర్ సునీల్‌రావు పాల్గొన్నారు.

## నయీం అనుచరుడు శేషన్నపై పిడి అమలు



పిడి అమలుకు గురైన శేషన్న

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** పోలీసు ఎన్‌కౌంటర్లో హతమైన కరుడుగట్టిన గ్యాంగ్‌స్టర్ నయీముద్దీన్ అలియాస్ నయీం ముఖ్య అనుచరుడైన మద్దునూరి శేషయ్య అలియాస్ శేషన్న ఊరఫ్ పెద్దన్నపై సిటీ కొత్వాల్ ఆనంద్ పిడి అమలు చేశారు. ఈ మేరకు గురువారం ఆదేశాలు జారీ చేశారు. శేషన్న 11 తీవ్రమైన నేరాలలో కీలకంగా వ్యవహరించాడు. ఇందులో 2004లో అచ్చంపేట్‌లో జరిగిన వడిత్యా రాములు అనే గిరిజనుడి హత్య, 2005లో మహబూబ్‌నగర్‌లో సర్కారు ఉపాధ్యాయు డు కనకాచారి హత్య, 2005లో మహమూబ్‌నగర్‌లోని ఫర్హాబాద్ చౌరస్తాలో చెంచు గోవింద్ అనే యువకుడి హత్య, 2011లో హైదరాబాద్‌లోని బొగ్గులకుంటలో ప ట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి హత్య, అదే ఏడాది పహాడి షరీఫ్‌లో శ్రీధర్ రెడ్డి అనే యువకుడి హత్య, 2013లో అచ్చంపేట్‌లో పోలీసు శాఖ నుంచి డిస్మిస్ అయిన కానిస్టేబుల్ శ్రీనివాసరావు హత్య. 2014లో నల్లగొండలో మాజీ నక్సలైట్ కొనపురం రాములు అలియాస్ సాంబశివుడు హత్య కీలకమైనవి. వీటితో పాటు నయీంతో కలిసి ఇతను అనేక నేరాలు, ఘోరాలలో పాల్గొన్నాడు. కొన్ని కేసుల్లో ఇతను పట్టుబడి బెయిలుపై విడుదలై పారిపోగా ఇతర కేసుల్లో పరారీలో వున్నాడు. నయీం ఎన్‌కౌంటర్ తరు వాత అజ్ఞాతంలో వున్న శేషన్న కోసం పోలీసులు గాలిస్తుండగా ఆరేళ్ల తరువాత గత సెప్టెంబర్ నెల 27న గోల్కొండ పరిధిలో గస్తీ పోలీసులకు తుపాకి, ఐదు తూటాలతో ద్విచక్ర వాహనంపై వెళుతూ దొరికిపోయాడు. అనుచరుడు మహమ్మద్ అబ్దుల్లా కూడా పట్టుబడ్డాడు. అప్పటి నుంచి ఇతను చంచల్‌గూడ జైల్లో వున్నాడు. ఇదే సమయంలో ఇతనిపై వున్న పాత కేసులను ఆయా ప్రాంతాల పోలీసులు విచారించసాగారు. శేషన్నపై వున్న కేసులను పరిగణనలోకి తీసుకున్న పశ్చిమ మండల పోలీసులు శేషన్నపై పిడి అమలుకోసం కొత్వాల్ ఆనంద్‌కు నివేదిక పంపారు. ఈ నివేదికను ఆయన ఈ నెల 27న ఆమోదించారు. అనంతరం పిడి అమలు ఉత్తర్వులను చంచల్‌గూడ జైల్లోని శేషన్నకు పోలీసులు అందించారు. పిడి అమలుతో శేషన్న ఏడాది పాటు జైల్లో వుండాల్సి వుంటుంది.



**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** పోలీసు శాఖ నిర్దేశించుకున్న 17 వర్టికల్ ఫంక్షన్‌లలో సక్రమగా విధులు నిర్వహించినందుకుగానూ రాష్ట్రంలోని ఐదు పోలీసు స్టేషన్లకు ఐదు కేటగిరీల కింద ఉత్తమ పోలీసు స్టేషన్లుగా

# ఐదు పోలీస్‌స్టేషన్లకు ఉత్తమ అవార్డులు

### కేటగిరీ-1నుంచి 5 వరకు ఉప్పల్, కోదాడ్ టౌన్, ఆదిలాబాద్ టౌన్, లక్ష్మీదేవిపల్లి, సీరోల్

ఎంపిక చేసి అవార్డులు అందిం చారు. గురువారం డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ ఐదు పోలీసు స్టేషన్లకు చెందిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ అవార్డులను అందుకున్నారు.

కేటగిరీ 1లో వెయ్యికి పైగా కేసులు నమోదైన పోలీసు స్టేషన్లలో రాచకొండలోని ఉ ప్పల్ పోలీసు స్టేషన్ మొదటి స్థానం పొంది ఉత్తమ అవార్డు అందుకుంది. 500 నుంచి 1000 కేసుల వరకు నమోదయ్యే కేటగిరీ 2లో సూర్యాపేటలోని కోదాడ టౌన్ పోలీసు స్టేషన్ మొదటి స్థానం పొంది ఉత్తమ అవార్డు అందుకుంది. 151 నుంచి 250 వరకు కేసులు నమోదయ్యే కేటగిరీ 3లో ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ వ న్ టౌన్ పోలీసు స్టేషన్ మొదటి స్థానం పొంది ఉత్తమ అవార్డు అందుకుంది. 151 నుంచి 250 వరకు కేసులు నమోదయ్యే కేటగిరీ 4లో ఆదిలాబాద్ భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీసు స్టేషన్ మొదటి స్థానం పొంది ఉత్తమ అవార్డు అందుకుంది. 150 వరకు కేసులు నమోదయ్యే కేటగిరీ 5లో మహబూబాబాద్ జిల్లాలోని సీరోల్ పోలీసు స్టేషన్ మొదటి స్థానం పొంది ఉత్తమ అవార్డు అందుకుంది. కాగా ఉత్తమ పోలీసు స్టేషన్ల అవార్డులను ఆయా పోలీసు స్టేషన్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు డి జిపి మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల చీఫ్ జితేందర్‌తో పాటు పలువురు అధికారులుల పాల్గొన్నారు.

hmda
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్.

**HMDA చట్టం, 2008 యొక్క విభాగము 15(3) క్రింద బహిరంగ ముసాయిదా ప్రకటన**

(ప్రభుత్వ మెమో నెం.5023/Plg.I(1)/2022, తేది: 08.12.2022)

HMDA చట్టం 2008 (చట్టం నెం.8 ఆఫ్ 2008) యొక్క విభాగము 15 ఉప విభాగము (1) యందు పేర్కొనబడిన అధికారాలను వినియోగించేందుకుగాను, G.O.Ms. నెం.288 MA & UD, తేది: 03.04.2008 ద్వారా జారీ చేయబడిన శంభుపూర్ జోన్ సెగ్మెంట్‌నకు సంబంధించి జారీ చేయబడిన మాస్టర్ ప్లాన్ యందు ఊహింపబడిన భూముల వినియోగానికి క్రింది విధంగా మార్పులు చేయుటకు ప్రతిపాదించబడుచున్నది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ (మం), బౌరంపేట గ్రామము యందలి సర్వే నెం.242/P, 244/P, 216/P, 217/P, 218/P, 219/P, 220/P, 222/P, 243 లలో గల 68644.79 చ॥మీటర్లు/ఎ.16-38 1/2 గుం॥ల విస్తీర్ణం (FTL/బఫర్ ప్రాంతాన్ని మినహాయించగా), గల దానిని G.O.Ms. నెం.288 MA, తేది: 03.04.2008 ద్వారా ప్రస్తుతం నీటివసరు/ఆరక్షిత ప్రాంతంగా మాస్టర్ ప్లాన్ యందు ప్రతిపాదించబడిన దానిని, ప్రస్తుతం జిల్లా కలెక్టరు & నీటిపారుదల శాఖ వారిచే జారీ చేయబడిన NOC ప్రకారం G.O.Ms. నెం.106 MA, తేది: 06.07.2020 యొక్క సమ్మతి ప్రకారం నివాస ప్రాంతంగా ప్రతిపాదించబడుచున్నది. దీని యొక్క వివరములు వెబ్‌సైట్లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in పై లభ్యంగా గలవు. ఏదేని వ్యక్తి లేదా సంస్థ నుండి అభ్యంతరములు/సలహాలు పరిశీలింపబడతాయి. అట్టివారు అభ్యంతరములు/సలహాలను రాతపూర్వకంగా MC, HMDA వారికి లేదా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, MA & UD శాఖ, తెలంగాణ సచివాలయము, హైదరాబాద్ వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (15) రోజులలోపుగా సమర్పించుకొనవచ్చును.

సం/- మెట్రోపాలిటన్ కమిషనరు, HMDA

DIPR.No.10710-PP/CL/Advt/1/2022-23, తేది: 29.12.2022

వార్త


మంచి మాట సులువైన కర్తవ్యం వంటిది. చెడు పలుకకుండా ఉండడానికి మూల్యం లేని మౌనం చాలు.

-టిలోట్సన్

# పొంచి ఉన్న నాలుగో ముప్పు?

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా తేడా ఉంది. ఇప్పటికే మూడుదశల్లో జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసిన కొవిడ్ రక్కసి నాలుగోసారి దాడిచేసే ప్రమాదం ఉందని వైద్యనిపుణుల హెచ్చరికలు సర్వత్రా ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే నాలుగోదశలో వస్తున్న బిఎఫ్.7 అంత తీవ్రత చూపకపోవచ్చునని ఇప్పటికే భారత్‌లో అధికశాతం ప్రజలు టీకాలు వేసుకున్నారని అందువల్ల అంతప్రభావం చూపే అవకాశం లేదని మరి కొందరు నిపుణులు వెల్లడిస్తున్న అభిప్రాయాలు కొంత మేరకు ఊరట కలిగిస్తున్నాయి. కానీ ముందుజాగ్రత్త చర్యలుగా ప్రభుత్వం చెప్తున్న మాస్కులు, భౌతికదూరం, తదితర నిబంధనలు అన్నీపాటించాల్సిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి ఇప్పటికే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు.ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, మానవ వనరులు, ఆక్సిజన్ సంసిద్ధం చేసుకోవాలని కోరారు. రోజువారీ పరీక్షలతోపాటు జన్యుపరిణామక్రమం విశ్లేషణతో అధిక నమూనాలను పంపాలని ఎక్కడైనా కొత్త వేరియంట్ పుట్టుకొస్తే వెంటనే తెలియచేయడంతో పాటు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ విమాన ప్రయాణాల ద్వారా కరోనా వ్యాప్తి చెందకుండా చూడడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టిసారించింది. విమానాశ్రయాల్లో కరోనా పరీక్షలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. మరొకపక్క కరోనాకు పుట్టినిల్లుగా భావిస్తున్న చైనాలో ఈ రక్కసి విజృంభించి ఆ దేశ ప్రజలను వణికిస్తున్నది. గతంలో కూడా లేనివిధంగా ఆ దేశంలో కేసులు వెల్లువెత్తుతున్నాయి. ఒమిక్రాన్‌కు చెందిన బిఎఫ్.7 అనే ఉపవేరియంట్ కొవిడ్ వ్యాప్తికి ప్రధాన కారణమని వైద్యనిపుణులు తేల్చారు. జీరో కొవిడ్ పేరుతో కరోనా ఆంక్షల విషయంలో చైనా ముందు నుంచి అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంది. పటిష్టమైన చర్యలు చేపడు తున్నది. అందుకే డెల్టా, ఒమిక్రాన్ సహా పలు వేరియంట్లు ఆ దేశంలో ఎక్కువగా వ్యాప్తి చెందలేదు. గతంలో కరోనా బారినపడిన దాఖలాలు లేకపోవడంతో ప్రస్తుతం చైనీయు ల్లో రోగనిరోధకశక్తి చాలా తక్కువగా ఉండడంతో పరిస్థితి విషమిస్తున్నది. దీనికితోడు అచేతన వైరస్ ఆధారంగా ఉత్పత్తి చేసిన టీకాలు చైనాలో పంపిణీ చేశారు. అనేక ఉత్పరివర్తనాలకు లోనైనా వేరియంట్లను అవి సమర్థవంతంగా అడ్డుకోలేని కారణంగా బిఎఫ్.7 అడ్డూఅదుపు లేకుండా విస్తరిస్తున్నది. కోట్లాది మందికి తక్కువ సమయంలో ఈ వ్యాధి సోకింది. ఆస్పత్రులు కిక్కిరిసిపోతున్నాయి. బెడ్‌లు లేక మంచాలపక్కన నేలమీదనే పడుకొని చికిత్స తీసుకుంటున్నారు. స్మశాన వాటికల దగ్గర కూడా వాహనాలు క్యూలో వేచి చూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. చికిత్సకు అవసరమైన మందులు కూడా అవసరం మేరకులేవని తెలుస్తున్నది. వాస్తవంగా చూస్తేప్రస్తుత పరిస్థితుల్లో చైనా అధినేతలు ఈ వ్యాధిని నియంత్రించేందుకు మౌలిక వనరులు, మందులు, తగిన సిబ్బంది లేక చేతులు ఎత్తేసినట్లు చెబుతున్నారు. గతంలో అమెరికాతో పాటు పలు ఐరోపాదేశాల్లో ఈ బిఎఫ్.7 వ్యాప్తి కన్పించింది. గత యేడాది అక్టోబరులో అమెరికాలో నమోదు అయిన కరోనా కేసుల్లో ఐదుశాతం బిఎఫ్.7వే. చైనాలో కొవిడ్ వ్యాప్తి తీవ్రంగా ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనోమ్ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాక్సినేషన్ నిదానంగా సాగుతుండడంతో మరింత ముప్పు ఉందని అధికారులు చెప్తున్నారు. దీనిని అడ్డుకోవడం కేవలం వ్యాక్సినేషన్ ద్వారా మాత్రమే అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. భారత్‌దేశంలోని అన్ని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. అయితే ఇప్పటికీ భారత్‌లో మౌలికవసతుల కొరత గతంలో కంటే కొంత మెరుగైనా ఇంకా పూర్తి అవసరాలను తీర్చే పరిస్థితులకు చేరుకోలేదని వైద్యవర్గాలు చెప్తున్నాయి. ముఖ్యంగా రెండోదశలో పటిష్ట మైన ప్రణాళికతో చర్యలు తీసుకొని ఉంటే ఈ రక్కసిని కట్టుదిట్టంగా నియంత్రించే అవకాశాలు ఉండేవి. ఇలాంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు తీసుకున్న చర్యలు, ఫలితాలు, జరిగిన తప్పొప్పులను బేరీజు వేసుకొని సవరించు కొని సంస్కరించుకుంటూ ముందుకు అడుగులువేయాలి. కరోనా విషయంలో ముఖ్యంగా రెండో దశలో కొన్ని వ్యూహాత్మకమైన పొరపాట్లు జరిగినట్లు చెప్పొచ్చు. కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వైరస్ గురించి తేలికగా తీసుకున్నారు. చైనాలోని వూహాన్‌లో మరణమృదంగాన్ని మోగిస్తున్నప్పుడే ఢిల్లీలో జరిగిన సమావేశం తర్వాత నుంచే చర్యలు చేపట్టి ఉంటే ఇంత ప్రాణనష్టం జరిగి ఉండేదికాదని కొందరి అభిప్రాయం. వాస్తవంగాఢిల్లీని నిజాముద్దీన్‌లో జరిగిన సమావేశానికి అనుమతి ఇవ్వకపోయినా కొంతమేరకు నష్టాన్ని నివారించేవారు. ఏదిఏమైనా భారత్‌లో ఆరక్కసి వ్యాపించి తీరని నష్టం కలిగించింది. లాక్‌డౌన్ విషయంలో కూడా అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని వ్యవహరించలేకపోయారని పిస్తున్నది. ఇప్పుడు తాజాగా నాలుగోదశలో వస్తున్న బిఎఫ్.7 వేరియంట్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమయత్తం కావాలి. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు,ముఖ్యంగా ఆక్సిజన్, పరికరాలు, మందులు, అవసరంమేర సిబ్బందిని సమకూర్చాలి. ఈ మేరకు నిధులు కేటాయించాలి. యుద్ధప్రాతిపదికపై టీకాలు పూర్తి చేయాలి. అప్పుడే అది విస్తరించకుండా, మళ్లీ లాక్‌డౌన్ లాంటి నిర్ణయాలు తీసుకోకుండా ఉండటానికి వీలవుతుంది. ఇకనైనా పరిస్థితులను చక్కదిద్ది మహమ్మారి భారత్‌లో అడుగుపెట్టకుండా నియంత్రించేందుకు సమగ్ర విధానాలను అనుసరించాల్సిన అవసరం ఉంది.

మహాత్ముల జీవితాలు గుమ్మడిపాదుల వంటివి. అవి పుట్టిన స్థలం నుండి చాలా దూరం ప్రాకి అచ్చట కాయలనిస్తాయి.



శ్రీ మళయాళ స్వామి

భావాలు పెరిగే కొద్దీ మాటలు తగ్గుతాయి. విజ్ఞులు కాలాన్ని హరించడానికి గాక, దానిని కాపాడడానికే మాట్లాడుతారు.



బ్రూస్ బర్టన్

## ప్రజావాక్కు



### బాంబ్ సైక్లోన్ హెచ్చరిక

ప్రకృతి కన్నెర్రజేస్తే మానవ జాతికి పుట్టగతులుండవు. ఈ విషయాన్ని ప్రకృతిమానవజాతి పలుమార్లుహెచ్చరికల రూపంలో తెలియచేస్తూనే ఉంది. కానీ తనుకూర్చున్న కొమ్మనే నరుక్కునేమూర్ఖత్వంమానవజాతిని వదలడం లేదు. అగ్రరాజ్యంగా విర్రవీగే అమెరికా ప్రస్తుతం బాంబ్‌సైక్లోన్ చేస్తున్న బీభత్సంతో చిగురుటాకులా వణికిపోతున్నది. కెనడా మొదలు అమెరికా మీదుగా మెక్సికో సరిహద్దువరకు మంచు తుఫాను జనజీవనాన్ని అతలాకుతలంచేస్తుంది.విమానాల రాకపోకలు, రహదారులపై వాహనాలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా ఆగిపోయింది.అనేకమంది మరణించారు.ఇళ్లలోనుంచి కాలు బయట పెట్టే పరిస్థితి లేదు. ప్రజలు జాగృతి అయితే తప్ప అభివృద్ధి పేరుతో సాగుతున్న విధ్వంసానికి అడ్డుకట్ట వేయడం ఆగదు. బాంబ్ సైక్లోన్ హెచ్చరికతోనైనా ప్రపంచ దేశాలు అప్రమత్తం కావాలి. వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి చేతలతో పర్యావరణ రక్షణకు నడుం బిగించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### భజన కోసం పదవులు?

విజయవాడలో జరుగుతున్న ఐదోవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న తెలుగు ప్రముఖులు పాల్గొని తెలుగు భాషా వికాసానికి తమ అమూల్యమైన సలహాలు ఇస్తున్నారు.ఈసభలకు ప్రభుత్వపరంగా ఇస్తున్నసహకారం సభలను జరుపుకోనివ్వడమే అని చెప్పాలి. అలాగే రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షులు ఈ సభలను రాజకీయ సభలుగా వర్ణించడం వారి సంకుచిత ఆలోచనలకు అద్దం పడుతుంది. సభల్లో పాల్గొంటున్న వక్తలు ఎక్కడా రాజకీయ ప్రస్తావన తీసుకురాలేదు.నిజానికి అధ్యక్షులు సభలో పాల్గొని ప్రభుత్వపరంగా తెలుగుభాషను కాపాడుకోవడానికి,అభివృద్ధికిచేస్తున్న వివరాలుచెబితే సభకుమరింత విశిష్టతవచ్చేది. తెలుగు ప్రజలు అందరూ సంతోషించే వాళ్లు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బదలీలు, పదోన్నతులు ఎప్పుడు?

రాష్ట్రవ్యాప్తంగా టీచర్ల బదలీలు, పదోన్నతులు ఎప్పుడు నిర్వహిస్తారని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని అడుగుతూ ఉన్నారు. రేపుమాపుఅంటూ కాలయాపన చేస్తూఉన్నారు.ఇప్పటికే విద్యామంత్రి దసరా పండుగ సెలవులలో బదలీలు, పదోన్నతులు అని చెప్పారు.సంక్రాంతి పండుగ వస్తూ ఉంది. ఇప్పటి వరకూ ఆ ఊసేలేదు. తక్షణమేబదలీలు పదోన్నతులు నిర్వహించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పెట్రో దిగుమతులపై ఆందోళన

ప్రధాని నరేంద్రమోడీ ఒకబహిరంగ సభలోమాట్లాడుతూ నానాటికి పెరిగిపోతున్న చమురుదిగుమతులు,దాని ఫలితంగా కరిగిపోతున్న విదేశీ మారక నిల్వలపై తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. అయితే కేవలం ఆందోళన వ్యక్తం చేస్తే లాభం లేదు. ప్రధాని వాటి నియంత్రణకు కొన్ని కఠిన చర్యలు చేపడితేనే దేశానికి ప్రయోజనం కలుగుతుంది. పెరిగిపోతున్న జనాభాకు ఉపాధి పెంపు కోసం అంటూ పర్యావరణానికి ముప్పు తెస్తున్న ఆటో రంగానికి అవసరమైన రాయితీలు కల్పిస్తున్నారు. తాత్కాలిక లాభం కంటే దీర్ఘకాలిక ప్రయోజనాలు ముఖ్యం. వాతావరణ కాలుష్యం, దేశంలో యేటాలక్షలాది మంది మరణాలకు కారణమవుతున్న రోడ్డుప్రమాదాలు,పెరిగిపోతున్న ట్రాఫిక్ నియంత్రణకు కారులోన్లు, పెట్రోలు,అలవెన్సుల వంటివి రద్దు చేయాలి. యూరప్ దేశాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, కోటీశ్వరులు కూడా పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా విధులకు సైకిల్స్ విరివిగావాడుతుంటే ఇక్కడేమో పోటాపోటీగా అవసరం లేకపోయినా వాహనాలను ఉపయోగిస్తున్నారు.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### మీకు అలా అడిగే అర్హత ఉందా?

విజయసాయి,సుబ్బారెడ్డి ఏమిదోచుకున్నారని మంత్రి బొత్స ప్రశ్నిస్తున్నారు.అయితే గతంలో వై.ఎస్. మంత్రివర్గంలో ఇచ్చిన అక్రమ జి.ఓ.లపై సి.బి.ఐ కేసులు నమోదు చేస్తే మంత్రిగా ఉన్న బొత్స తెరచాటు బాగోతం తనకు తెలియదని చెప్పారు. అలాగే వోక్స్‌వాగన్ వాహన పరిశ్రమ రాష్ట్రానికి రాకుండాపోతే తన బాధ్యత కాదన్నారు. ఇప్పుడు వస్తున్న ఆరోపణలపై భవిష్యత్తులో ఏదైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటే బొత్స బాధ్యత వహిస్తారా? మరల గతంలో మాదిరి తనకు తెలియదని తప్పుకుంటారా? ముందు వివరణ ఇచ్చి ప్రశ్నించాలి.

-జి.భారతీదేవి, ఏలూర్లు

### ఇళ్ల పథకంలో లోపాలు

పేదలందరికీ ఇళ్ల పథకం కింద వివిధ ప్రభుత్వ కాలనీలలో చేపడుతున్నఇళ్ల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను కాంట్రాక్టర్లు గాలికొదిలేస్తున్నారు. కనీసం నేలను ఎత్తు చేయకుండా నిర్మాణాలు చేపట్టడంవలన వరదప్రవాహాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇటీవలి కురిసిన వర్షాలకు కొన్నికాలనీలలో ఇళ్ల గోడలు కూలిపోవడం చూస్తుంటే నాణ్యత ఎంత దారు ణంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది. పేదలందరికీ ఉచితంగా ఇళ్లు ఇచ్చే ఈ బృహత్తర కార్యక్రమంలో నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలేసే కాంట్రాక్టర్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అధ్యయనానికి భాషే పునాది

విద్యార్థులు తమ వయసు, తరగతి స్థాయి సామర్థ్యాలు సాధించడానికి ప్రతి సబ్జెక్టు చదవడానికి అవగాహన రావడానికి భాష దానిని క్షుణ్ణంగా చదవడం అనివార్యం.అనగా ప్రతి సబ్జెక్టులోనూ భాషను మనం ప్రధానంగా చూడాలి. అనగా చదువు మాతృభాషలో ఉన్నా ఆంగ్ల భాషలో ఉన్నా ఆ భాష పట్ల పిల్లలకు పట్టు ఉండాలి. ఈ పట్టుకు తొలిమెట్టు అనే ప్రాథమిక స్థాయి నుంచి మౌలిక భాషలో కనీస సామర్థ్యాలను సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. అందుకు కావలసిన వసతులను, వనరులను, వినూత్నంగా విద్యార్థులకు స్నేహపూరిత వాతావరణంలో అభ్యసనను అందించడానికి పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలి.

మల్లాడి శ్రీనగేష్

ప్రతి పాఠశాలల్లో ముఖ్యంగా ప్రాథమిక స్థాయి తరగతుల విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించడానికి చదవడం, రాయడం ప్రక్రియలు ముఖ్యపాత్ర వహిస్తాయి. పుస్తక పఠనం, పరిశీలన, అవగాహన, క్రియేటివిటీ, ఆలోచనాత్మక అనుభవం వంటి విషయాలతోబాటు క్లిష్టమైన విషయాలను ఆకళింపు చేసుకోవడం, పిల్లల్లో అభ్యసనా సామర్థ్యాల సాధనకు చదవడం, రాయడం వల్లనే సాధ్యమవుతుందనేది వాస్తవం. అందుకు పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు కీలక బాధ్యతలు పోషించాలి. అప్పుడే అనుకున్న ఫలితాలు సులభతరమనేది అందరికి తెలిసిన వాస్తవం. కరోనా కారణంగా ఆన్‌లైన్ విద్య వల్ల చదవడం, రాయడం అనే ప్రక్రియలు సన్నగిల్లాయి. అనగా స్క్రీన్ చదువులు అవసరమైన పాఠ్యాంశాలపైనే దృష్టి సారించడం, ఆన్‌లైన్ పరీక్షల ద్వారా ప్రగతి మదింపు సర్వసాధారణమై పిల్లలో రాయడం పట్ల నిర్లక్ష్యం ఏర్పడింది. పాఠ్యప్రణాళిక స్థాయి వరకే పిల్లల చదువును పరిమితం చేయడం జరుగుతోంది. చదవడం, రాయడం, వినడం, మాట్లాడడం అనే చతుర్విధ ప్రక్రియలు అనగా ఎల్.ఎస్.ఆర్. డబ్ల్యు అనే ప్రధాన ప్రక్రియను శాస్త్రీయంగా ప్రాథమిక స్థాయి నుండి తప్పనిసరి అని ప్రభుత్వాలు వల్లిస్తూనే ఉన్నాయి.అయితే ఈ ప్రక్రియ కుదించబడి 'మూడు ఆర్‌లు' అనగా రీడింగ్, రైటింగ్, అర్థమటిక్ అనగా రాయడం, చదవడం, అంకగణితం వంటి అంశాలపైనే ప్రధానంగా దృష్టి సారించారు. దీని వలన శ్రద్ధగా వినడం,సంభాషించడం వంటి రెండు ముఖ్యమైన అంశాలు మరుగునపడ్డాయి.ఈ ప్రస్తావన ఎందుకనగా ప్రింట్ రిచ్ వాతావరణంలో ప్రతి అంశాన్ని పిల్లలు క్షుణ్ణంగా చదవడం, ఆకళింపు చేసుకోవడం, తిరిగి నేర్చుకున్న అంశాన్ని ప్రదర్శించడం తప్పనిసరి. దీనివల్ల విద్యార్థి తాను చదువుతున్నది, నేర్చుకొన్నది ఎంతవరకు సరిగా ఉంది లేదా తప్పొప్పులు దొర్లుతున్నాయా అనే అంశాలను ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పరిశీలించి తగిన సూచనలను అందించే వెసులుబాటు ఉంటుంది. ఈ వాతావరణాన్ని ఏర్పరచడానికి పాఠశాల యాజమాన్యాలు గ్రంథాలయాలను బలోపేతం చేయడం, ఎక్కువ పుస్తకాలను గ్రంథాలయాల్లో పొందుపరచడం, పిల్లలు గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను చదివేలా ప్రోత్సహించడం తప్పనిసరి. అయితే పాఠ్య ప్రణాళికకు మించి పరిజ్ఞానం కోసం జీవన నైపుణ్యాల మెరుగుదలను పెంపొందించే పుస్తక సామాగ్రి అందుబాటులో ఉండకపోవడం, ఉన్నప్పటికీ వినియోగంలో సమయాభావం, సిలబస్ పూర్తి చేయడం విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేయడం, పాఠశాలలకు ఓ ప్రధాన అజెండా కావడం కూడా విద్యార్థులను గ్రంథాలయాల పట్ల విద్యార్థులకు ఆసక్తి ఉన్నా ఆచరణ సాధ్యం కావడం లేదు. ఈ పరిస్థితులను పూర్తిగా పరిశీలించిన ప్రభుత్వం కొవిడ్ వల్ల కూడా ఎదురైన అభ్యసనా సంక్షోభాన్ని చక్కదిద్దడానికి అనేక ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి అమలు చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బాలవాటికలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన రీడ్ కార్యక్రమం వలన దేశవ్యాప్తంగా ఓ చైతన్యాన్ని తెచ్చిపెట్టింది. అయితే ఈ ప్రయత్నం శాశ్వతత్వాన్ని అందుకోవడానికి, పిల్లల్లో పఠనాసక్తిని పెంచడానికి తగిన సమయం, పాఠశాల యాజమాన్యాల ప్రయత్నాలు తల్లిదండ్రుల తోడ్పాటు ఎంతో అవసరం. తద్వారా అనుకున్న స్థాయిలో ఫలితాలు లభిస్తాయి. ఆన్‌లైన్ విద్య అభివృద్ధి పథకానికి ఆనవాలు కావొచ్చు కానీ ప్రింట్ రిచ్ వాతావరణం అనగా పుస్తకాలు ప్రత్యక్షంగా చేతితో పట్టుకొని చదవడం, ఆకళింపు చేసుకోవడం, విషయం



అవగాహన ఇవన్నీ విద్యార్థికి ఓ ప్రత్యక్ష, ప్రత్యేక అనుభూతిని సమకూర్చే ఆయుధాలుగా చెప్పవచ్చు. విద్యార్థులు తమ వయసు, తరగతి స్థాయి సామర్థ్యాలు సాధించడానికి ప్రతి సబ్జెక్టు చదవడానికి అవగాహన రావడానికి భాష దానిని క్షుణ్ణంగా చదవడం అనివార్యం.అనగా ప్రతి సబ్జెక్టులోనూ భాషను మనం ప్రధానంగా చూడాలి. అనగా చదువు మాతృభాషలో ఉన్నా ఆంగ్ల భాషలో ఉన్నా ఆ భాష పట్ల పిల్లలకు పట్టు ఉండాలి. ఈ పట్టుకు తొలిమెట్టు అనే ప్రాథమిక స్థాయి నుంచి మౌలిక భాషలో కనీస సామర్థ్యాలను సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి.అందుకు కావలసిన వసతులను, వనరులను, వినూత్నంగా విద్యార్థులకు స్నేహపూరిత వాతావరణంలో అభ్యసనను అందించడానికి పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలి. కొవిడ్ కన్నా ముందు, తర్వాత కూడా పాఠశాల విద్యార్థులు తరగతి స్థాయి విద్యా సామర్థ్యాలు సాధించలేకపోతున్నారని, ఇదే పరిస్థితి కొనసాగితే విద్యార్థుల భవిష్యత్తు క్లిష్టతరమవుతుందని అనేక అధ్యయనాలు వెల్లడిస్తూనే ఉన్నాయి. దానికితోడు కొవిడ్‌కారణంగా బడులు మూసివేయడం వలన ప్రతి విద్యార్థి తన కనీస సామర్థ్యాలను ఒక విద్యా సంవత్సరానికి పది నుంచి 15 శాతం మేర కోల్పోయారని ఒక నివేదిక వెల్లడించింది. ఇవన్నీ వాస్తవాలు. వీటి పరిష్కార దిశగా మనం ముందడుగు వేసి విద్యార్థులు అభ్యసన, అభివృద్ధివైపు దృష్టిసారించాలని ప్రభుత్వం, తల్లిదండ్రులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అందుకే పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఈ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కానీ మరిన్ని వ్యూహారచనలతో కార్యక్రమాలను బలోపేతం చేయాలి. అందుకు పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు ఉమ్మడిగా కృషి చేయాలి. ఎందుకనగా ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ నివేదిక 2020 ప్రకారం మూడవ తరగతి చదువుతున్న 58 శాతం విద్యార్థులు క్యాలెండర్లోని నెల, తేదీ రోజులను గుర్తించలేని స్థితిలో ఉన్నారు. మాతృభాషలో చదవడం, రీడింగ్ కాంప్రహెన్షన్‌ల పరిశీలించగా జాతీయస్థాయిలో 11 శాతం మందికి ఈ విషయాలలో కనీస సామర్థ్యాలు లేవని వెల్లడయింది. 37 శాతం మంది కనీస స్థాయిలో ఉండగా, 42శాతం మంది కొంచెం మెరుగ్గా ఉన్నారు. ఇక తెలుగు రాష్ట్రాలను పరిశీలిస్తే 30 శాతం మంది విద్యార్థులకు తెలుగు భాష చదవడంలో కనీస సామర్థ్యాలు కూడా లేవని నేషనల్ ఎడ్యుకేషన్‌అండ్ రీసెర్చ్ కేంద్ర విద్యాశాఖల నివేదికలో వెల్లడయింది. దీనికి కారణం కరోనా వల్ల పాఠశాలలు తెరవకపోవడమా, సామర్థ్యాలకన్నా సిలబస్‌పైనే దృష్టి పెట్టడమా, ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి ప్రామాణికంగా లేకపోవడమా, బహుళతరగతి బోధన, పిల్లల సామర్థ్యాల పెంపులో తల్లిదండ్రులు పాత్ర లేకపోవడమా, ఇవన్నీ స్ఫూరణకు వచ్చే అంశాలు. ఈ పరిస్థితులను అధిగమించడానికి ప్రస్తుత విద్యాసామర్థ్యాల సమస్యలను పరిష్కరించడానికి, పిల్లల విద్యాభ్యాస స్థాయిని పెంచడానికి ప్రభుత్వం తప్పక మెరుగైన మార్గాలను అన్వేషించాలి. ఉపాధ్యాయులకు అదనపు భారం కాకుండా సిలబస్ ఆధారిత వ్యూహాలను రచించి పిల్లలకు చదవడం, రాయడం తద్వారా సబ్జెక్టుపరంగా తరగతివారీ సామర్థ్యాలను సాధించేలా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ప్రతి విద్యార్థి స్థాయిని అంచనా వేసి తదనుగుణమైన విద్యార్థి సంబంధిత బోధనా ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలి. అందుకు ఉపాధ్యాయులను తీర్చిదిద్దాలి. ఉపాధ్యాయులకు తగిన సహకారం అందించే కేడరును ఏర్పరచాలి. బహుళ తరగతి గదుల నిర్వహణకు కావలసిన నైపుణ్యాలను వారికి కల్పించాలి. క్లస్టర్ రిసోర్స్ కేంద్రాల నుండి తగిన సహకారం అందేలా చర్యలు తీసుకోవాలి. పిల్లల అభ్యసనా ప్రక్రియలో తల్లిదండ్రుల పాత్రను ప్రధానం చేయాలి. ఈవిధంగా అప్రమత్తతో ముందుకు సాగితే విద్యార్థుల భవిష్యత్తుకు ఒక పటిష్ట పునాది లభించినట్లే. అందుకు ప్రభుత్వం, తల్లిదండ్రులు, ప్రభుత్వేతర సంస్థలు, సమాజం కలిసికట్టుగా కృషి చేయాలి. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి భాష ప్రధాన కార్యక్రమాలతో ప్రింట్ రిచ్ వాతావరణంతో బాలలందర్నీ చదవడం,రాయడం, పుస్తక పఠనా ప్రతిభతో ప్రగతిని సాధించేలా కృషి చేస్తే అనుకున్న ఫలితాలు సులభంగా సాధించవచ్చు. ●

# చట్టసభలలో పెరుగుతున్న నేరచరితులు

జటావత్ హనుమ

చట్టసభలకు ఎన్నికవుతున్న నేరచరితుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నదే కానీ తరగడం లేదు. అయితేవీరి జాబితాలో నమోదవుతున్న కేసుల కంటే కేసులు కూడా నమోదుకాని వారు అనేక వేలమంది ఉంటారు. అంటే నేరం రాజకీయ రంగంలో ఊహించలేని స్థాయిలో పెరిగింది. వీటిలో హత్యలు, అక్రమార్జన, లైంగికదాడులు తదితర కేసులున్నాయి. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సీనియర్ న్యాయవాది, కోర్టుకు సహకరించడానికి పని చేసిన అమికస్‌క్యూరి విజయ్ హన్సారియా తన 17వ నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించారు.వీరిలో 51మంది ఎమ్మెల్యేలు, 71మంది ఎంపీలున్నారు. వీరంతా నిధులు దుర్వినియోగం చేసి అక్రమాస్తులను పెంచుకున్నారని కేసులున్నాయి. అయితే ప్రస్తుతం చట్టసభలో ఉన్న ఎంపీలు ఎమ్మెల్యేలు ఎంత మంది, మాజీలు ఎంతమంది అన్న వివరాలు పేర్కొనలేదు. కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రస్తుత నేరస్తుల జాబితా ఆధారంగా నివేదిక తయారైంది. 2021 డిసెంబరు నాటికి విచారణ పెండింగ్‌లో ఉన్న కేసులు 4984.వీటిలో ఐదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్నవి 1,899. రెండు-ఐదేళ్లమధ్యలో 1475 కేసులు. 2018 అక్టోబరు నాలుగు నాటికి రెండేళ్లలోపు పెండింగ్‌లో ఉన్నవి 1,599. కాగా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ ద్వారా పరిష్కారం అయినవి 2,775 అని నివేదిక పేర్కొంది. ఇదే అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా గత ఫిబ్రవరిలో ఇచ్చిన నివేదికలో క్రిమినల్ కేసులున్న ప్రజాప్రతినిధుల సంఖ్య ఐదువేలకుపైగాఉందని, చట్టసభలకు ఎన్నికవుతున్న నేరస్తులసంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని విచారం వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులపై నమోదైన కేసులను ఏడాదిలోపే విచారించాలని 2011లోనే సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఎందుకు విచారణ జరిపి పరిష్కరించలేదన్నది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది.ముఖ్యంగా రాజకీయ నాయకుల పలుకుబడి, డబ్బు ప్రభావం చూపుతున్నాయి. లేనిపోని కారణాలతో విచారణ వాయిదావేయడం, సాక్షులను ఒత్తిడి చేయడం,బెదిరించడం లాంటి అంశాలు విచారణ వేగంగా పూర్తికావడానికి అడ్డుపడుతున్నాయి. ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన 16మందిలో 8మంది అవినీతిపరులని మాజీ న్యాయమూర్తి, సీనియర్ న్యాయవాది శాంతిభూషణ్ 2010లో సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇక దిగువ స్థాయికోర్టుల్లో పనిచేస్తున్నవారు ఎలా వ్యవహరిస్తారని ఊహించలేని విషయంకాదు. నేడు పరిస్థితులు కోర్టులను ప్రభావితం చేసిపాలకులు తమ పనులు నెరవేర్చుకుంటున్నారనేది రహస్యమేమీకాదు. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకులు తమపైనగల ఎంతటి తీవ్రమైన నేరాల నుండి అయినా తప్పించుకోవచ్చు. విచారణను ఎన్నినెలలు, సంవత్సరాలైనా సాగదీయవచ్చు. ఈడీ సిబిఐ కేసులకు అజమాయిషీ కమిటీని నియమించాలని హన్సారియా తన నివేదికలో సిఫారసు చేశారు. అయితే ఈ కమిటీని సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో సైతం ప్రజాప్రతినిధులలో నేరచరితులున్నప్పటికీ బిజెపి పాలనలో వీరి సంఖ్య అపారంగా పెరిగిందనేది మనకు కనిపిస్తున్న దృశ్యమే. నేరచరిత జాబితాను తయారు చేస్తున్న హన్సారియా చేతికి ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి అందలేదు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అలక్ష్యం కావచ్చు. లేదా కావాలని పాలకులు తొక్కిపెట్టి ఉండవచ్చు. కర్ణాటకలో అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని గత ఫిబ్రవరిలో అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు అందించిన నివేదిక పేర్కొంది. కర్ణాటకలో యావజ్జీవశిక్ష పడదగిన కేసులు 58ఉన్నాయి. ఇక ఓబుళాపురం బొగ్గుగనుల తవ్వకం కేసుకు సంబంధించిన కేసుచాలా కాలంగా పెండింగ్‌లో ఉంది.ఇందుకు కారణం బిజెపి నేతలేనన్న ఆరోపణలున్నాయి. చట్టబద్ధపాలన లోపించి మత రాజకీయాల ప్రభావం వేళ్లానుకుపోయిన పరిస్థితుల్లో మంత్రులతో సహా అక్రమార్జనకు పాల్పడటం,హత్యలు చేయడం, అత్యాచారాలు చేసి చంపివేయడం,లాంటి రాజకీయ నాయకులు అనేకమంది కేసులు లేకుండా ముందే తప్పించుకుంటున్నారు.పోలీసు వ్యవస్థలో బ్రిటిషు పాలనలో అమలు చేసిన క్రూర చట్టాలకు మరింతగా పదునుపెట్టి అమాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న ధోరణి పెరిగిపోయింది. లఖింపూర్ ఖేరిలో రైతుల మరణాలకు కారణమైన కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కుమారుడిని అరెస్టు చేయడానికే చాలా రోజులు పట్టింది.ఇందుకు కారణం అక్కడి ప్రభుత్వం, పోలీసులు కాదా? రాజ్యాంగ పదవుల్లో ఉన్న ముఖ్యమంత్రులు మంత్రులపైన నేరచరితులన్న ముద్రపడినప్పటికీ తిరిగి వారే చట్టసభలకు ఎన్నిక కావడం నేటి వైచిత్రం.సమూలంగా ఎన్నికల సంస్కరణలు తీసుకువస్తేనే నేరస్తులను రాజకీయాలకుదూరంగా ఉంచేందుకు అవకాశం కలుగుతుంది.అలాంటి సంస్కరణలు,ప్రజానుకూల మార్పులు,చట్టబద్ధపాలనను ఆశించడం కష్టమే. రాజ్యాంగం సక్రమంగా అమలుచేసే ప్రజాస్వామ్యం మనుగడ సాగించాల్సింది ప్రజలే.●

# సరళీకృత ఆర్థిక విధానాలతో అభివృద్ధి సాధ్యమా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజునాయుడు

జి-20 దేశాలు ప్రపంచంలో 195 దేశాలలో ఒక కూటమి. మిగిలిన 175 దేశాలకు ఈ కూటమితో సంబంధం లేదు. ఈ 175 దేశాలలో 33 శాతం జనాభా ఉంది. వీరికి ప్రపంచ జిడిపిలో 10శాతం విదేశీ వాణిజ్యంలో 10శాతం మాత్రమే ఉంది. 195 దేశాలకుగాను 2022లో మొత్తం స్థూల జాతీయోత్పత్తి 85 ట్రిలియన్ డాలర్లు. ఇందులో జి-20 దేశాల వాటా 85శాతం. అంటే 72 ట్రిలియన్ డాలర్లకు పైగా వీరి ఆదాయాలే ప్రపంచంలో ఉన్నాయి. ఇదంతా బిలియనీర్ల సంపద. అమెరికా, చైనా తర్వాత ఎక్కువ మంది బిలియ నీర్లు ఉన్న దేశం మనదేశం. ఒక కరోనా కాలంలోనే మనదేశంలో 142 బిలియనీర్లు అక్రమంగా పుట్టుకొచ్చారు. ప్రపంచ దేశాలతో నైతే కరోనా కాలంలో 600 మంది అక్రమ కుబేరులు అనగా బిలియనీర్లు అవతరించారు. ప్రపంచంలో 90 శాతం సంపద జి-20 దేశాలదే. జి-20దేశాలు అనగా ఇండియా, ఇండోనేషియా, బ్రెజిల్, అర్జెంటీనా, చైనా, ఇటలీ, జర్మనీ, మెక్సికో, ఫ్రాన్స్, సౌత్ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ స్టేట్స్ సౌదీ అరేబియా, టర్కీ, జపాన్, సౌత్ కొరియా, రష్యా, యునైటెడ్ కింగ్డమ్, స్పెయిన్ దేశాలు. జి-7 గ్రూప్ నుంచి సెప్టెంబరు 26న 1999లో జి-20 దేశాల కూటమి పుట్టుకొచ్చింది. ఈ కూటమి ఉద్దేశం ప్రపంచ ఆర్థికవ్యవస్థను విదేశీ వాణిజ్య విధానాన్ని ఒడిదుడుకులకు గురికాకుండా చేయడం. నిరంతర వృద్ధిని కొనసాగించడం ముఖ్య ఉద్దేశాలుగా ఉన్నాయి. 23 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ఈ జి-20 దేశాలలో ప్రైవేటీకరణ వల్ల సరళీకృత ఆర్థిక విధానాలు చేపట్టడంతో ఒక్క శాతం పెట్టుబడిదారులు అత్యంత వేగంగా లాభాలు ఆర్జించి మిలియనీర్లు కాస్త బిలియనీర్లు అయ్యారు. నేడు పతాక స్థాయిలో ఆదాయ అసమానతలు పేదరికం, నిరుద్యోగం ఉన్నది. సార్థక డిమాండ్ ఉంటే తప్ప వృద్ధిరేటును కొనసాగించే పరిస్థితుల్లో వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలు ఉన్నాయి. పేద దేశాల నుంచి ప్రతిరోజు 136 మిలియన్ డాలర్లు అభివృద్ధి చెందిన దేశాలు అనగా జి-20 దేశా లు అప్పులు తిరిగి వసూలు చేస్తున్నారని వివిధ గణాంక వివ రాలు తెలియచేస్తున్నాయి.జి-20 దేశాలు అందరిదీ ఒకే ధ్యేయం. ఇవి బాలివరల్డ్ ఆర్థిక వ్యవస్థకు



సోపానాలు. అభివృద్ధి అనేది సమ్మిళితమైన వృద్ధి కాకుండా అంటే ప్రజలందరినీ అన్ని దేశాల వారిని కలుపుకొని పోకుండా కింది నుంచి పైకి అభివృద్ధి జరగ కుండా టాప్‌డౌన్ పద్ధతిలో జి-20 దేశాల ఆర్థిక అభివృద్ధి జరు గుతున్నది. జి-7 దేశాలైన కెనడా, ఫ్రాన్స్,జర్మనీ, ఇటలీ, జపాన్, యూకె, యూఎస్ మొదలైన అభివృద్ధి చెందిన దేశాల స్వేచ్ఛ వాణిజ్య విధానంతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను శాసించే విధంగా ఆర్థిక విధానాలను అవలంబించి 2020నాటికి ఈ దేశాల సంపద 200 ట్రిలియన్ డాలర్లుగా ఉందని నిపుణులు తెలియ చేస్తున్నారు. ప్రపంచ జనాభాలో పదిశాతం మాత్రమే జి-7 దేశాల జనాభా. అయితే సుమారు యాభైశాతం స్థూల జాతీయోత్పత్తి ప్రపంచంలో ఈ జి-7 దేశాలదే. అభివృద్ధి చెందిన దేశాలు జీ-2 అని, జి-4, జి-7, జి-10, జి-15 అనే ఇప్పుడు జి-20 అని గ్రూపులు గ్రూపులుగా ఏర్పడి అందరూ ఒకే ధ్యేయంతో వివిధ దేశాలతో ఉపాధి లేకుండా ఆదాయ అసమానతలు పెంచుకుంటూ స్వేచ్ఛ వాణిజ్య విధానంతో ముందుకుపోతున్నారు.ఈ బిలియనీర్ల కు వివిధ దేశాలలో సహజ వనరులను అప్పనంగా అప్పగించి, పన్ను రాయితీలుకల్పించి వారివారి ఆస్తులు పెరిగే విధంగా సాధా రణ ప్రజలకు తిండి, బట్ట,విద్య, వైద్యం, ఉద్యోగితా లేకుండా పరుగులు తీస్తున్న ఈ జి-20 దేశాలలోనే బి-20 వ్యాపారస్తులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో గ్లోబల్ ఇండియన్స్ ఎంతో మంది అయ్యారు. ప్రపంచ అగ్రగామి సంస్థలకు సిఇఒగా మనవాళ్లే ఇంగ్లాండ్, ఐర్లాండ్ ప్రధాన మంత్రులు మన భారత సంతతి వారే ఇప్పుడు జి-20 దేశాలకే మన దేశం అధ్యక్షులుగా ఉంటే సరిపోదు. దేశాన్ని గురించి కూడా ఆలోచించాలి కదా. ఒక జి-20కే కాదు ప్రపంచ దేశాలన్నీ వసుధైక కుటుంబంగా భావించే భారత్ అందరూ బాగుండాలని కోరుతున్నా దేశం మనది. మనదేశంలో కూడా పేదరిక నిర్మూలన గురించి, ఉద్యోగ అవకాశాల గురించి ఆలోచించాలి. పాలకులే వ్యాపారస్తులు కాదు అని ఇండియా మెరిసిపోతున్నదని చెప్పి విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి వేగంగా పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ మనదని చెప్పి బాలీవరల్డ్ సినారియోను చూపించి మన ఆర్థిక వ్యవస్థను బోర్లాతలుపులు తెరిచి ప్రైవేట్ పెట్టుబడిదారులకు ఆర్థిక వ్యవస్థను అప్పగించడం వలన ప్రపంచంలోనే కాకుండా మనదేశంలో కూడా సమ్మిళిత వృద్ధిలేకుండాపోతున్నది. మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశాన్ని వర్ణించుకుంటూ జిడిపి పెరిగితే చాలు అనుకుంటే అది అందరికీ అందదని పేదలు పెరుగుతున్న జిడిపిలో పాలు పంచుకోలేరని పాఠశాల పిల్లోడుకూడా చెప్పగలడు. 1990లో మనదేశ జిడిపిలో ఒకే ఒక్క శాతం వాటాకలిగిన బిలియనీర్ల సంపద నేడు 39 శాతంగా ఉన్నదంటే పెరిగిన జిడిపి ఎవరి అస్తగతమవుతున్నదో తెలుస్తున్నది. ●

## భారత్ తయారీ సిరప్ తాగి
# 18 మంది చిన్నారుల మృతి!
### మొన్న గాంబియా, ఇప్పుడు ఉజ్బెకిస్థాన్



**ఉజ్బెకిస్థాన్, డిసెంబరు 29:** భారత తయారీ సిరప్‌ను తాగి గాంబియాలో 70 మంది చిన్నారులు మృతి చెందిన ఘటన మరువకముందు అలాంటి ఘటనే ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌లో జరిగింది. నోయిడాలోని మారియన్ బయోటెక్ తయారు చేసిన 'డాక్-1 మ్యాక్స' సిరప్‌ను తాగి 18 మంది చిన్నారులు మరణించినట్లు ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆరోపించింది. సిరప్‌ను ప్రిస్క్రిప్షన్ లేకుండా బాధిత చిన్నారులకు ఎక్కువ మోతాదులో ఇవ్వడం వల్ల మరణాలు సంభవించినట్లు తేలిందని పేర్కొంది. సిరప్‌లో కలుషిత ఇథిలీన్ గ్లైకాల్ ఉన్నట్లు లేబరేటరీ పరీక్షల్లో వెల్లడైందని పేర్కొంది. సిరప్‌లోని కొన్ని నిర్దిష్ట బ్యాచ్‌లో ఇథిలీన్ గ్లైకాల్ ఉనికి బయటపడినట్లు లేబరేటరీ ప్రాథమిక పరీక్షల్లో వెల్లడైంది. సిరప్ విషపూరితమైందని దానిని అధిక మోతాదులో తీసుకోవడం వల్ల వాంతులు, స్పృహ కోల్పోవడం, హృదయ సంబంధ సమస్యలు, మూత్రపిండాల వైఫల్యం ఏర్పడొచ్చని లేబరేటరీ అధ్యయనం పేర్కొంది. గాంబియాలో ఈ యేడాది 70 మంది చిన్నారుల మృతికి కారణమైన నాలుగు సిరప్‌లలో కలుషిత ఇథిలీన్ గ్లైకాల్, డై ఇథిలీన్ గ్లైకాల్‌ను కనుగొన్నారు. చిన్నారుల మరణాలపై విచారణ జరుగుతున్నట్లు ఉజ్బెకిస్థాన్ పేర్కొంది. కాగా ఈ మరణాలపై సిరప్‌ను తయారుచేసిన మారియన్ బయోటెక్ కానీ, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కానీ ఇప్పటి వరకు స్పందించలేదు. డాక్-1 మ్యాక్స్‌లో పారాసెటమాల్ కూడా ఒకటిగా ఉండడంతో స్థానిక ఫార్మసీల సిఫార్సులపై చిన్నారుల తల్లిదండ్రులు దీనిని జలుబు మందుగా తప్పుగా అర్థం చేసుకుని ఉపయోగించినట్లు ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. మరణాలకు అదే కారణమై ఉంటుందని పేర్కొంది. బాధిత చిన్నారులు ఆసుపత్రిలో చేరడానికి ముందు రెండు నుంచి 7 రోజుల పాటు రోజుకు మూడు, నాలుగు సార్లు 2.5 నుంచి 5 ఎంఎల్ డోసు వేసుకున్నట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా తీసుకోవాల్సిన డోసుకు ఇది మించిపోయిందన్నారు.

యేడాదిలోపు చిన్నారులకు 100 నుంచి 125 మిల్లీగ్రాములు, ఒకటి నుంచి మూడేళ్లలోపు పిల్లలకు 200 మిల్లీగ్రాములు, 3 నుంచి 5యేళ్లలోపు చిన్నారులకు 250 మిల్లీ గ్రాములు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

అంతేకాకుండా దీనిని 38 నుంచి 38.5 డిగ్రీల శరీర ఉష్ణోగ్రత వద్దే తీసుకోవాలని, సాధారణ శరీర ఉష్ణోగ్రత వద్ద తీసుకోకూడదని వివరించారు.

# బెంగాల్‌లో రూ.7800 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ నేడు శంకుస్థాపన
## కోల్‌కతాలోనే జాతీయ గంగామండలి సమీక్ష



**కోల్‌కత్తా, డిసెంబరు 29:** పశ్చిమబెంగాల్‌లో ప్రధానమంత్రి మోడీ సుమారు 7800 కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులను ప్రారంబించనున్నారు. అలాగే మరో కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌నుసైదం ప్రారంబించనున్నారు. అంతేకాకుండా కోల్‌కత్తాలో జరిగే జాతీయ గంగా మండలి రెండో సమావేశానికి అధ్యక్షత వహించి సమీక్షిస్తారని ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. హౌరానుంచి న్యూజల్పాయిగురికి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ఖు మోడీ ఈసందర్భంగాప్రారంబిస్తారు. ఇతర కొత్తప్రాజెక్టుల పరంగా చూస్తే మురుగుజలాల శుద్ధి బహుళ ప్రాజెక్టుకు శంకుస్థాపనతోపాటు 2550 కోట్ల విలువైన మౌలికవనరుల ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. జోకా తరతలా కోల్‌కత్తా మెట్రోలైన్ పర్పుల్‌లేన్‌ను ప్రార:బిస్తారు. కొత్త జల్పాయిగురి రైల్వేస్టేషన్ ఆధునీకరణ నిర్మాణపనులు, మరి కొన్ని రైల్వే ప్రాజెక్టులకుప్రధానిమోడీ శంకుస్థాపనలుచేస్తారని పిఎంఒ వెల్లడించింది. జలవనరులు,పారిశుద్య జాతీయ సంస్థకు బిజెపి సిద్ధాంతకర్తల్లో ఒకరైన శ్యామా ప్రసాద్‌మూకర్జీపేరును కూడా ఈసందర్భంగా నామకరణంచేస్తారు. సమాఖ్య తత్వంలో మరొక కొత్తతరానికి నాందిపలుకుతూ కోల్‌కత్తాలో ఎన్‌జిసి సమావేశంలోకూడా పాల్గొంటారని అనేక కేంద్ర మంత్రులు, ఉత్తరాఖండ్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమెబెంగాల్‌కు చెందిన ముఖ్యమంత్రులు కూడా ఈసమావేశంలో పాల్గొన్నారు.

గంగానదిలో పెరుగుతున్న కాలుష్యం నివారణకు ఈ జాతీయ మండలి కసరత్తులు చేస్తుంది.

## కర్ణాటక జైళ్లలో 3 రెట్లు పెరిగిన ఖైదీల వేతనాలు

**బెంగళూరు, డిసెంబరు29:** జైలులో వివిధ పనులు చేసే ఖైదీలకు చెల్లించే వేతనాలను కర్ణాటక ప్రభుత్వం మరోసారి పెంచింది. ఈ మేరకు రాష్ట్రహోంశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 54 జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల సంఖ్య 3,565. వీరందరికి ఏటా చెల్లిస్తున్న వేతనాల మొత్తం రూ.58,28,34, 720. ఇప్పుడు ఈ మొత్తాన్ని మూడు రెట్లు పెంచడంతో దేశంలోని మిగతా జైళ్లతో పోలిస్తే కర్ణాటక జైళ్లలోని ఖైదీలు అత్యధిక వేతనం పొందుతున్నారు. వివిధ నేరాల చేసి జైలుకు వచ్చిన ఖైదీలు వాళ్లు చేసే పనులకు రోజుకు రూ.524 అందుకుంటారు. రెండో యేడాది రోజుకు రూ.548 చొప్పున నెలకు రూ.14,248 చొప్పున ఖైదీలకు అధికారులు చెల్లిస్తారు. మూడో ఏడాది రోజుకు రూ.615 చొప్పున నెలకు రూ.15,990, నాలుగో యేడాది నుంచి రోజుకు రూ.663 చొప్పున నెలకు రూ.17,238 చెల్లిస్తారు. కాగా, ఖైదీల వేతనాలను పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై నెటిజన్లు ఫన్నీగా స్పందిస్తున్నారు. ఉచిత భోజనం, వసతితో పాటు నెలనెలా వేతనం అందుకోవడం బాగుంటుందని, ఖైదీల పనే బాగుందని కామెంట్లు పెడుతున్నారు.



## విమానంలో కొట్టుకున్న ప్రయాణికులు!
### ఘటనపై దర్యాప్తు చేపట్టిన అధికారులు

**న్యూఢిల్లీ, డిసెంబరు29:** నిబంధనల విషయంలో ప్రయాణికుల మధ్య వాగ్వాదం మొదలైంది. అది కాస్త పరస్పరం భౌతిక దాడులకు దారితీసింది. సిబ్బంది అడ్డుపడినా వినిపించుకోకుండా కొట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి కోల్‌కతా వచ్చిన విమానంలో ఈ ఘటన చోటుచేసుకోగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. డిసెంబరు 26న థాయ్ స్మైల్ ఎయిర్‌వేస్ విమానం బ్యాంకాక్ నుంచి కోల్‌కతాకు బయల్దేరే ముందు ఈ ఘటన జరిగింది. ఇద్దరు ప్రయాణికులు మొదట వాగ్వాదానికి దిగారు. సిబ్బంది అడ్డుకున్నారు. అయినా వారు ఆగలేదు. ఆ తర్వాత మరికొందరు ప్రయాణికులు కలిసి ఓ వ్యక్తిపై దాడి చేశారు. ఈ ఘటనను తోటి వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీనిపై థాయ్ స్మైల్ ఎయిర్‌లైన్స్ తాజాగా స్పందించింది. విమానం టేకాఫ్ అయ్యే సమయంలో ప్రయాణికులందరూ తమ సీట్లను నిటారుగా సరిచేసుకోవాలని సిబ్బంది సూచిస్తారు. అది ప్రామాణిక భద్రతా ప్రక్రియ. అయితే ఆ విమానంలో ఓ ప్రయాణికుడు అందుకు అంగీకరించలేదు. తనకు నడుమునొప్పి ఉందంటూ సీటును ముందుకు సరిచేసుకోలేదు. అలా చేయకపోగా ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో సమస్యలు వస్తాయని సిబ్బంది ఆయనకు వివరించే ప్రయత్నం చేశారు. అయినా అతడు వినిపించుకోలేదు. ఈ క్రమంలో తోటి ప్రయాణికుడొకరు ఆయనతో వాగ్వాదానికి దిగారు. అది కాస్త తీవ్ర ఘర్షణకు దారి తీసింది అని విమానయాన సంస్థ వెల్లడించింది. విమానం కోల్‌కతాలో ల్యాండ్ అయిన తర్వాత ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారా? లేదా? అన్న విషయంపై స్పష్టత లేదు. ఘటనపై భారత పౌర విమానయాన శాఖకు చెందిన భద్రతా పర్యవేక్షణ సంస్థ స్పందించింది. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 267, మృతి ఒక్కరు
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,77,915

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**
**హైదరాబాద్,డిసెంబర్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 267 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,915కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,665 మంది కోలుకోగా 3552మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,698కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,588కి చేరగా,79,88,008మంది వరకు కోలుకున్నారు.1,48,416మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,245కి చేరింది.అందులో 67,55,304మంది కోలుకున్నారు.71,552మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,893కి చేరింది.అందులో 40,30,311మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,388కి చేరింది.అందులో 35,56.279 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు తీవ్రస్థాయిలో పార్కిన్సన్,కేన్సర్

**మాస్కో, డిసెంబరు 29:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు సోకిన కేన్సర్ చికిత్సకోసం పాశ్చాత్యదేశాల చికిత్సను కొనసాగిస్తున్నట్లు న్యూయార్క్‌పోస్టు దినపత్రిక కథనం ప్రచురించింది. రష్యాకు చెందిన చరిత్రకారుడు, రాజకీయ విశ్లేషకుడు వలేరి సోలోవీ మాట్లాడుతూ 70 ఏళ్ల పుతిన్‌ను ఇప్పటికే మందులపైనే జీవింపచేస్తున్నారని కేన్సర్‌వ్యాప్తిని అరికట్టేందుకు పాశ్చాత్యదేశాల చికిత్సను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై ఈ ఏడాది ఫిబ్రవరి 24నుంచి కొనసాగిస్తున్న దాడులపర్వంనుంచి కూడా పుతిన్ ఆరోగ్యంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా పుతిన్ ఆరోగ్యంపై పతాకస్థాయిలో చర్చలుజరిగాయి. పుతిన్‌కు సంబంధించి విడుదలయిన కొన్ని విడియోల్లో పుతిన్ కనిపించిన తీరు, ఆయన ఆరోగ్యస్థితి క్షిణిస్తోన్నదని తెలియజేస్తోంది. విదేశీ చికిత్స లేకుండా పుతిన్ ప్రజాజీవితంలో కొనసాగడం కష్టమేనని రష్యా సమాఖ్యలో అందులోను ప్రజాజీవితంలో చికిత్సతోనే ఇకపై పుతిన్ కొనసాగాల్సి ఉంటుందని సూచించారు. అత్యం ఆధునికి చికిత్సలు తీసుకుంటున్నారని, తరచూ అత్యాధునిక థెరపీలు పుతిన్‌కు అవసరం అవుతున్నట్లు ఈ చరిత్రకారుడు వెల్లడించాడు. ప్రముఖ దేశాల్లో అంతర్జాతీయ ఖ్యాతిపొందిన చికిత్స విధానాలు అమలుచేస్తున్నా భవిష్యత్తు ఆరోగ్యం మెరుగుపడాలని ఆశించడం మాత్రమేనని ఈ సోలోవి తెలిపాడు. విజయవంతంగా చికిత్స అందుతోందని, వైద్యులు కూడా ఆయనకు అత్యంత ఉత్తమమైన చికిత్స ఇస్తున్నారని తెలిపారు. పుతిన్‌కు పార్కిన్‌సన్, కేన్సర్ రెండు వ్యాధులు విజృంభించాయని సోలోవి తెలిపారు. పార్కిన్సన్ తొలినాళ్ల లక్షణాలపై చికిత్సతీసుకుంటున్నారని, పనితీరు మెరుగుపడిందని రష్యా సెక్యూరిటీ అంతర్గత సిబ్బంది కొందరు తెలిపారు.





## క్యాసినో హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం
### 10 మంది సజీవ దహనం

**కాంబోడియా, డిసెంబరు 29:** దక్షిణ ఆసియా దేశం కంబోడియాలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. బుధవారం అర్థరాత్రి జరిగిన ఈ విషాద ఘటనలో 10 మంది సజీవదహనమయ్యారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. పయోపెట్‌లోని గ్రాండ్ డైమెండ్ హోటల్‌లో ఈ ప్రమాదం జరిగింది. అగ్నే కీలక భారీగా ఎగిసిపడ్డాయి. వందల మంది అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నప్పటికీ మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ప్రమాద సమయంలో మొత్తం 400 మంది క్యాసినోలో ఉన్నారు. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే వారంతా భయంతో పరుగులు తీశారు. కొందరైతే అగ్నిమాపక సిబ్బంది కాపాడేందుకు వెళ్తున్నా ప్రాణభయంతో ఐదో అంతస్తు నుంచి కిందకు దూకేశారు. ప్రమాద సమయంలో మొత్తం 400 మంది క్యాసినోలో ఉన్నారు. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే వారంతా భయంతో పరుగులు తీశారు. కొందరైతే అగ్నిమాపక సిబ్బంది కాపాడేందుకు వెళ్తున్నా ప్రాణభయంతో ఐదో అంతస్తు నుంచి కిందకు దూకేశారు. ప్రమాద సమయంలో విదేశీయులు కూడా లోపల ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 360 మంది అత్యవసర సిబ్బంది, 11 ఫైరింజన్లు సహాయక చర్యలు చేపట్టాయి. అయితే అగ్నిప్రమాదానికి గత కారణాలు తెలియరాలేదు. బుధవారం అర్థరాత్రి మంటలు చెలరేగినట్లు తెలిపారు.

## బుద్ధగయ కార్యక్రమానికి దలైలామా
### కలకలం రేపిన చైనా మహిళ అనుమానాస్పద కదలికలు



**పాట్నా, డిసెంబరు29:** టిబెటన్ల ఆధ్యాత్మిక గురువు దలైలామా బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఇక్కడి ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన బుద్ధగయకు చేరుకున్న ఆయన మూడురోజులపాటు కొనసాగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ క్రమంలోనే ఓ చైనా మహిళ అనుమానాస్పద కదలికలు కలకలం రేపాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆమె ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఆమె పేరు సాంగ్ షియావోలాన్ అని పేర్కొన్న పోలీసులు ఆమె స్కెచ్ ఫొటోతో పాటు పాస్‌పోర్టు, వీసా వివరాలను విడుదల చేశారు. అయితే ఎందుకు ఆమె కోసం గాలింపు మొదలుపెట్టారనే విషయంపై స్పష్టత లేనప్పటికీ బౌద్ధ గురువు దలైలామాకు హాని తలపెట్టేందుకు ఆమె పన్నాగం పన్నినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వార్షిక పర్యటనలో భాగంగా బీహార్‌లోని బుద్ధగయ ఆలయానికి దలైలామా డిసెంబరు 22నే చేరుకున్నారు. కొవిడ్ విజృంభణ కారణంగా రెండేళ్ల తర్వాత గయాలో పర్యటిస్తుండటంతో భారీ ఏర్పాట్లు చేశారు. డిసెంబరు 29,30,31 తేదీల్లో ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు దేశ విదేశాల నుంచి దాదాపు 50వేల మంది బౌద్ధ సన్యాసులు వచ్చినట్లు అంచనా. తొలిరోజు కార్యక్రమంలో ప్రసంగించిన దలైలామా మనమంతా మనుషులుగా జన్మించామని తాను ఎక్కడున్నా మానవత్వం కోసం పనిచేస్తూనే ఉంటానని అన్నారు. ఇదిలా ఉంటే కొన్నేళ్లుగా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న దలైలామా చాలా సందర్భాల్లో చైనా నాయకత్వాన్ని విమర్శించిన విషయం తెలిసిందే. భిన్న సంప్రదాయాల ప్రాముఖ్యతను వారు అర్థం చేసుకోలేరన్న ఆయన ముఖ్యంగా అక్కడ హాన్‌వర్గం ఆధిపత్యం, నియంత్రణే ఎక్కువ ఉంటుందని చెప్పారు. అయితే తోటి వ్యక్తిగా తనకు చైనా ప్రజలపై ఎలాంటి వ్యతిరేకత లేదని పేర్కొన్నారు. తాను భారత్‌లోనే ఉంటానని, ఇక్కడే ప్రశాంతంగా ఉందని దలైలామా పలుసార్లు వెల్లడించారు. అందుకే ఆయనపై చైనా గుర్రుగా ఉంది.

## పఠాన్‌చిత్రంలో మార్పులు చేయాలని సూచించాం

**ముంబయి, డిసెంబరు 29:** బాలీవుడ్ బాద్‌షా షారుక్‌ఖాన్, దీపికా పదుకోనే కలిసి నటించిన పఠాన్ చిత్రంలో కొన్ని మార్పులు చేయాలని కేంద్ర ఫిలిం సెన్సార్‌బోర్డు సూచించింది. అంతేకాకుండా తాముసూచించిన మార్పులనుచేసిన తర్వాత తాజా వెర్షన్‌ను తమకు నివేదించాలని సిబిఎఫ్‌సి ఛైర్మన్‌ప్రసూన్‌జోషి వెల్లడించారు. ఈ చిత్రం ఇటీవలే సిబిఎఫ్‌సి పరిశీలన కమిటీముందుకువచ్చింది. ధృవీకరణపత్రం జారీచేసేముందు కొన్ని మార్పులుచేయాల్సిందేనని, సెన్సార్‌బోర్డు మార్గదర్శకాలకు అనుగుణంగా చిత్రం విడుదల కావాలని బోర్డు సూచించింది. సిదార్థ్ అనంద్ ఆధ్వర్యంలో నిర్మితమయిన పఠాన్ చిత్రంలో సహనటులుగా జాన్‌అబ్రహాం కూడా ఉన్నారు. ఈ చిత్రాన్ని వచ్చేనెలలో విడుదల చేసేందుకు నిర్ణయించినట్లు నిర్మాతలు తెలిపారు. హిందీ, తమిళ్, తెలుగుభాషల్లో ఈచిత్రం విడుదలవుతోంది. చిత్రంలోని పాటల్లో ఒకటయిన బేషరమ్‌రంగ్ తీవ్రస్థాయి వివాదానికి దారితీసింది. కాషాయంరంగులో ఉన్న బికిని దీపికా పదుకోణె ధరించడాన్ని కూడా కొందరునేతలు తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈసందర్భంగా ఛైర్మన్ జోషి మాట్లాడుతూ సిబిఎఫ్‌సి మార్గదర్శకాలకు అనుగుణంగానేచిత్రం పరిశీలన జరిగిందని, పాటలు, మొత్తం చిత్రంలో కొన్ని మార్పులుచేయాలని రివైజ్‌చేసిన ప్రింట్‌ఖుకూడా మళ్లీ చూపించాలని థియేటర్లలో విడుదలకుముందే ఈమార్పులుజరగాలని కూడా ఆదేశించినట్లు తెలిపారు. సృజనాత్మక ఒరవడి, ప్రేక్షకుల్లో సున్నితభావాలు చెడిపోకుండే ఉండేందుకు సిబిఎఫ్‌సి నిరంతరం పనిచేస్తుందని, అన్నివర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండేందుకు వీలుగా చిత్రం ఉండాలని సూచించామన్నారు. మన సంస్కృతి నమ్మకాలు అత్యంత గొప్పవని వాటిని ఎవ్వరూ కాదనలేదరని అన్నారు. ఈనెల 12వ తేదీ బేషరమ్‌రంగ్ ఫిలింట్రాక్‌ను విడుదలచేసారు. టాక్‌ఆఫ్‌దిటౌన్‌గా మారిపోయింది. అయితే ఈపాటను అనేకమంది అభ్యంతరం వ్యక్తంచేసారు. కాషాయరంగు, హరితరంగుల్లో దుస్తులుధరించడంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇండోర్‌లో కొందరు కార్యకర్తలు దీపికా, షారూక్‌ఖాన్ దిష్టిబొమ్మలను కూడా దగ్ధంచేసారు. మధ్యప్రదేశ్ మంత్ర ఇనరోత్తమ్ మిశ్రా ఈ పాటలో కాషాయం దుస్తులు వినియోగంపై అభ్యంతరం వ్యక్తంచేసారు. కొన్ని దృశ్యాలు మరింత అభ్యంతరకరమని వాటిని తొలగించకపోతే చిత్రాన్ని విడుదల చేయనీయమని స్పష్టంచేసారు. పఠాన్ చిత్రం ఒక చెడు సాంప్రదాయాన్ని సూచిస్తూ నిర్మించినట్లు తెలుస్తోందని ఆయన విమర్శించారు. ఇదిలా ఉంటే యష్‌రాజ్ ఫిలిమ్స్ ఇటీవలే రెండోపాట ఝూమే జో పఠాన్ పాటను విడుదల చేసింది. ఫాన్స్‌ను ఈ పాటసైతం విపరీతంగా ఆకట్టుకుంది.

**సెన్సారుబోర్డు ఛైర్మన్ ప్రసూన్‌జోషి**

## కరోనా కేసులపై అవన్నీ తప్పుడు నివేదికలే: చైనా

**బీజింగ్, డిసెంబరు 29:** కరోనా వైరస్ కొత్త కేసులతో చైనా విలవిల్లాడుతోంది. కొవిడ్ బాధితుల ప్రాణాలు కాపాడేందుకు ఆక్సిజన్‌కు డిమాండ్ ఏర్పడిందని, శ్మశాన వాటికలు రగులుతూనే ఉన్నాయంటూ కథనాలు వెలువడుతున్నాయి. అయితే ఈ వార్తలను చైనా తోసిపుచ్చింది. ఇవన్నీ వక్రీకరించిన కథనాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. కరోనా ప్రారంభమైన నాటి నుంచి ప్రజల ప్రాణాలను కాపాడేందుకే తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందని వెల్లడించింది.' ప్రజల ప్రాణాలు కాపాడేందుకు అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాం. దశలవారీగా వైరస్ విజృంభిస్తోంది. దానిని ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. సమయానుకూలంగా శాస్త్రీయ పద్ధతులను చైనా అనుసరిస్తోంది' అని విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. కరోనా కేసుల సునామీతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నప్పటికీ, జీరో కొవిడ్ విధానం నుంచి చైనా క్రమంగా దూరంగా జరుగుతోంది. విదేశాల నుంచి చైనాకు వచ్చే ప్రయాణికులకు వచ్చే నెల 8వ తేదీ నుంచి క్వారంటైన్ నిబంధనను ఎత్తివేస్తున్నట్లు చైనా ప్రకటించిది. కొవిడ్ స్థాయిని క్లాస్‌ ఎ' ఇన్‌ఫెక్షన్ల నుంచి క్లాస్ బి' కి తగ్గిస్తున్నట్లు చైనా జాతీయ హెల్త్ కమిషన్ ప్రకటించింది. తద్వారా కొవిడ్ రోగులు, వారితో సన్నిహితంగా మెలిగిన వారికి తప్పనిసరి క్వారంటైన్ సహా కేసులు నమోదయ్యే ప్రాంతాల్లో లాక్‌డౌన్ అవసరం లేకుండా పోయింది. చైనాలో 40 రకాల ఇన్ఫెక్షన్లను ఎ,బి,సి కేటగిరిల్లో వర్గీకరించారు.

## 67 లక్షలకు చేరుకుంటున్న వైరస్ మృతులు
### 66.36 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు

**జెనీవా, డిసెంబరు 29:** ప్రపంచదేశాల్లోకరోనా మళ్లీ తన ఉధృతిని పెంచుకుంటూ పోతోంది. గురువారం నాటికి మొత్తం 66.36 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.92 లక్షలమంది చనిపోయారు. మరో 39,695 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.12 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.27 కోట్లమందికికరోనాసోకి 19.79 లక్షలమందిచనిపోయారు. మరో 7564మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 23.67 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.45లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.12 కోట్లమందికి కరోనాసోకి 15.78 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.19 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.65 కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా 15.11 లక్షలమందిచనిపోయారు. మరో 11,323 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.33కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.17 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.41 లక్షలమందిచనిపోయారు. మరో 10,341 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.63 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,339 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4.44 లక్షలమంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.36 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 23,298 మంది చనిపోయారు. రికవరీలు 1.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,26,847 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో మృత్యువుతోపోరాడుతున్నారు.

## 54 రష్యా క్షిపణులను కూల్చివేశాం:ఉక్రెయిన్ ఆర్మీ



**క్వీవ్, డిసెంబరు 29:** ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న క్షిపణుల దండయాత్రలో ఉక్రెయిన్ రక్షణరంగ సామర్థ్యం మెరుగుపరుచుకుంది. రష్యా ప్రయోగించిన 69 క్షిపణుల్లో 54 క్షిపణులను కూల్చివేసామని ఉక్రెయిన్ ఆర్మీ ప్రకటించింది. ప్రాథమిక సమాచారంమేరకు 69 క్షిపణులు మొత్తంగా రష్యా ప్రయోగించిందని, వీటిలో 54 క్షిపణులను విజయవంతంగా కూల్చేశామని ఉక్రెయిన్ కమాండర్ ఇన్‌ఛీఫ్‌జనరల్ వలయేరి జలుఝ్ని పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌పై సుమారుగా 120వరకూ క్షిపణులను ప్రయోగించింద,ఇ అయినా ఉక్రెయిన్ సైన్యం ధీరోదాత్తంగా వాటిని కూల్చివేస్తోందని ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయ సిబ్బంది మైఖాలో పోడోల్యాక్ తెలిపారు.రాజధాని క్వీవ్‌నగరం స్వాధీనంకోసం రష్యా అధ్యక్షుడు తన సేనలను విరామంలేకుండా దాడులకు పంపిస్తున్నారు. గడచిన ఫిబ్రవనుంచి సుమారు ఏడాదికాలంగా ఉక్రెయిన్‌పై రష్యా ఎడతెగని దాడులుచేస్తున్నా ఇప్పటికీ ఉక్రెయిన్ తన స్వయంప్రతిపత్తి, సార్వభౌమత్వంకోసం ఎడతెగని పోరు సలుపుతోంది. ఈపోరులో ఉక్రెయిన్‌కు బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, ఇతర యూరోపియన్‌దేశాలు ఆయుధ, సైనిక, నిధులసాయం విరివిగా అందిస్తుండటంతో ఎప్పటికప్పుడు ఉక్రెయిన్ తన యుద్ధతంత్రాలను మార్చుకుంటూ రష్యాసేనలను ముప్పుతిప్పలు

## పశ్చిమబెంగాల్ కేబినెట్ మంత్రి ఆకస్మిక మృతి
### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



**కోల్‌కతా, డిసెంబరు 29:** పశ్చిమబెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత, కేబినెట్ మంత్రి సుబ్రతా సాహా కన్నుమూశారు. ముర్షిదాబాద్ మెడికల్ కళాశాలలో గురువారం ఉదయం ఆయన మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ముందు రాత్రి ఆకస్మికంగా అనారోగ్యానికి గురైన మంత్రిని ఆసుపత్రికి తరలించగా కొన్ని గంటల్లోనే ప్రాణాలు కోల్పోయారు. కేబినెట్ మంత్రి సుబ్రతా సాహా మృతి ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తీరని లోటుగా పార్టీ వర్గాలు తెలిపాయి. సుబ్రతా సాహా ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వశాఖ సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. ముర్షిదాబాద్‌లోని సగర్దిఘి నియోజవర్గ ఎమ్మెల్యేగా వరుసగా మూడు సార్లు గెలుపొందారు. 69 ఏళ్ల సాహాకు ఇటీవలే పిత్తాశయ ఆపరేషన్ జరిగింది. అనారోగ్యం నుంచి కోలుకుని సొంత జిల్లాకు తిరిగి వచ్చారు. కానీ రాత్రి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో హుటాహుటిన బెర్హంపోర్‌లోని ముర్షిదాబాద్ మెడికల్ కాలేజీలో చేర్పించారు. గురువారం ఉదయం మరణించారు. మంత్రి సుబ్రతా సాహా ఆకస్మిక మరణంపై దిగ్భ్రాంతి వ్యకం చేశారు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. సుబ్రతాబాబుతో దీర్ఘకాలంగా మంచి మంచి సంబంధాలు ఉన్నాయి. ఆయన రాజకీయ, సామాజిక సేవలు గుర్తుండిపోతాయి. సుబ్రతాసాహా మృతితో రాజకీయ ప్రపంచంలో లోటు ఏర్పడింది. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని సామాజిక మాధ్యమాల్లో రాసుకొచ్చారు దీదీ. ముర్షిదాబాద్ జిల్లా నుంచి 2011లో టిఎంసి తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా నిలిచారు సుబ్రతా సాహా. సగర్దిఘి నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. తొలిసారి కాంగ్రెస్ తరఫున గెలిచారు. ఆ తర్వాత టిఎంసిలో చేరారు.

# వైద్య రంగంలో తెలంగాణ అగ్రగామి



- బెల్లంపల్లిలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం
- రామగుండం మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్లు
- వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

**బెల్లంపల్లి, ప్రభాతవార్త :** బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు హాజరై, అభివృద్ధి పనులను ప్రారంభించారు. బెల్లంపల్లి ఎఎంసి మైదానంలో స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. వైద్య రంగంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో రావడం వల్ల, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం వల్లనే అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కావాల్సిన సిబ్బందిని నియమిస్తామని అన్నారు. బెల్లంపల్లికి తల మానికమైన సింగరేణి కార్మికుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. అనేక కంపెనీలను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని అన్నారు. అంతేకాకుండా నాలుగు బొగ్గు బ్లాకులను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. 102 యేండ్ల చరిత్ర ఉన్న సింగరేణి దేశంలోనే ఘన చరిత్ర ఉందని, సింగరేణి బ్రతకాలి అంటే బీజేపీ పోవాలని బీజేపీ హఠావో.. సింగరేణి బచావో.. అనే నినాదంతో ముందుకు సాగాలని అన్నారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, బెల్లంపల్లి నియోజకవర్గంలో సీసీ రోడ్ల కోసం రూ.10 కోట్లను మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇబ్బంది చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దానికోసం ఇప్పటికే రాష్ట్రానికి రావాల్సిన రూ.30 వేల కోట్లను నిలిపివేసిందని, కేంద్రంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్, మంచిర్యాల జిల్లా జడ్పి చైర్మెన్ నల్లాల భాగ్యలక్ష్మి-ఓదెలు, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరీ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు లబ్ధిదారులకు 8 కోట్ల డ్వాక్రా రుణాలు, రైతుభీమా చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో నూతన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ వెనుక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రత్యేక ప్రేమ, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నిరంతర శ్రమ ఉందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకే కాకుండా మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల పేద ప్రజలకు వైద్యపరంగా ఇబ్బందులు పూర్తిగా దూరమవుతాయని తెలిపారు. అదేవిధంగా బెల్లంపల్లి నియోజకవర్గ సమస్యలు పూర్తి అవగాహన ఉండి ఆ సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం శ్రమించే ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఇతర సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా తాము పూర్తిగా సహాయసహకారాలు అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రవీణ్, నియోజకవర్గ ఎంపీలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మెన్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ రైతులు, మహిళలు, ప్రజలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గురువారం హైదరాబాద్‌లో హరినాథ్‌రావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్

## మంత్రి కెటిఆర్ మామ పాకాల హరినాథ్‌రావు కన్నుమూత

### ముఖ్యమంత్రి కెసిఆర్ నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మామ పాకాల హరినాథ్‌రావు (72) కన్నుమూశారు. అనారోగ్యంతో ఆయన ఈ నెల 27న గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేరారు. గత రెండు రోజులుగా చికిత్స పొందుతున్న గురువారం ఆయన మధ్యాహ్నం కన్నుమూశారు. అక్యూట్ కరోనరీ సిండ్రోమ్ కార్డియోజెనిక్ షాక్, అనాక్సిక్ బ్రెయిన్ ఇంజ్యూరీతో హరినాథరావు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. విషయం తెలుసుకున్న మంత్రి కెటిఆర్, ఆయన భార్య శైలిమ, ఇతర కుటుంబసభ్యులు హుటాహుటిన ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. అనంతరం హరినాథ్‌రావు పార్థివదేహాన్ని రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో ఉన్న ఆయన నివాసానికి తరలించారు. హరినాథ్ రావు పార్థివ దేహానికి ముఖ్యమంత్రి కెసిఆర్ నివాళులర్పించారు. తండ్రిని పోగొట్టుకున్న దుఃఖంతో ఉన్న తన కోడలు శైలిమను ఓదార్చారు. వారి కుటుంబసభ్యులకు సిఎం కెసిఆర్ దంపతులు ధైర్యం చెప్పారు. హరినాథరావు ఆత్మకు శాంతి కలగాలని భగవం తుడ్ని ప్రార్థించారు. సిఎంతోపాటు ఎమ్మెల్సీ కవిత, ఎంపీ సంతోష్‌కుమార్, మంత్రులు మహమూద్ అలీ, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమెల్యేలు పెద్దిరెడ్డి సుదర్శన్, సుధీర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్కసుమన్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు హరినాథరావు భౌతిక కాయానికి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటించారు. తర్వాత హరినాథ్ పార్థివదేహానికి అంత్యక్రియలు జరిగాయి.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఆరు పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,330 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6587 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,57,774 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,150మంది కోలుకోగా (99.50శాతం)గురువారం ఎనిమిది మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 69కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఆరుగురికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# జనవరి 3, 4 తేదీల్లో ఒయు పూర్వవిద్యార్థుల గ్లోబల్ మీట్

- సమ్మేళనం జరగడం ఇదే తొలిసారి
- ఒయు ఫౌండేషన్ ఏర్పాటు

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం తన ఒడిలో చదువుకున్న పూర్వ విద్యార్థులతో గ్లోబల్ అలుమ్నీ మీట్‌కు సిద్ధం అయింది. ఓయూ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఓయూలో చదువకుని విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులతో జనవరి 3, 4 తేదీల్లో గ్లోబల్ అలుమ్నీ మీట్-2023ని ఏర్పాటు చేస్తున్నట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డి రవీందర్ యాదవ్ తెలిపారు. రెండు రోజుల పాటు ఈ అలుమ్నీ మీట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, సీఎబీ డైరక్టర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌తోపాటు ప్రొఫెసర్ స్టీవెన్సన్‌తో కలిసి గురువారం మీడియాకు తెలిపారు.

ఓయూ సమగ్ర అభివృద్ధి, బ్యాండింగ్ విషయంలో పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేసే దిశగా సెక్షన్-8 కంపెనీ కింద ఇప్పటికే ఉస్మానియా ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఓయూ వీసీ రవీందర్ తెలిపారు. సీఎస్ఆర్, అలుమ్నీ, బ్రాండింగ్ కోసం సీఏబీ డైరక్టరేట్‌ను రూపకల్పన చేశామన్నారు. ప్రస్తుతం ఈ గ్లోబల్ అలుమ్నీ సీఏబీ పర్యవేక్షణలోనే జరుగుతుందని తెలిపారు.

కనెక్ట్ టు రీకనెక్ట్ పేరుతో పూర్వ విద్యార్థులందరినీ ఉస్మానియన్లుగా ఒకే వేదిక ద్వారా కలిపే ప్రయత్నంలో ఇప్పటికే 1000 మంది పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇంకా ఎక్కువ మొత్తంలో పూర్వవిద్యార్థులు హాజరయ్యేందుకు స్పాట్ రిజిస్ట్రేషన్‌కు కూడా ఏర్పాట్లు చేశామన్నారు. జనవరి 3, 4 తేదిల్లో యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో గ్లోబల్ అలుమ్నీ మీట్-2023ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

విభాగాల వారీగా అలుమ్నీ సమావేశాలు జరుగుతున్నప్పటికీ.. ఉస్మానియా యూనివర్సిటీ మొత్తానికి సంబంధించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరగడం ఇదే తొలిసారి అన్నారు. ఉస్మానియా ఫౌండేషన్ ద్వారా విశిష్ట పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఉప కులపతులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కీలక భూమిక పోషిస్తున్న ఉస్మానియా పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు 16 కమిటీలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఓయూ అభివృద్ధి, ఇతర అంశాలపై అలుమ్నీ విద్యార్థులతో ప్యానల్ డిస్కషన్స్ నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా పర్యటనలో భాగంగా విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల కమిటీలు చేసిన సూచనల మేరకు ఉస్మానియా ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్టు వీసీ రవీందర్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల నుంచి తిరిగి తాము చదువుకున్న విద్యాలయానికి తమ వంతు సహకారం తీసుకునేందుకు నిబంధనలు ఇబ్బందిగా ఉండేవని.. విదేశాల నుంచి విరాళాలు స్వీకరించడంలో ఉన్న అడ్డంకులను ఉస్మానియా ఫౌండేషన్ ఏర్పాటు ద్వారా అధిగమించనున్నట్టు వీసీ చెప్పారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో రీసెర్చ్ అవార్డులు, ప్రసంగాలు, మౌలిక వసతుల కల్పనకు వారి పేర్ల మీద చేసేలా ఏర్పాటు చేసినట్టు వీసీ తెలిపారు. బోధనా అభ్యాస వనరులను బలోపేతం చేయడం.. విద్యార్థులకు సౌకర్యాలను మెరుగుపరచటం, గ్రీన్ క్యాంపస్ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, క్యాంపస్ సుందరీకరణ సహా పలు ప్రతిపాదిత ప్రాజెక్టుల్లో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యాన్ని తీసుకుంటామని ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ మీడియాకు తెలిపారు.

## ‘రైతు బంధు’ రెండోరోజు రూ.1,218 కోట్లు జమ

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రైతు బంధు కింద తెలంగాణలో రెండో రోజు 1,218.38 కోట్లన రూపాయలను పంపిణీ చేశారు. ఈ మేరకు దీనికి సంబంధించి వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి ఒక ప్రకటనలో గురువారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా 15.96 లక్షల మంది రైతులకు చెందిన 24,36,775 ఎకరాలకు గాను ఈ మొత్తానిన విడుదల చేశామన్నారు. వ్యవసాయాభివృద్ధి కోసమే రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. వ్యవసాయ అనుకూల విధానాలతో రైతుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో రైతు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని స్పష్టం చేశారు.

రక్షణ భూముల కేటాయింపుల వ్యవహారం..

## రక్షణ కార్యదర్శి గిరిధర్‌తో సిఎస్ సోమేశ్‌కుమార్ భేటీ



**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రక్షణ భూములకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి గిరిధన్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ కోరారు. గురువారం సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ న్యూ ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి సమావేశం అయ్యారు. రక్షణ భూము లకు సంబంధించిన దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రధానంగా కేంద్రరక్షణ కార్యదర్శితో చర్చించారు. ఏఓసి రోడ్ల మూసివేతకు బదులుగా ఏఓసి పరిధిలో ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణానికి రక్షణ శాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని సిఎస్ కోరారు. మెహదిపట్నంలో స్కైవాక్ నిర్మాణానికి కూడా అనుమతి ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, లింక్ రోడ్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ కోసం కావాల్సిన రక్షణ శాఖ భూములు కేటాయింపుపై కేంద్ర రక్షణ కార్యదర్శి దృష్టికి సిఎస్ తీసుకుని వెళ్లారు. అనంతరం, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్ కె సింగ్‌తో సమావేశమై జాతీయ ఉపాధి హామి పథకం కింద చెల్లింపు సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సోమేశ్‌కుమార్ చర్చించారు. రాష్ట్రంలో వరి అత్యంత ప్రధానమైన పంట అని, వరికోతల అనంతరం, రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతులకు మేలు చేసేందుకుకై రైతు కల్లాలకు ప్రభుత్వం నిర్మించిందని కేంద్ర కార్యదర్శికి సిఎస్ వివరించారు.

## ఆక్రమించిన అడవులను పట్టాలు చేయొద్దు

### వాటి ఫలసాయంపై గిరిజనులకు హక్కులు కల్పించాలి

### సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అటవీ భూములను 2005 తర్వాత ఆక్రమించిన వాటికి పట్టాలు చేయవద్దని, అందులో వృక్ష జాతులను పెంచి తద్వారా వచ్చే ఫలసాయంపై సంబంధిత గిరిజనులకు పూర్తి హక్కులు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్ కోరింది. ఈ మేరకు ఫోరం కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి గురు వారం సీఎంకు ఒక లేఖ రాశారు. 1940 దశకంలో సుమారు 50 వేల ఎకరాల రక్షిత అడవులను గిరిజనులకు పట్టాలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. 1964 వరకూ అటవీ భూములను ఆక్రమించిన వారందరికీ అప్పటి ప్రభుత్వం మళ్లీ పట్టాలు ఇచ్చిందని, ఈ విధంగా సుమారు 2.5 లక్షల అటవీ భూములు పోడు వ్యవసాయం పేరుతో పట్టాలు చేయబడ్డాయని వెల్లడించారు.

అటవీ భూములపై వ్యవసాయం చేస్తున్న గిరిజనులు, సాధారణంగా అడవిలో నివసించే ఇతరుల మేలు కోసం 2006లో పార్లమెంట్‌లో అటవీ హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. దీని ప్రకారం కొన్ని నిబంధనలకు లోబడి 2005 డిసెంబరు 13 నాటికి అటవీ భూమిని కబ్జా చేసి వ్యవసాయం చేస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని నిర్దేశించిందని తెలియచేశారు. దీని ప్రకారం కబ్జాదారుల నుండి దరఖాస్తులు తీసుకుని దాదాపు 3 లక్షల ఎకరాల వరకూ అటవీ భూములకు పట్టాలు చేశారన్నారు. అలాగే గిరిజనులకు సహాయపడే ఉద్దేశ్యంతో చట్టాన్ని త్వరిత గతిన అమలు చేసిన కొన్ని రాష్ట్రాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒకటని చెప్పారు. 2019లో సుప్రీంకోర్టు 2005 తర్వాత అటవీ భూములను ఆక్రమించిన వారని వెళ్లగొట్టాలని తీర్పు ఇచ్చినా, కొన్ని అభ్యంతరాల వల్ల దానిపై స్టే ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కాగా అటవీ భూముల ఆక్రమణ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని తెలిపారు. గణాంకాల ప్రకారం 2005 తరువాత ముఖ్యంగా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో కొత్తగా పోడు వ్యవసాయం జరుగుతోందని చెప్పారు. ఇప్పుడు కనుక వీటికి పట్టాలు చేసినా భవిష్యత్‌లో తెలంగాణలో పెద్ద ఎత్తున ఆక్రమింపబడి ఇక అడవులు ఏమీ మిగలకపోవచ్చని ఆయన వెల్లడించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కొన్ని రాజకీయ పార్టీలు పోడు భూముల పట్టాలు చేయాలని అంటున్నాయన్నారు. ఇలా అడవులు నరుకుతూ పోతే మానవాళి మనుగడకే ప్రమాదమని, పర్యావరణానికి హాని కలుగుతుందని దీన్ని ఎన్నికల సమస్యగా తీసుకు రావద్దని అటువంటి పార్టీలు, పోడు భూముల వాదులకు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణకు సిఎం కెసిఆర్ సమాధానం చెప్పి తీరాలి: బిజెపి నాయకురాలు విజయశాంతి

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ఏపిలో మిగితా దేశంలోనూ అనవసర ప్రయత్నం అవుతుందనేది అందరికన్న కెసిఆర్ ఎక్కువ తెలుసునని బిజెపి నేత విజయశాంతి అన్నారు. సోషల్ మీడియా వేదిక స్పందించారు. ఈ బిఆర్ఎస్ ప్రయోగంతో తెలంగాణ ప్రాంతేతర పార్టీలకు తెలంగాణ రాజకీయ ప్రయోజనాల సానుకూలతను కెసిఆర్ ఎందుకు సృష్టిస్తున్నారనే ప్రశ్నకు ఇన్న దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి ఆయన సమాధానం చెప్పి తీరాలన్నారు. పక్కా రాష్ట్రాలలో స్వార్థంతో కెసిఆర్ చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ వ్యవహారాల వల్ల తెలంగాణ వేరే రాష్ట్ర పార్టీలపై మాట్లాడలేని పరిస్థితిని ఆయన తెచ్చుకున్నారన్నారు. కానీ తెలంగాణ సమాజం ఆ అవసరం లేదన్నారు. నిజమేంటో తీర్పు ఏంటో మన ప్రజలకు తెలుసునన్నారు. ఎవరెన్ని చేసిన తెలంగాణ రాష్ట్ర సమగ్రత, ఆత్మాభిమానపూరిత తెలంగాణ గౌరవాన్ని ఎప్పటికీ ఈ ప్రజలు కాపాడుకుని తీరుతారనేది సత్యమైన కాల పరీక్షలో నిరూపితమైన ప్రజల మనోభావం, చరిత్ర చెప్పిన వాస్తవం అన్నారు.

# హాష్ ఆయిల్ స్మగ్లర్ల అరెస్టు

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులకు ఇద్దరు హాష్ ఆయిల్ స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మూడు లక్షల రూపాయల విలువ చేసే 45 బాటిళ్ల హాష్ ఆయిల్‌ను, రెండు సెల్‌ఫోన్లను, ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చేశారు. దీనికి సంబంధిం చిన వివరాలను నా ర్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ గుమ్మి చక్రవర్తి గురువారం మీడియాకు వెల్లడించారు.

బోరబండకు చెందిన గంజి వెంకటేష్ (27) జూబ్లీహిల్స్‌లో గల గిగిల్ వాటర్స్ ప బ్‌లో డిజె ప్లేయర్‌గా పనిచేస్తున్నాడు. ఇతని మిత్రుడే లంగర్‌హౌజ్‌కు చెందిన పాల్ స్టీవెన్ (29) మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్‌గా పనిచేస్తున్నాడు. అయితే తాము పనిచేస్తు న్న చోట ఆశించినంతగా సంపాదన లేకపోవడంతో వీరు పక్కదారి పట్టి హాష్ ఆయిల్ స్మగ్లర్లుగా మారారు. తమకు తెలిసిన పాత డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు హాష్ ఆయిల్‌ను కొని దానిని ఎక్కువ ధరకు అమ్మడం చేయసాగారు.

చిన్నపాటి బాటిల్‌లో వుండే హాష్ ఆయిల్‌ను వీరు 40 వేల రూపాయల వరకు అమ్ముతున్నారు. కాగా దీనిపై సమాచారం అందుకున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం మెహదీపట్నం వద్ద నిఘా వుంచి బు ధవారం రాత్రి పట్టుకుంది. ఈ సందర్భంగా ఇద్దరు పట్టుబడగా వీరి వద్ద 45 బాటిళ్ల హాష్ ఆయిల్‌ను, రెండు సెల్‌ఫోన్లను, ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చేశారు. పట్టు బడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఆసిఫ్‌నగర్ పోలీసులకు అప్పగించారు. ఈ దాడుల్లో ఆసిఫ్‌నగర్ పోలీసులు కూడా పాల్గొన్నారు. కాగా వీరి వద్ద నుంచి తరచూ 14 మంది హాష్ ఆయిల్ ఖరీదు చేసేవారని తేలింది. వారి కోసం గాలించసాగారు.

## ఆరోగ్యశ్రీని కోమాలోకి నెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మహానేత వైఎస్సార్ గొప్ప పథకం ఆరోగ్యశ్రీ అని, పేదలకు ఏ రోగమొచ్చినా కార్పోరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మహానేత హయాంలో ఆరోగ్యశ్రీ అంటే ఒక భరోసా అన్నారు. పేదవాడి ఆరోగ్యానికి ఒక సంజీవని, రూపాయి కట్టకుండా కార్పోరేట్ వైద్యం అందించే గొప్ప పథకం అన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది కార్పోరేట్ వైద్యం అందించే ఎన్నో గుండెలకు పునర్జన్మను ప్రసాదించారు. అలాంటి గొప్ప పథకాన్ని కోమాలో పెట్టారన్నారు. 104సేవలను ఇప్పటికే రద్దు చేసిన కెసిఆర్ ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నాడన్నారు. అందుకే ఆసుపత్రులకు నిధులు ఇవ్వకుండా సైలెంట్‌గా ఆరోగ్యశ్రీని చంపే కుట్రను కల్వకుంట్ల కమీషనరావు తెరలేపారన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకుండా పేదవాటి ప్రాణాలకు విలువ లేకుండా చేశారు. అసెంబ్లీ సాక్షిగా మహానేత వైఎస్సా ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్య అద్భుత పథకమన్నారు. తెలంగాణ ప్రభుత్వ బ్రహ్మాండంగా అమలు చేస్తుందని చెప్పి మన ముఖ్యమంత్రి చెప్పేది ఒకటి చేసేది మరోకటని నిరూపించుకున్నారు. కెసిఆర్ మాటలు కోటలు దాటుతున్నాయని చేతలు మాత్రం ఆయన గడి దాటాయన్ అన్నారు రాష్ట్రంలో ఏకార్పోరేట్ ఆసుపత్రి చూసినా ఆరోగ్యశ్రీ కేసులు పట్టడం లేదని సర్కారునిధులు ఇవ్వడం లేదని, డబ్బులుకట్టి చేరాలంటూ సామాన్యుడి ముక్కుపిండి వసూలు చేస్తున్నాయన్నారు. రూ.800కోట్లు ఇవ్వలేరా? బిఆర్ఎస్ పార్టీని దేశం మొత్తం విస్తరించడానికి మీ ఖాతాలో వెయ్యి కోట్లుంటయ్ అన్నారు. పేదోడి ప్రాణానికి సర్కార్ ఖజానాలో నిధులుండవా? అంటూ ప్రశ్నించారు. సర్కార్ నిధులు ఇవ్వడం లేదని ప్రతిసారి కార్పోరేట్ దవాఖానాలు వైద్యం ఆపుతనే ఉండాలా? ప్రతిసారి బడ్జెట్‌లో పెట్టే వందల కోట్ల నిధులు ఏమవుతున్నా యన్నారు. ఈసారి బడ్జెట్‌లో పెట్టిన రూ.1342 కోట్లలో ఇప్పటి వరకు ఎన్ని కోట్లు ఇచ్చారని ప్రశ్నించారు. ధనికర రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి ఆఖరికి వైద్యం అందించలేని స్థితికి తీసుకొచ్చారన్నారు.

ఎమ్మెల్యేలకు ఎర కేసులో కోర్టు తీర్పుతోనైనా

## నిబంధనల మేరకు అధికారులు పనిచేయాలి

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ఎర కేసులో హైకోర్టు పలు కీలకమైన అంశాలను వెల్లడించిందని, కోర్టు తీర్పుతోనైనా నిబంధనలకు అనుగుణంగా అదికారులు పనిచేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షలు నిరంజన్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసులోని ఆధారాలను సిఎం కెసిఆర్ చేతికి ముందే ఎలా చేరాయనే విషయం మిస్టరీ ఉందని హైకోర్టు చెప్పిందన్నారు. కెసిఆర్ వెంటనే రాజీనామా చేసి ఆధారాలు తనకు ఎలా చేరాయో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సిఎం కెసిఆర్ చేతికి ఆదారాలు ఎలా చేరాయి సిట్ తెలుపకపోవడం గమనార్హం. హైకోర్టు సిట్ నియామకం కొట్టి వేస్తూ కేసును సిబిఐ బదిలీ చేసిందన్నారు. కేసులోని కీలక ఆదారాలను ఇతర దర్యాప్తు సంస్థలకు చేరకుండా చేయడంలో పోలీసుల పాత్ర ఉందన్నారు. కేసులో ప్రభుత్వ తప్పిదాల నుంచి తప్పించుకునేందుకు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఎమ్మెల్యే ఎర కేసులో సిఎం కెసిఆర్ తప్పిదానికి బాధ్యత వహిస్తూ వెంటనే రాజనీమా చేయాలన్నారు. కోర్టు తీర్పుతోనైనా నిబంధనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. ఇకమీదట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పార్టీలకు ఎర వేసే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తిప్పి కొడతారన్నారు.

# రోడ్డు విస్తరణలో ఇల్లు పోయింది

### నష్టపరిహారం జాబితాలో పేరు లేదు

### మేమెలా బతకాలి.. లబోదిబోమంటున్న బాధితులు

**గజ్వేల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా నుండి కోటమైసమ్మ వరకు రోడ్డు విస్తరణ పనులను గత మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించగా గురువారం పలు ఇళ్లను మున్సిపల్ అధికారులు కూల్చివేయడం జరిగింది. రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం కింద డబుల్ బెడ్ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పడంతో కొందరు బాధితులు గతంలోనే అధికారులకు సహకరించగా మరికొందరు మాత్రం కోర్టుకు వెళ్ళడంతో గత మూడు సంవత్సరాల నుండి విస్తరణ పనులు నత్తనడకగా సాగాయి. కాగా ఈ రోడ్డు విస్తరణలో పట్టణంలోని నాగుబాయ్‌కి 70 గజాలలో పెంకుటిల్లు ఉండగా 50 గజాలు పోగా 20 గజాలు మిగిలింది. సక్కుబాయ్ అనే మహిళకు 36 గజాలు ఉండగా 16 గజాలు పోగా 20 గజాలు మిగిలింది. కొర్రె శేఖరప్పకు సంబంధించి 138 గజాలు ఉండగా 72 గజాలు పోగా 66 గజాలు మిగిలింది. వీరికి ఎలాంటి ఆస్తులు లేక పోవడంతో ఇల్లు కట్టుకునేందుకు స్థోమత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణలో అన్ని విధాలుగా ఉన్న వారికి సైతం డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించారని, మాకు మాత్రం అధికారులు ఎవరూ సహకరించడంలేదని, మాకు ఎలాంటి ఆధారం లేదన్నారు. అధికారులు మరోసారి విచారణ చేపించి మాకు డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించేలా సహకరించాలని వారు కోరుతున్నారు. బాధితుల ఇళ్ళు కూల్చే సమయంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. మూడు సంవత్సరాలైనా తమకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా ఉన్న ఇళ్ళను కూల్చివేసి తమ కుటుంబాలను రోడ్డుపాలు చేశారన్నారు.

**పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లు కూల్చివేత**

గజ్వేల్ ఇందిరాపార్కు చౌరస్తా నుండి కోటమైసమ్మ వరకు రోడ్డు విస్తరణలో భాగంగా గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ ఎస్.విద్యాధర్, స్థానిక సిఐ వీరప్రసాద్‌లు తమ సిబ్బందితో కలిసి ఇళ్ళను కూల్చివేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు మధ్య ఇళ్ళను కూల్చివేశారు. బాధితులు అందరికి సమన్యాయం జరిగేలా చూస్తామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు. అభివృద్ధిని ఎవరూ అడ్డుకోవద్దని, పట్టణ అభివృద్ధిలో భాగంగానే రోడ్డు విస్తరణ చేపడుతున్నామని, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.



# విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన మంత్రి కొప్పుల

**విశాఖపట్నం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు గురువారం విశాఖ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజ్యశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠ ప్రాంగణంలోని దేవతా మూర్తుల ఆలయాలను దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, సాత్మానందేంద్ర స్వాములను కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

# ఎన్నికల వేళ రాష్ట్ర బడ్జెట్ కసరత్తుకు రెడీ

- 2023-24 వార్షిక ప్రతిపాదనలకు ఏర్పాట్లు
- ఆర్థిక నియంత్రణ తప్పనిసరి
- కేటాయింపులకు లోబడే సవరించిన అంచనాలు
- వాస్తవికతకు దగ్గరగా ఉంచేలా చర్యలు
- వారంలో ఆర్థిక శాఖ మార్గదర్శకాలు విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, మరోవైపు కేంద్రం నుండి తగినంత ఆర్థిక సహకారం లేకపోయిన పరిస్థితుల్లో 2023-24 వార్షిక అంచనా బడ్జెట్ రూపకల్పన ప్రాధాన్యత సంతరించుకోనుంది. అందుకు అనుగుణంగా తెలంగాణ వార్షిక బడ్జెట్ కసరత్తు ప్రక్రియను త్వరలో ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధమైంది. కొత్త బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసే క్రమంలో ఖర్చు తగ్గించుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఇందుకు అనుగుణంగా పలు ఆంక్షలు విధించనుంది. ఆ ప్రతిపాదనలు ఎలా ఉండాలి, ఖర్చు ఎలా తగ్గించుకోవాలి, ఎక్కడెక్క ఎలా కోత పెట్టాలనేది లక్ష్యంగా ముందుకు వెళుతోంది. ప్రధానంగా ఆదాయార్జన శాఖలపై ఈ బడ్జెట్‌లో కేసీఆర్ సర్కార్ ప్రత్యేక ఫోకస్ పెట్టనుంది. ఇందులో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర వార్షిక అంచనా బడ్జెట్ తయారీ కోసం వీటికి సంబంధించి మరో వారం రోజుల్లో మార్గదర్శకాలను ఆర్థిక శాఖ జారీ చేయనుంది.

ప్రస్తుత 2022-23 వార్షిక బడ్జెట్ సవరించిన అంచనాలతో పాటు, కొత్త బడ్జెట్ కోసం శాఖల వారీగా ఆన్‌లైన్‌లో ప్రతిపాదనలు పంపించే దిశగా ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆర్థిక శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం మేనిఫేస్టోలోని పథకాల అమలు వివరాలతో బడ్జెట్ అంచనాల ప్రతిపాదనలను రూపొందించే దిశగా చర్యలు చేపడుతోంది. అందుబాటులో ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టేలా 2023-24 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించేలా ఆర్థిక శాఖ అన్ని శాఖలకు సూచించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న పన్నులు, ధరల ఆధారంగా వచ్చే ఆదాయాన్ని అంచనా వేసి వాటి వివరాలను సమర్పించాలని కోరనుంది. ఆదాయాలను పెంచుకోవడంతో పాటు, లీకేజీలను అరికట్టే విషయమై అనిన శాఖలు దృష్టిసారించేలా చర్యలు తీసుకోనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్‌కు సంబంధించిన వ్యయం బడ్జెట్ కేటాయింపులను మించకుండా ఉండేలా జాగ్రత్తలు చేపట్టనుంది. ప్రజా పనుల శాఖల ఆయా శాఖలు చెల్లించాల్సిన చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించనుంది. గత అనుభవాలు చూస్తే నిర్థిష్ట గడువులోగా ప్రతిపాదనలు రావడం లేదన్న ఆర్థిక శాఖ, ఆలస్యంగా వస్తే మార్పులు, చేర్పులకు ఇబ్బందులు తలెత్తుతాయని అభిప్రాయపడుతోంది.

చాలా శాఖల బ్యాంకు ఖాతాల్లో ఎక్కువ మొత్తాలు నిల్వ ఉంటున్నాయన్న ఆర్థిక శాఖ అన్ని శాఖలూ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు, నగదు నిల్వల వివరాలను కూడా విధిగా సమర్పించాలని స్పష్టంగా పేర్కొనుంది. అంతే కాకుండా అన్ని రకాల రుణాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించనుంది. ఊహాగానాలకు అనుగుణంగా అంచనాలు సమర్పించకూడదని స్పష్టం చేయనుంది. అదేవిధంగా నిర్వహణా వ్యయానికి సంబంధించి కూడా కచ్చితమైన అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు కోరనుంది. ఇప్పటికే అనేక ప్రభుత్వ శాఖలు బడ్జెట్ అంచనాలను సరిగా పాటించడం లేదు. ప్రతిపాదనలకు, అసలు ఖర్చులకు మధ్య పొంతన ఉండటం లేదు. వాస్తవానికి ఏ మేరకు నిధులు అవసరమనే దానిపై అంచనా వేయలేకపోతున్నాయని ఆడిట్ అభ్యంతరాలు వ్యక్తమవుతున్నందున వాస్తవాలకు దగ్గరగా ఉండే ప్రతిపాదనలే సమర్పించేలా జాగ్రత్తలు తీసుకోనుంది. మరోపక్క ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనాలు, వచ్చే 2023-24 ఆర్థిక ఏడాది బడ్జెట్ ప్రతిపాదనల మధ్య భారీ వ్యత్యాసం ఉంటే అందుకు సహేతక కారణాలను కచ్చితంగా వివరించారు. ఆయా ప్రభుత్వ శాఖలు పంపిన బడ్జెట్ ప్రతిపాదనలను సచివాలయంలోని పాలనా విభాగాధిపతులు పరిశీలించి వారి అభిప్రాయాలను జత చేయాల్సి ఉంటుంది.

# బిఆర్ఎస్ విస్తరణపై కర్ణాటక, మహారాష్ట్ర స్థానిక నేతలతో వినోద్‌కుమార్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ కార్యాచరణను పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటిస్తారని, రానున్న రోజుల్లో భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించి ఆ దిశగా ముందడుగు వేద్దామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ మహారాష్ట్ర, కర్ణాటక ప్రముఖులతో పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలకు చెందిన వివిధ వర్గాల ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లో మినిస్టర్ క్వార్టర్స్‌లో వినోద్‌కుమార్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా భారత్ రాష్ట్ర సమితి పార్టీని కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో విస్తృతంగా విస్తరించేందుకు సంబంధించిన అంశాలపై వినోద్‌తో వారు చర్చించారు. కర్ణాటక రాష్ట్రం ధర్వాడ్, హుబ్లీ నగరాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, యాదవ, కుర్మ వర్గానికి చెందిన సిద్దన్న తేజీ, బెంగుళూరు నగరానికి చెందిన సహకార సెక్టార్ ఉద్యమ నాయకులు నవీన్, మహిళల సమస్యలపై ఉద్యమించే నాయకురాలు బెంగుళూరుకు చెందిన ఉషారాణి, చిక్బల్లాపూర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ కార్మిక నాయకులు ప్రకాశ్, మహారాష్ట్ర యావత్ మాల్ జిల్లా పూసద్ ప్రాంతానికి చెందిన గిరిజన సంఘాల నాయకురాలు సింపుల్ రాథోడ్, లకోలా ప్రాంతానికి చెందిన అంబు నాయక్‌లు బిఆర్ఎస్ పార్టీని తమ రాష్ట్రాల్లో అపూర్వంగా స్వాగతం పలుకుతామని వినోద్‌కుమార్‌తో వారు తెలిపారు.

### కర్ణాటకలో కూడా గొర్రెల పంపిణీ

కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో రాజకీయ అస్థిరత ఉందని, ప్రజల జీవన స్థితి దారుణంగా ఉందని ఆయా రాష్ట్రాల ప్రముఖులు వినోద్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని ప్రజలు కూడా కోరుకుంటున్నారని దర్వాడ్, హుబ్లీ నగరాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు సిద్దన్న తేజ అన్నారు. ముఖ్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం తమకు కావాలని కోరుకుంటున్న విషయాన్ని తెలిఏపారు. యాదవ, కుర్మ సంఘాల డిమాండ్ మేరకు కర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మయ్ కూడా ఇటీవల గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రకటించారని సిద్దన్న తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రముఖులతో కలిసి వినోద్‌కుమార్ లంచ్ చేశారు.

# తాత్కాలిక కేంద్ర నిఘా కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ నియామకం



**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** తాత్కాలిక కేంద్ర నిఘా కమిషనర్‌గా నిఘా కమిషనర్ ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ నియమితుల య్యారని అధికారులు తెలిపారు. కేంద్ర నిఘా కమిషన్ చీఫ్‌గా ఈ నెల 24న సురేష్ ఎన్.పటేల్ పదవీకాలం పూర్తయిన తర్వాత తాత్కాలిక కేంద్ర నిఘా కమిషనర్‌గా శ్రీవాస్తవ నియమామకం అమలులోకి వచ్చిందని వారు అన్నారు. సివిసి నేతృత ్వంలోని కమిషన్‌లో ఇద్ ్దరు విజిలెన్స్ కమిషనర్లు ఉంటారు. అంతేకాకుండా.. మరో నిఘా కమిషనర్‌గా ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ అర్వింద్‌కుమార్ కమిషన్‌లో ఉన్నారు. శ్రీవాస్తవ అసోం-మేఘాలయ కేడర్‌కు 1988 బ్యాచ్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి. ఆయన ఈ సంవత్సరం జనవరి 31న కేబినెట్ సెక్రటేరియట్‌లో కార్యదర్శి (సమన్వయం)గా పదవీవరమణ పొందారు.

# తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా వేణుగోపాలచారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా సముద్రాల వేణుగోపాలచారి నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, ఈ పదవిలో వేణుగోపాలచారి రెండేండ్ల వరకు కొనసాగనున్నారు. నిర్మల్ జిల్లాకు చెందిన వేణుగోపాలచారి 1985 నుంచి వరుసగా 1996 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు. 1995లో చంద్రబాబు సిఎం పదవి చేపట్టిన తర్వాత రాష్ట్ర మంత్రిగా వ్యవహరించారు. 1996 పార్లమెంట్ ఎన్నికల్లో మంత్రిగా ఉంటూనే ఆదిలాబాద్ ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. దేవేగౌడ, ఐకే గుజ్రాల్ కేబినెట్‌లో ఇంధనవనరుల శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 1988లో మరోసారి గెలిచి వాజ్‌పేయి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా సేవలు అందించారు. 1999లో మూడోసారి ఆదిలాబాద్ ఎంపీగా గెలిచి 2004 వరకు కొనసాగారు. తర్వాత ఎన్నికల్లో ఓడిపోయారు, టిఆర్ఎస్‌లో చేరిన తర్వాత 2014 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారుగా ఆయనను సిఎం కెసిఆర్ నియమించారు.

# ఐపిఎస్‌ల పోస్టింగ్‌లలో తెలంగాణ అధికారులకు అన్యాయం: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఐపిఎస్ పోస్టింగ్‌లలో తెలంగాణ అధికారులకు తీవ్ర అన్యాయం జరిగడంపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. డిజిపితో పాటు ఆరు కీలక పోస్టులను ఇతర రాష్ట్రాల మూలాలు ఉన్న ఐపిఎస్‌లకు తెలంగాణ ప్రభుత్వం కేటాయించిందన్నారు. అందులో ఒక్కరూ తెలంగాణ మూలాలు ఉన్న అధికారులు లేకపోవడం దారుణం అన్నారు. కల్వకుంట్ల రాజ్యంలో నిన్న పార్టీలో, నేడు పరిపాలనలో తెలంగాణం మాయమై పోయిందని ట్వీట్ చేశారు.

### ఎఎన్ఎంలు, ఎంపిహెచ్‌ఎలపై పనిభారం తగ్గించాలంటూ

# కుటుంబ సంక్షేమ కమిషనరేట్ ముందు ధర్నా

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఎంపీహెచ్‌ఏలపై పనిభారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ గురువారం కోఠిలోని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టింది. ధర్నాలోయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాదనాయక్, కోశాధికారి ఏ కవిత, గౌరవాధ్యక్షులు భూపాల్ రాష్ట్ర నాయకులు విజయ వర్ధన్ రాజు, నవీన్ కుమార్, మీనా, కృష్ణవేణి, సునీత, నర్మదా, సుగుణ, విజయలక్ష్మి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎంపీహెచ్‌ఏలు, ఏఎన్ఎంలు జాబ్ ఛార్ట్ ప్రకారం పని చేయించాలని, పై కేడర్ ఉద్యోగులు, సూపర్‌వైజర్ తదితరులు రాత్రి సమయాల్లో కూడా రిపోర్టుల కోసం ఇబ్బంది పెడుతున్నారని వాటిని నివారిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. సమస్యలపై స్పందించిన కమిషనర్ తన పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని.. మిగతా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చినట్టు యూనియన్ నాయకులు తెలిపారు.

# హైవేపై రన్‌వే

≫ ఎయిర్‌క్రాఫ్టులు ఒక ట్రాన్స్‌పోర్టు ఎయిర్‌క్రాఫ్ట్‌తో ఈ రన్‌వే పై ట్రైయిల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎయిర్‌ఫోర్సు కమాండర్, గ్రూపు కెప్టెన్ ఎస్.ఆర్. చౌదరి ట్రైయిల్ రన్ అనంతరం వెల్లడించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన రాడార్‌ల ద్వారా వచ్చే సంకేతాల ఆధారంగా ఈ ఎల్‌ఎఫ్ నుంచి కార్యకలపాల సాధ్యా సాధ్యాలను పరిశీలన చేస్తూ, సదరన్ ఎయిర్ కమాండ్‌నుండి ఎప్పటికప్పుడు అంచనాలు వేసుకుంటూ ఐఎఎఫ్ విమానం స్రిప్ట్‌పై ఓవర్ షూట్‌లను వాయుసేన అధికారులు, సైనికులు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్య ఈ ట్రైయిల్ రన్‌ను ద్విగిజయంగా నిర్వహించారు. అయిదు అడుగుల ఎత్తులో ఫైటర్ ఎయిర్ క్రాఫ్టులు చక్కర్లు కొడుతూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరడంతో వాయుసేన అధికారులు ఈ ట్రైయిల్ రన్ పక్రియను ముగించారు. కార్గో విమానం, రన్‌వే పై నాలుగు పర్యాయాలు, ట్రైయిల్ నిర్వహించింది. జట్ ఫైటర్లు నాలుగు రెండు పర్యాయాలు రన్‌వే పై అతి సమీపంగా ట్రైయిల్ రన్ నిర్వహించాయి. ఈ అద్భుత దృశ్యాలను తిలకించేందుకు అటు ప్రకాశం, బాపట్ల జిల్లాల కలెక్టర్లు, బాపట్ల ఎస్.పి., జె.సి. మాజీ శాసనసభ్యులు లాంటి ప్రముఖులతోపాటు ఈ ప్రాంతానికి ఆనుకోని వున్న గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈ ట్రైయిల్ రన్ సందర్భంగా జాతీయ రహదారిపై 3గంటలపైగా ట్రాఫిక్‌ను మళ్లించారు. అయితే ట్రైయిల్‌రన్‌కు కొద్ది సమయం ముందు ట్రాఫిక్‌ను నిలిపివేసినప్పటికీ అంబులెన్సు రన్‌వే పైకి అనుమతించడం విశేషం.

# చిత్ర పరిశ్రమలో పెద్దరికం వద్దు

- కష్టం వస్తే భుజం కాస్తా
- సినీ కళాకారుల సంక్షేమం కోసం ముందుంటా
- నూతన గృహ సముదాయాన్ని ప్రారంభంచిన చిరంజీవి



**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** చిత్ర పరిశ్రమలో ఎలాంటి పెద్దరికం చేయాలని తనకు లేదని, అది వద్దని మెగా స్టార్ చిరంజీవి స్పష్టం చేశారు. నిజం చెప్పాలంటే తనకన్నా పెద్దవాళ్లు చాలా మంది ఉన్నారని, వాళ్ల తన కంటే చిన్న వాళ్ల అనిపించుకోవడం కోసం నన్ను పెద్ద అంటున్నారని వ్యాఖ్యానించారు. అటువంటి పెద్దలకు అండగా ఉంటానని చెప్పారు. సినిమా రంగ కార్మికుల కోసం హైదరాబాద్ చిత్రపురి కాలనీలో నిర్మించిన నూతన గృహ సముదాయాన్ని మంత్రి శ్రీనివాసయాదవ్‌తో కలిసి గురువారం చిరంజీవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ రంగంలోని కళాకారుల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుంటానన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా భుజం కాస్తానని పేర్కొన్నారు. సినీ కార్మికులు, కళాకారులు తన కుటుంబ సభ్యులతో సమానమని వారికి ఎప్పుడూ చేదోడు వాదోడుగా ఉంటానన్నారు. తాను అనుకున్న దానికంటే భగవంతుడు ఎక్కువే ఇచ్చాడని, అందులో కొంత భాగాన్ని ఏదో ఒక రకంగా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నానని పేర్కొన్నారు. సినీ కార్మికులకు సైతం సొంత ఇల్లు ఉండాలనేది ఒక పెద్ద కలన్నారు. ఆ కలను సాకారం చేయడం కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ముఖ్యంగా డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి సుదీర్ఘ ఆలోచన నేడు సాకారమైందని, ఈ సందర్భంగా ఆయన్ను గుర్తు చేసుకుని నివాళులు అర్పించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలుగు సినిమా కార్మికులకే ఇటువంటి గృహ సముదాయం ఉందని వెల్లడించారు. ఈ గృహ సముదాయాన్ని నిర్మించడం కోసం కమిటీని ఏర్పాటు చేయగా, మధ్యలో ఏవో అవకతవకలు జరిగాయన్నారు. దాని గూర్చి తన వద్ద పూర్తి సమాచారం లేదని, కాబట్టి దానిపై మాట్లాడనని స్పష్టం చేశారు. సినిమా షూటింగ్, ఇతర కార్యక్రమాలతో బిజీగా ఉన్నానని, అందువల్ల ఈ గృహ సముదాయ ప్రారంభ కార్యక్రమానికి రాలేనని చెబుతామనుకున్నట్లు తెలిపారు. అయితే సరిగ్గా 22 ఏళ్ల క్రితం ఇదే రోజున చిత్రపురి కాలనీకి శంకుస్థాపన జరిగిందని, అందుకే ఇదే రోజున ఈ గృహ సముదాయాన్ని ప్రారంభించాలనుకుంటున్నట్లు ఛైర్మన్ అనిల్ దొరై చెప్పారన్నారు. ఆయన మాట విన్నాక ఈ ప్రారంభ కార్యక్రమంలో భాగం కావాలని నిర్ణయించుకుని అన్నింటినీ వాయిదా వేసుకుని వచ్చినట్లు చిరంజీవి వివరించారు. ఈ కార్యక్రమంలో చిత్ర పురి కాలనీ అధ్యక్షులు వి అనిల్‌కుమార్, ఎఫ్‌డీసీ ఛైర్మన్ అనిల్ కూర్మాచలం, ఫిలింఛాంబర్ అధ్యక్షులు బసిరెడ్డి, నిర్మాతలు కల్యాణ్, తమ్మారెడ్డి భరద్వాజ తదితరులు పాల్గొన్నారు.

### సుఖోయ్ యుద్ధవిమానం నుంచి

# బ్రహ్మోస్ పరీక్షలు విజయవంతం

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** గగనతలంనుంచే ప్రయోగించే బ్రహ్మోస్‌క్షిపణి పనితీరును భారత వైమానిక వాఖ గురువారం విజయవంతంగా పరీక్షలునిర్వహించింది. ఎస్‌యు30 ఎంకైఐ యుద్ధవిమానంనుంచి ఈ బ్రహ్మోస్‌క్షిపణిని ప్రయోగించింది. ప్రస్తుతం ఆధునిక బ్రహ్మోస్ ఛేదించే లక్ష్యం మరింత ఎక్కువగా ఉంది.



సముద్రంలో 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలనుసైతం ఛేదిస్తుందని వైమానికశాఖ వెల్లడించింది. బంగాళాఖతాలో ఈ క్షిపణి పరీక్షలు విజయవంతంగా ముగిసాయి. ఎస్‌యు 30 యుద్ధవిమానంనుంచి ప్రయోగించడంలో వైమానికశాఖ అనుకున్నలక్ష్యాలుసాధించింది. భూమిపైనుంచి సముద్రజలాల్లోని టార్గెట్లనుసైతం సులువుగా ఛేదిస్తుంది. భవిష్యత్తు కదనరంగం అవసరాలను ఈక్షిపణులు సులువుగా తీర్చగలవని తయారీ సంస్థప్రకటించింది. ప్రత్యేకించి వాయుసేనకు ఉన్న సుఖోయ్ మయుద్ధవిమానాలను ఈ బ్రహ్మోస్‌కు సులువుగా వినియోగించుకోవచ్చు. వాయుసేన, నావికాదళం, రక్షణరంగ పరిశోధన సంస్థ, హిందూస్థాన్ ఏరోనాటిక్స్, బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంయుక్తంగా ఈక్షిపణిని రూపొందించాయి. ఈ ఏడాది మేనెలలోనే మరింతదూరంలో ఛేదించేసామర్థ్యాన్ని ఈ క్షిపణికి జోడించారు. సూపర్‌సోనిక్ క్షిఫనిని సుఖోయ్ విమానంనుంచే ప్రయోగించారు. 290 కిలోమీటర్ల లక్ష్యఛేదననుంచి ఆనాడు350 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించింది. అలాగేమేనెలలోనే మొట్టమొదటిసారి ఎస్‌ఉ30ఎంకెఐ యుద్ధవిమానంనుంచి బ్రహ్మోస్ తొలిక్షిపణిని పరీక్షించారు. రెండుదశల ధృఢమైన ప్రపొల్లెంట్ బూస్టర్ ఇంజన్‌ను ఈ క్షిపణికి జోడించారు. రెండోదశలో లిక్విడ్ రామ్‌జెట్ ఇంజన్‌ను ఏర్పాటుచేయడంవల్ల శబ్దవేగానికి మూడురెట్లు వేగంతో ప్రయాణిస్తుంది. బ్రహ్మోస్ క్షిపణిని అనేక అంతర్జాతీయ ప్లాట్‌ఫామ్‌లపైనా పరీక్షించారు. గగనతలం, భూఉపరితలం, సముద్రజలాలనుంచి కూడాప్రయోగించారు. ప్రయోగించిన తర్వాత తనశక్తిని మొత్తం విడుదలచేస్తుంది.

# యాసంగికి కరెంటు ఇవ్వాలంటూ రైతుల సబ్‌స్టేషన్ ముట్టడి

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** విద్యుత్ కోతలతో రాష్ట్రంలో యాసంగి పంటల సాగుకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. దీంతో వ్యవసాయానికి కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కరెంటు కోతలను నిరసిస్తూ నిర్మల్ జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. జిల్లాలోని కుభీర్ మండంలోని గోడాపూర్‌కు చెందిన రైతులు, గ్రామస్తులు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను గురువారం ముట్టడించి ధర్నా చేశారు. కుభీర్-భైంసా రోడ్డుపై బైఠాయించి గంటల తరబడి రాస్తారోకో చేశారు. దీంతో రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల పాటు కరెంటు ఇస్తామని చెబితే పంటలు వేశామని, ఇప్పుడు అప్రకటిత కోతలు విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు అక్కడి వచ్చి రైతులను సముదాయించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించ లేదు. చివరకు విద్యుత్ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని ఇలా జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# దేశంలో మతోన్మాద శక్తులను అడ్డుకోవాలి

- బిజెపిని గద్దె దించకపోతే పేదల బతుకులు ఉండవు
- పబ్లిక్ రంగ సంస్థలను అమ్మే కుట్ర జరుగుతోంది
- ఖమ్మం బహిరంగ సభలో కేరళ సిఎం పినరయ్ విజయన్

**ఖమ్మం, ప్రభాతవార్త :** మతోన్మాద శక్తులు దేశంలో నానాటికీ పెట్రేగిపోతున్నాయని బిజేపీ ఆర్ఎస్ఎస్ సంఘ్‌రివార్ వంటి మత విద్వేశ శక్తులకు అడ్డుకట్ట వేయాల్సిన అవశ్యకత ఏర్పడిందని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రా ష్ట్ర మూడవ మహాసభలు ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం రాత్రి జి. నాగయ ్య అధ్యక్షతన జరిగాయి. ఈ బహిరంగ సభకు కేరళ సీఎం పినరయ్ విజయన్ హాజరై ప్రసంగించారు. ఖమ్మం జిల్లా ముదిగొండ గడ్డపై చేసిన భూ పోరాటం, అమరుల చేసిన త్యాగ ఫలాలు మరువ లేనివని కొనియాడారు. బిజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదల బతుకులు బుగ్గి పాలయ్యాయని, రైతులకు గిట్టుబాటు ధర లేదని దీని ఫలితంగా ఇటీవల కాలంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్న దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పోరాటాలకు నిలయమని సీపీఎం పార్టీ సాధిస్తున్న ప్రజా ఉద్యమాలు పాలకులకు కనువిప్పు కలిగేలా ఉన్నాయని అన్నారు. బిజేపీకి కాంగ్రెస్ రిక్రూట్మెంట్ ఏజెంట్‌గా పనిచేస్తుందని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ వంటి మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి సీపీఎంకు మాత్రమే ఉందని అన్నారు. సీపీఎం బలంగ ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని అన్నారు. 2024లో ఎన్నికలు రాబోతున్నాయని ఈ ఎన్నికల్లో బిజేపీని ఇంటికి పంపే బృహత్ కార్యక్రమాన్ని సీపీఎం తీసుకుంటుందని అన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర పోరాట ఉత్సవాలు జరుపుకుంటున్నాం. నూతన భారత




నిర్మాణానికి మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మనకు నవభారతం కావాలో..మతపరమైన ఉద్రేకాలు రెచ్చగొట్టే ప్రభుత్వాలు కావాలో ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. మహాత్మ గాంధీపై బుల్లెట్లు కురిపించిన వారు మేమె వారికీ వారసులమని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. భిన్నత్వంలో ఏకత ్వం మన విధానం దానికనుగుణంగా మనం ప్రజలను ఐక్యం చేయాలని అన్నారు. విభిన్న భాషలకు సంస్కృతులకు నిలయంగా దేశం ఉందని మనమందరం ఒకటిగా ఉండాలని అన్నారు. జాతీయవాదులు ఎవరో జాతి వ్యతిరేకులు ఎవరో ప్రజలు గమనించాలని సూచించారు. అధికారంలో ఉన్న బిజేపీ విచ్ఛిన్నతర ధోరణలకు పాల్పడుతున్నది. కేంద్ర ప్రభుత్వం హిందీని బలవంతంగా రుద్దడం సరైందని కాదని కేరళ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కరళ ప్రభుత్వం దేశానికి ఒక ఆదర్శంగా నిలిచిందని అక్షరాస్యత, ఉద్యోగాల కల్పన ఇలా అన్ని రంగాల్లోనూ ముందు ఉందని అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మతోన్మాదం పెరిగిపోయిందని రైతులకు జీవన ఉపాధి లేకుండా పోయిందని రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని విమర్శించారు.

# నటుడు, దర్శకనిర్మాత వల్లభనేని జనార్దన్ మృతి



**హైదరాబాద్, డిసెంబరు 29:** టాలివుడ్‌లో మరో విషాం చోటుచేసుకుంది. ప్రముఖనటుడు దర్శకనిర్మాత వల్లభనేని జనార్థన్(63) అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం నగరంలోని అపోలో ఆసుపత్రిలోచేరారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో టాలివుడ్‌లో మరో సారి విషాదం నెలకొంది. ఆయన మృతికి టాలివుడ్ సినీప్రముఖులు, నటులు సంతాపం తెలియ జేస్తున్నారు. చకాగా దాదాపు 100కుపైగా చిత్రాల్లో నటించిన ఆయన మెగాస్టార్ చిరంజీవి గ్యాంగ్‌లీడర్‌సినిమాతో విలన్‌గా ఎంట్రీ ఇచ్చారు. చిరంజీవితో అనేక చిత్రాల్లో నటించిన జనార్థన్, బాలకృష్ణతో లక్ష్మీనరసింహా, నాగారుజనతో వారసుడు, వెంకటేష్‌తో సూర్య ఐపిఎస్ వంటిచిత్రాల్లో నటించి గుర్తింపుపొందారు. సినిమాల్లోనేకాకుండా అన్వేషిత వంటి సీరియల్స్‌లోనునటించారు. ప్రముఖ దర్శకనిర్మాత విజయబాపినీడు మూడో కూతురు లలినీ చౌదరిని జనార్థన్ వివాహమాడారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. మొదటి అమ్మాయి శ్వేత చిన్నతనంలోనే చనిపోయింది. రెండో కూతురు అభినయ ఫ్యాషన్ డిజైనర్‌గా కొనసాగుతున్నారు. కుమారుడు అవినాశ్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఇక మామ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌లీడర్‌చిత్రంతోనే వల్లభనేని జనార్థన్ సినీరంగప్రవేశం చేసారు.

# 31న అర్థరాత్రి 1 గంట వరకు మద్యం అమ్మకాలు : సర్కార్ ఉత్తర్వులు జారీ


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** న్యూ ఇయర్ వేడుకల్లో మందు బాబులకు అర్ధరాత్రి వరకు లిక్కర్ అందుబాటులో ఉంచేలా సర్కార్ నిర్ణయం తీసుకున్నది. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ జరుపుకునే న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొనే మందుబాబులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. మద్యం విక్రయాల సమయాన్ని అర్ధరాత్రి వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 31న రిటైల్ దుకాణాల్లో అర్ధరాత్రి 12 గంటల వరకు, బార్లు, పబ్బులలో రాత్రి ఒంటి గంట వరకు మద్యానికి అనుతులిచ్చింది. అదే విధంగా న్యూఇయర్ వేడుకల సంర్భంగా పోలీసులు పలు నిబంధనలను విధించారు. త్రీస్టార్, ఆపై హోటళ్లు, పబ్బులు, క్లబ్బుల ప్రవేశ ద్వారాలు, నిష్క్రమణ ద్వారాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసభ్యకర నృత్యాలు లేకుండా చేసుకోవాలని వేడుకల్లో శబ్ద తీవ్రత 45 డెసిబిల్స్‌కు మించొద్దని పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. పబ్బులు, క్లబ్బులు, బార్లలో మైనర్లను అనుమతించొద్దని స్పష్టమైన ఆదేశాలు వెలువరించారు.

# బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్‌లు కల్పించకపోతే తిరుగుబాటు తప్పదు

### హెచ్చరించిన రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 29, ప్రభాతవార్త:** దేశ జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బిసిలకు పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇప్పటికే నిరాశ నిస్పృహాలతో ఉన్న బిసిలలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు గడిచినా నేటికి రాజ్యాంగపరమైన హక్కులకు నోచుకోలేకపోతున్నారని, ఇది అత్యంత దారుణమైన పరిణామమని అన్నారు. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ వద్ద బిసిలు మహాదీక్షలు చేపట్టిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. బిసిలను మోసం చేయడానికి పార్లమెంట్‌లో చిన్న, చిన్న బిల్లులు పెడుతున్నారని వాటి వల్ల బిసిలకు పెద్దగా ప్రయోజనాలు చేకూరవని, తక్షణమే బిసి బిల్లును ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా లెక్కలలో బిసిలను కులాల వారిగా లెకి ్కంచాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, అభివృద్ధికి కొత్త, కొత్త పథకాలను ప్రవేశపెట్టాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని, పంచాయితీరాజ్ సంస్థలో బిసిల రిజర్వేషన్‌లు 50 శాతంకు పెంచాలని, బిసిల ఉద్యోగ, విద్యారంగాలపై ఉన్న క్రిమిలేయర్‌ను ఎత్తి వేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## 'కస్టడీ' రిలీజ్ డేట్ ఫిక్స్...



అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందు తున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'కస్టడీ'.. ఈచిత్రంలో నాగచైతన్య సరసన కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసచిట్టూరి భారీగా నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని పవన్ కుమార్ సమర్పిస్తున్నారు.. నాగచైతన్య పుట్టినరోజుసందర్భంగా రిలీజ్ డేట్‌ను లాక్ చేశారు. సెలవులను సద్వినియోగం చేసు కునేలా ఈచిత్రాన్ని వచ్చే ఏడాది మే12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్న ట్టు మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. అబ్బూరి రవి డైలాగులు అందించారు..

## న్యూ ఇయర్ ట్రీట్..




పాన్‌ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ తన అద్భుత మైన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్రవేసు కున్నారు.. ఆయన తాజాగా తెలుగు ఓటిటి మాధ్యంలో నట సింహ బాలకృష్ణ హోస్ట్‌చేస్తున్న అన్‌స్టాపబుల్‌లో పార్టిసిపేట్ చేసిన సంగతి తెలిసిందే.. ఇటీవల ఈ ఎపిసోడ్‌కు సంబంధించిన ప్రోమోను విడుదల చేశారు.. దీంతో ప్రభాస్ అందరి దృష్టిని ఆకర్షించారు.. ఆహా ఈ బాహుబలి ఎపిసోడ్‌ను రెండు భాగాలుగా ప్రేక్షకులను అందించాలని నిర్ణయించింది..ఇది అభిమానులకు నిజంగా పండగ లాంటిదే.. బాహుబలి -అన్‌స్టాపబుల్ 2 విత్ ఎన్‌బికె 1 ది బిగినింగ్ ఈనెల 30న కొత్త ఏడాది ట్రీట్‌గా ప్రసారం చేస్తున్నట్టు తెలిపారు. అలాగే 2భాగం కంన్‌క్లూజన్ జనవరి 6న ప్రసారం కానుందని తెలిపారు.




## 'కళ్యాణం కమనీయం' నుంచి మరో పాట



యువ హీరో సంతోష్ శోభన్ నటిస్తున్న తాజా చిత్రం కళ్యాణం కమనీయం.. ఈ చిత్రంలో కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ నాయికగా నటిస్తోంది.. ఈచిత్రంతో ఆమె టాలీవుడ్ అరంగేట్రం చేస్తోంది.. ఈచిత్రాన్ని యూవీకాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. పెళ్లి నేపథ్యం తోసాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్లరూపొం దిస్తున్నారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.. తాజా ఈచిత్రం నుంచి హో ఎగిరే. అనే లిరికల్ పాటను విడుదలచేశారు.. ఈపాటకు కృష్ణకాంత్ సాహత్యం అందించారు. ఇటీవల విడుదలైన ఈచిత్రం టైటిల్ మోషన్ పోస్టర్, ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. యూవీ కాన్సెప్ట్ నుంచి మరో కంప్లీట్ ఫ్యామిలీఎంటర్ టైనర్ రాబోతోంది.. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



## పూనకాలు లోడింగ్...

మెగాస్టార్ చిరంజీవి,మాస్ మహారాజా రవితేజ పాత్రలను పరిచయంచేస్తూ వాల్తేరు వీరయ్య మేకర్స్ రెండు విభిన్నమైన ప్రోమోలను విడుదల చేశారు.. టీమ్ ఇప్పటి వరకు విడుదల చేసిన మూడు పాటల్లోనూ మెగాస్టార్ చిరంజీవి అలరించారు. ఇపుడుమాస్ మూలవిరాట్ మెగాస్టార్ చిరంజీవి, మాస్‌మహారాజా రవితేజలను కలిసి చూసే సమయం వచ్చింది.. చిరంజీవి, రవితేజ కలిసి నటించిన పూనకాలు లోడింగ్ సాంగ్‌ను డిసెంబర్ 30న విడుదల చేయనున్నారు. రెండు రోజుల ముందుగానే వారు న్యూ ఇయర్ గిఫ్ట్‌ను అందిస్తున్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్ పూనకాలు తెప్పించేస్తోంది.. అందులో చిరంజీవి, రవితేజ ఒకరినొకరు ఫెరోషియస్‌గా చూస్తున్నారు.. బ్యాగ్రౌండ్‌లో జాతర వాతావరణం కన్పిస్తోంది.. ఈచిత్రానికి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. జనవరి 13న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## సోనూసూద్ హై యాక్షన్ థ్రిల్లర్ 'ఫతే'



సోనూసూద్ ఈ పేరు వింటే సామాన్యుడి పెదవిపై చిరునవ్వు విర బూస్తుంది. కరోనా సమయం లోఎందరికో సహాయ, సేవా కార్యక్రమాలన నిర్వహిం చిన గొప్ప నటుడు. కాగా వచ్చే ఏడాది లో ఆయన ఓ శక్తివంతమైన సబ్జెక్టుతో హై యాక్షన్ థ్రిల్లర్ ఫతే తో రాబోతున్నారు.. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే ఏడాది జనవరిలో సెట్స్ పైకి వెళ్లనుంది. అత్యంత ప్రతాఇభా వంతమైన యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొంద నున్న ఈచిత్రాన్ని ఢిల్లీ, పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో భారీస్థాయిలో చిత్రీకరించ నున్నారు.. సోనూసూద్ మాట్లాడుతూ, ఈ యాక్షన్ థ్రిల్లర్ కథ విన్నపుడు నాకు చాలా థ్రిల్ అన్పించిందన్నారు. ఈసినిమాను 2023 లో ప్రారంభిస్తామని తెలిపారు. సోనూసూద్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. వైభవ్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్నారు.. జీ స్టూడియోస్, శక్తి సాగర్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి..

## 'రైటర్ పద్మభూషణ్' రిలీజ్ డేట్



చాయ్ బిస్కెట్‌లోయూట్యూబ్ వీడియోలతో తన నటనా జీవితాన్ని ప్రారంభించిన సుహాస్, అద్భుతమైన ప్రతిభ గల నటుడిగా వైవిధ్యమైన పాత్రలు, చిత్రాలతో అందరినీ ఆకట్టుకుంటున్నారు. కలర్ ఫొటో సినిమాలో అద్భుతమైన నటన కనబరిచ్చారు. ఈ చిత్రం జాతీయ అవార్డును కూడ అందు కున్న సంగతివిదితమే.. కాగా హిట్ 2లో అందరినీ ఆశ్చర్యపరిచాడు.. హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న తన తాజా చిత్రం రైటర్ పద్మభూషణ్‌లో స్ట్రగులింగ్ రైటర్‌గా కన్పించనున్నారు.. ఈసినిమా థియేట్రికల్ విడుదల తేదీని ప్రకటించారు.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 3న థియేటర్లలోకి రానుంది.. ఈసందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లోజీవితంలో పెద్ద లక్ష్యాలను కలిగి యునన సాధారణ యువకుడిగా కన్పించాడు సుహాస్.. విజయవాడ నేపథ్యలో సాగే ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. లహరి ఫిల్మ్స్‌తో కలిసి చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. అనురాగ్, శరత్, చంద్రు, మనోహర్ నిర్మిస్తున్నారు. మనోహర్ గోవిందస్వామి సమర్పిస్తున్నారు.

## మీకు కష్టం వస్తే నాఇంటి తలుపు తట్టండి: చిరంజీవి

చిత్రపురికాలనీలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ఘనంగా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి, తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, నిర్మాతలు సి.కల్యాణ్, తమ్మారెడ్డి భరద్వాజ, చిత్రపురి కాలనీ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని, ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం,ఫిల్మ్‌ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, మణికొండ మునిసిపల్ నేతలు పాల్గొన్నారు..చిత్రపురిలో 1,176 ఎంఐజి, 180 హెచ్‌ఐజీ డూప్లెక్స్ ఫ్లాట్స్ ఓనర్స్‌కు చిరంజీవి చేతులమీదుగా ఇంటి తాళలు అందజేశారు. అనంతరం తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడారు.. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందన్నారు. సినీరంగానికి , ఇక్కడి కార్మికులకు ఎపుడూ అండగానే





ఉంటుందన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా వారికి ఇళ్ల నిర్మాణం చేసిన కమిటీకి అభినందనలు అని తెలిపారు. కాలనీ లో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. చిరంజీవి మాట్లాడుతూ, సొంత ఇంటి కలను మనసినీ కార్మిక సోదరులకు నిజం చేసిన ఈచిత్రపురి కమిటీకి అభినందనలు అని చెప్పారు.. ఈ సమయంలో మనం గుర్తుంచుకోవాల్సింది దివంగత నటుడు ఎం. ప్రభాకరరెడ్డిగారిని అని అన్నారు. ఆయన దూర దృష్టితో ఈ సొసైటీ కోసం చేసిన కృషి ప్రశంసనీయం అన్నారు. ఆయన కల ఇవాళ నెరవేరిందనానరు.. దాసరి, రాఘు వేంద్రరావు, భరద్వాజ వంటి అందరూ దీన్నొక అద్భుతమైన సొసైటీగా తీర్చిదిద్దారని అన్నారు. దేశంలో మరే చిత్ర సీమలోనూ సినిమా కార్మికులకు ఇంత పెద్ద గృహసముదాయం లేదన్నారు. చిత్ర పరిశ్రమ నాకెంతో ఇచ్చిందని, అందులో నుంచి నా వంతుగా సినీ కార్మికులకు , కళాకారులకు సాయం చేస్తానన్నారు. నేను ఎదిగానని పెద్దరికం చేయాలని లేదు, సినీ కార్మికులకు తానె ప్పుడూ అండగా ఉంటానని అన్నారు. అవసరం వచ్చిన పుడల్లా మీ వెంట ఉండేది నేనే అన్నారు. మీకు కష్టం వస్తే నా ఇంటి తలుపు తట్టండి అని అన్నారు. కార్యక్రమంలో మణికొండ మునిసిపల్ చైర్మన్ కస్తూరి నరేంద్ర, వైస్‌చైర్మన్ నరేంద్రరెడి , కౌన్సిలర్లు వల్లభనేని హైమాంజలి అనిల్ కుమార్, వసంత్‌రావు చౌహాన్, శ్రీమతి సంయుక్త ప్రభాకర్ రెడ్డి, చిత్రపురి కమిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్‌కుమార్ యాదవ్, సెక్రటరీ దొర, ట్రెజరర్ లలిత, సభ్యులు డాక్టర్ అళహరి వీవీ ప్రసాదరావు, బత్తుల రఘు, కొంగర రామకృష్ణ, దీప్తి వాజ్‌పాయ్, అనిత నమ్మగడ్డ,

## అడివి శేష్ మూవీ 'జి2'



ప్రముఖ నటుడు అడివిశేష్.. కథల ఎంపికలో ప్రేక్షకుల్లో ఒక కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. గూఢచారి తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఒక పాత్ బ్రేకింగ్ మూవీ.. ఈచిత్రానికి శశితిక్క దర్శకత్వం వహించారు. వీరి రెండోకలయికలోపాన్ ఇండియా ప్రాజెక్టుగా మేజర్ చిత్రం చేశారు. ఈచిత్రం పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. మేజర్‌తో దేశవ్యాప్తంగా పాపులర్ అయిన శేష్ తన తాజా తెలుగు సినిమా హిట్2 తోమరో బ్లాక్‌బస్టర్ అందించారు. కాగా అడివి శేష్ తన పాత్ బ్రేకింగ్ మూవీ గూఢాచారి సీక్వెల్‌ను జి2 పేరుతో తదుపరి ప్రాజెక్టుగా ప్రకటించారు.. జి2 టీం ప్రీవిజన్ వీడియోను జనవరి 9న ఢిల్లీ, ముంబై, రెండింటిలో ఒకే రోజు విడుదల చేయనుంది.. మేజర్ సినిమా ఎడిటర్ వినయ్ కుమార్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. శేష్ స్వయంగా కథ రాశారు.. ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా ప్రాజెక్టుని మూడు ప్రముఖ ప్రొడక్షన్ హౌస్‌లు కలిసి నిర్మిస్తున్నాయి.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ ఇండియా ప్రై.లి బ్యానర్లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్, సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మేకర్స్ ఈసందర్భంగా కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు.

**యంగ్ లక్కీ హీరో ఆది సాయికుమార్ ప్రస్తుతం టాప్‌గేర్ సినిమాలో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు.. ఈచిత్రం శ్రీధర్‌రెడ్డి నిర్మాణసారధ్యంలో తెరకెక్కింది.. ఆదిత్య మూవీస్, ఎంటర్‌టైన్ మెంట్స్ సమర్పణలో శ్రీధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈసినిమాకు కె.శశికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం డిసెంబర్ 30న విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత శ్రీధర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. .**

టాప్ గేర్ సినిమా చాలా బాగుండబోతోంది.. ఈసినిమాతో ఆది సాయికుమార్‌కు వచ్చే ఏడాది శుభారంభం కానుంది. ఆది మంచి డ్యాన్సర్, మంచి నటుడు టాప్‌గేర్ సినిమాతో వచ్చే ఏడాది ఆయన దశ మారుతుంది.. మంచి కథ విన్నపుడు అది మనల్ని హాంట్ చేయాలి.. శశికాంత్ ఈ కథ చెప్పిన తర్వాత నాకు చాలా నచ్చింది. ఈ కథ విన్న తర్వాత ఆది అయితే బాగుంటుందని మేం అనుకున్నాం. వెళ్లి కథ చెప్పాం. ఆయన ఓకే అన్నారు.. ఈచిత్రాన్ని డైరెక్టర్ అద్భుతంగా తీశారు. ఇందులో స్క్రీన్‌ప్లే హైలెట్ అవుతుంది.. నెక్ట్స్ సీన్ ఏంటి? అనే ఆసక్తిని రేకెత్తించేలా సినిమాను తీశారు.. ఈసినిమాకు అసలు హీరోసంగీత దర్శకుడు హర్షవర్ధన్,ఆర్ఆర్.. ఇలాంటి



### కంటెంట్ మీదున్న నమ్మకంతో సినిమా తీశాం

సినిమాలకు హర్షవర్ధన్ మ్యూజిక్ ఆర్ఆర్ ప్లస్ అవుతుంది. ముందు అనుకున్న బడ్జెట్ కంటే కాస్త పెరిగింది.. క్వాలిటీ కోసం ఖర్చుపెట్టాం.. సినిమాను చూశాక ఆడియెన్స్ కూడ అదే మాట చెబుతారు.. కంటెంట్ మీదునన నమ్మకంతోనే సినిమాను తీశాం.. నాకున్న పరిచయాలతో సినిమాను సేఫ్ ప్రాజెక్టుగా మార్చగలను. కథ విషయానికొస్తే క్యాబ్ డ్రైవర్‌లకు కస్టమర్లతో కూడ సమస్యలు వస్తుంటాయి.. అలా అనుకోకుండా హీరో ఓ సమస్యలో చిక్కుకుంటాడు.. దాన్నుంచి ఎలా బయటపడతాడు అనేది కథ.. తన భారయను కాపాడుకునేందుకు హీరో చేసే ప్రయత్నాలు బాగుంటాయి. ఇక సినీ నిర్మాణం గురించి అయితే ప్రతిదీ నిర్మాతలకు ఛాలెంజింగ్‌గానే ఉంటుంది.. సినిమాను ప్రారంభించటం పూర్తి చేయటం, రిలీజ్ చేయటం అన్నీ సవాళ్లే. మనకు సినిమాలంటే ఇష్టం ప్యాషన్ కాబట్టిచేస్తుంటాం.. వాటిని ఎదుర్కోగలను అనే ధైర్యం ఉంటేనే ఇందులోకి రావాలి.. మా సినిమా అదు భుతంగా వచ్చింది. మా చిత్రం మీద నాకు నమ్మకం ఉంది.

# మహిళలే సృష్టికర్తలు

ఆవిష్కరణకి ఆడా మగా అనే తేడా ఉంటుందా! ఎందుకు ఉండదు? సాధారణ సృజనలకీ, మహిళలు తమ అవసరాల కోసం.. ఒక స్త్రీగా ఆలోచించి ప్రాణం పోసిన ఆవిష్కరణలకి ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ఈ ఏడాది అలా మహిళలకోసం, మహిళలే రూపొందించిన అంశాలివి..



### అమ్మ మనసుతో ఆలోచించి..

బ్రెస్ట్‌పంప్.. అమృతంలాంటి తల్లిపాలను తీసి దాచడానికి ఉపకరించే పరికరం. ఈ పరికరం లక్ష్యం మంచిదే అయినా.. పాలను సేకరించే విధానమే మోటుగా ఉంటుంది. 'డబ్బాలు, వాటికి వేలాడే ట్యూబులు.. పరికరం బలంకొద్దీ రొమ్ముల నుంచి పాలను సేకరించే విధానం చూస్తే అచ్చంగా డెయిరీల్లో పశువుల నుంచి పాలు తీసే విధానమే గుర్తుకొచ్చేది. దానిని మార్చాలనుకున్నా' అనే సమంత బేబియేషన్ సంస్థ సిఇవో.




'భవిష్యత్తులో తన పిల్లలకు పాలు ఇవ్వాల్సి వస్తే ఎలా?' అనే ఆలోచన నుంచి ఈ పరికరం ప్రాణం పోసుకుంది. 'పైకి పిల్లలకు పాలు ఇవ్వాల్సి వస్తే ఎలా?' అనే ఆలోచన నుంచే ఈ పరికరం ప్రాణం పోసుకుంది. పైకి కనిపించకుండా లోదుస్తుల్లో అమరిపోయే పాలసంచులు.. అచ్చంగా పసిపాప తాగినంత సున్నితంగా పాలను సేకరించే విధానంతో ఈ పరికరాన్ని రూపొందించా. అందుకే వేలమంది తల్లులు ఈ పరికరం కోసం ముందస్తు ఆర్డర్లు ఇస్తున్నా'రంటోందామె.

### అందానికి పరిష్కారం...

షాంపూ, కండిషనర్, బాడీవాష్, స్క్రబ్బర్, ఫేస్‌ప్యాక్ షీట్లు.. ఇలా ఒక్కటేంటి అందాన్ని మెరుగుపరుచుకొనేందుకు కొన్ని వందల ఉత్పత్తులు మార్కెట్లో దొరుకుతున్నాయి. మనమూ వాటిని వాడుతున్నాం. మరి అవి మిగిల్చే ప్లాస్టిక్ వ్యర్థాల మాటేంటి? అంతేనా.. వాటిల్లోని హానికరక మైక్రోప్లాస్టిక్ మన శరీరంలోకి చేరి అనారోగ్యాలకూ కారణమవుతోంది. దీనికి పరిష్కారంగా 'ప్లస ' పేరుతో ప్లాస్టిక్ వ్యర్థాలు మిగలకుండా పూర్తి నీటిలో కరిగిపోయే ఉత్పత్తులని తయారుచేస్తోంది క్యాథరిన్ ఉడ్‌రప్. కాసిని నీళ్లు కలిపితే నురగవచ్చే షాంపూషీట్లు, బాడీవాష్ షీట్లు 'ప్లస్ ప్రత్యేం' వీటిని ప్యాకింగ్ చేసేందుకు వాడే కవర్లూ నీటిలో పూర్తిగా కరిగిపోతాయి. దాంతో డ్రైనేజీల్లో అడ్డుకునిపోయే సమస్యా ఉండదు.

పర్యావరణం మేలుకోరే ఆవిష్కరణగా ఈ ఏడాది అందరి ప్రశంసలూ అందుకొందీ సృజన.

**డ్రాప్‌లెట్.....** మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ వంటివి మనం ముఖానికి పట్టించామన్నమాటేకానీ.. అవి చర్మం లోపలికి ఇంకాయా లేదా అన్నది ప్రశ్నార్థకమే! మనకి ఆ సందేహం లేకుండా చేసే పరికరమే డ్రాప్‌లెట్. చేతిలో చిన్న అమరిపోయే ఈ పరికరంలో సీరమ్, మాయిశ్చరైజర్.. ఇలా నిర్దేశించిన ఉత్పత్తులని వేసి స్విచ్ ఆన్ చేస్తే చాలు. మన తలవెంట్రుకలో వందోవంతు పరిమాణంలోకి ఆ ఉత్పత్తులని మార్చి చర్మంలోకి



ఇంకిపోయేట్టు చేస్తుందీ పరికరం ఈ ఏడాది టైమ్ మెచ్చిన ఈ పరికరాన్ని ఎమ్ఐటిలో కెమికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన మాధవి గవిని రూపొందించారు.

### హత్తుకొనే బొమ్మలు

ఒంటరితనంతో బాధపడుతున్న వారికి.. ఆత్మీయ స్పర్శని అందిస్తాయి హగిమల్స్ బొమ్మలు. ప్రత్యేకమైన గ్లాస్‌బీడ్స్ తయారుచేసిన ఈ బొమ్మలని హత్తుకుంటే తిరిగి అవి మిమ్మల్ని హత్తుకున్న భావన కలిగిస్తాయి. హెల్త్ జర్నలిస్ట్‌గా పనిచేసిన మెరినాకిడెకెల్ పిల్లల్లో పెరుగుతున్న ఒంటరితనం, ఆటిజం వంటి సమస్యలని అదుపు చేయడానికి ఈ బొమ్మలని పెద్ద ఎత్తున తయారుచేస్తోంది. టైమ్ ప్రకటించిన ఉత్తమ



ఆవిష్కరణల్లో హగీమల్స్ కూడా ఉంది.

**మనకోసం కొన్ని ....** మీగన్ అందాలు.. వీటనిజాన్ని అనుసరించేవాళ్లు మాంసాహారానికీ, పాలకీ, తేనెకీ దూరంగా ఉంటారని తెలుసు. సౌందర్య ఉత్పత్తులకి కూడా దూరంగా ఉంటారని తెలుసా? ఎందుకంటే పెదాలకు వేసే లిప్‌కలర్స్ తయారీలో కొన్నిరకాల నత్తలు, కీటకాలు, జంతువుల కొవ్వులని వాడతారు కాబట్టి. కానీ ఇక నుంచి ఏ జంతువులనీ హింసించకుండా కేవలం నూనెలు, మినరల్స్ వంటివాటిని మాత్రమే వాడిచేసే వీగన్ లిప్‌స్టిక్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. అరోమీ సంస్థ ఇప్పటికే హింసలేని లిప్‌స్టిక్‌లని విడుదల చేసింది.

**నాచు నుంచి దుస్తులు :** భూమిలో కలవకుండా భారంగా మారిన ఫాస్ట్ ఫ్యాషన్‌కి అడ్డుకట్టవేసేందుకు ఈ ఏడాది అనేక ప్రయోగాలు జరిగాయి. వాటితో యాపిల్, పైనాపిల్, సముద్ర నాచు నుంచి తీసిన ఫైబర్‌తో రూపొందించిన దుస్తులు భవిష్యత్తుపై ఆశలు రేపుతున్నాయి.

**వేడిలేని డ్రయ్యర్:** సాధారణంగా తడి జుట్టుని ఆరబెట్టడానికి హెయిర్‌డ్రయ్యర్ నుంచి వేడిగాలులు పంపి ఆరబెడుతుంటాం. ఆ వేడికి కుదుళ్లు బలహీనమై జుట్టు రాలిపోతుంటుంది. కానీ కొత్తగా వచ్చిన జువీహాలో హెచయిర్ డ్రయ్యర్‌తో ఈ సమస్య ఉండదు. చల్లనిగాలులతోనే జుట్టుని ఆరబెడుతుందీ పరికరం. ❑

# 15వ పాశురం

ఎల్లే! ఇళంకిళియే! ఇన్న ముఱంగుదియో,
శిల్లెన్లళై యేన్మిన్ నంగైమీర్! పోదరుకిన్టేన్
వల్లై ఉన్‌కట్టు రైకళ్ పండేయున్
వాయరితుమ్
వల్లీర్‌కళ్ నీంగళే నానేదా నాయిడుగ
వల్లైనీపోదాయ్! ఉనక్కెన్న వేఱుడైయై
ఎల్లారుమ్ పోన్దారో? పోన్దార్
పోన్దెణ్ణిక్కొళ్
వల్లా నై కొన్ఱానై మాత్తారై మాత్తళిక్క
వల్లానై, మాయనై ప్పాడేలో రెమ్బావాయ్॥



## తిరుప్పావై

**పదిహేనవ పాట**

లే చిలుక పలుకులా ఓ చిన్నదానా!
లేచిరాకున్నావు ఇది నీకు తగునా?
ఉన్న ఉదుటున లేప కారణంబేమి?
లేచి వచ్చి నేను చేయునది ఏమి?
కువలయా పీడమును కూల్చివేసినవాని,
కంసాది రాక్షసుల కాలరాసినవాని,
పలుకు పలుకున చిలుక పలుకు చున్నట్లు
తేనె బలుకుచున్నట్లు, మధుర
మధురముగ
పరమాత్మ లీలలు పాడి వినిపించు
పడుచులందరు వచ్చిరి పరిగణించు.

**భావం:** లోనిగోపికకు, వెలుపలి గోపికల మధ్య ఈవిధముగా సంవాదము జరుగు తున్నది. వె.గో: ఓ లేత చిలుక వంటి కంఠ మాధుర్యము కలదానా ఇంకను నిదురించు చున్నావా?లో.గో: సమర్థులయిన గోపికలారా, గొడవ చేయకండి, నేను వస్తున్నాను కదా!వె.గో: నీవు చాలా నేర్పు కలదానవు. మాటలలో నైపుణ్యం ఉంది. కాఠిన్యమూ ఉంది.
లో.గో: మీరే మంచివారు. సరే. నేను కఠినురాలను.వె.గో: నీ ప్రత్యేకత ఏంటట? ఒకదానవే ఉంటావేంటి? తొందరగా రా!లో.గో: అందరు వచ్చారా?వె.గో: వచ్చారు లేవోయి. కావాలంటే లెక్కించుకో.లో.గో: సరే, నే వచ్చి ఏం చేయాలో చెప్పండి. వె.గో: బలిష్టమగు కువలయా పీడనమను ఏనుగును చంపినవాడు, శత్రువుల దర్పము అణిచినవాడు, మాయావి అయిన కృష్ణుని కీర్తిని గానము చేయుదము రావమ్మా! **ఫలం:** పరిపూర్ణ జ్ఞానం కలుగుతుంది.

# ఒత్తిడిని తగ్గించే సబ్జా

నల్లగా.. నువ్వుల్లా ఉండే సబ్జా గింజలు చేసే లాభాలు చాలా ఎక్కువే. బరువును తగ్గిచడం నుంచి ఒత్తిడిని మాయం చేయడం వరకు వీటి వల్ల కలిగే ప్రయోజనాలు బోలెడు.



- సబ్జా విత్తనాల్లో విటమిన్ ఎ,ఇ మెండుగా ఉంటాయి. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు కూడా. ఈ విత్తనాలు యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి.
- జీవక్రియలను మెరుగు పరుస్తాయి.
- బరువునే కాదు రక్తపోటునూ నియంత్రిస్తాయి.
- వీటిలోని పీచు మలబద్ధకం సమస్యనునివారించడంతోపాటు కడుపు ఉబ్బరాన్నితగ్గస్తుంది.
- కడుపులో మంటను తగ్గిస్తాయి.
- జలుబు, దగ్గులనుతగ్గంచడంలో ముందుంటాయి.
- ఒత్తిడి, ఆందోళనలను నియంత్రించి గుండె జబ్బులు రాకుండా చూస్తాయి.
- రక్తాన్ని శుద్ధి చేస్తాయివి.
- ఈ విత్తనాలను నిమ్మ రసం, పండ్ల రసాలు, ఫ్రూట్ సలాడ్లు, మజ్జిగ, మిల్క్ షేక్స్‌లోకలిపి తీసుకుంటారు. వీటిని తాగడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది.
- రాత్రంత నానబెట్టి ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకుంటే తక్షణ శక్తి లభిస్తుంది. రోజంతా చురుగ్గా ఉంటారు. శారీరక శ్రమ చేసేవారు, క్రీడాకారులు వీటిని తమ ఆహారంలో చేర్చుకుంటే చాలా మచిది. 11. ఈ గింజల్లో యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇన్ని లాభాలున్న వీటిని తీసుకోవడం వెంటనే మొదలుపెట్టండి మరి. ఈ గింజలను నీళ్లలో నానబెట్టిన తర్వాతే తీసుకోవాలి. తలనొప్పిగా నిపించినప్పుడు ఈ నీళ్లను తాగితే ఉపశమనంగా ఉంటుంది. ❑

# పింక్‌చాయ్ !



గులాబీ రంగులో ఉన్న పానీయం ఏంటా అనుకుంటున్నారా? ఇది కశ్మీర్ ప్రత్యేకం. పింక్ చాయ్. దీన్నే నన్చాయ్ అని కూడా అంటారు. శీతాకాలం ప్రత్యేకంగా దీనిని తయారుచేస్తారు. చూడచక్కని రంగు మాత్రమే కాదు పోషకాలు కూడా అందిస్తుందీ పింక్ చాయ్. అందుకే ఈ గులాబీచాయ్‌ని సీజన్‌లో ఒక్కసారైనా తాగాలనుకుంటారు. ఇంత రుచి ఉంది కాబట్టి దీనిలో ఏవో ఫుడ్ కలర్స్‌ని కలిపారనుకుంటే పొరపాటు. పోషకాలని కోల్పోకుండా నీడలో ఆరబెట్టిన తేయాకుకి బేకింగ్ సోడాని ప్రత్యేకమైన పద్ధతిలో కలపడం వల్ల ఆ రంగు వస్తుంది. అలాగే ఉప్పు, మసాలాల్లో వాడే స్టార్ అనైజ్, యాలకులు, దాల్చిన చెక్క, బాదం, వాల్‌నట్స్, కుంకుమ పువ్వు వాడి చేస్తారు. శీతాకాలంల ఎదురయ్యే అనేక అనారోగ్య సమస్యల నుంచి ఈ చాయ్ రక్షిస్తుందని సాయంత్రం పూట రొట్టెతోపాటు ఈ చాయ్‌ని తాగుతుంటారు. ❑

# వ్యాయామానికి సమయం లేదా?

జిమ్‌కెళ్లడానికి తీరిక లేదని చెప్పేవారే ఎక్కువ. ఇలాంటి వారు ప్రత్యేకంగా సమయం కేటాయించనక్కర్లేకుండానే వ్యాయామం ఎలా చేయచ్చంటే...

- బరువు తగ్గాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా.. శారీరక శ్రమ అవసరం. దానికి ఉదయాన్నే సమయం కేటాయించలేకపోతే.. మీ పనంతా అయ్యాకే.. వ్యాయామం చేయండి. లేదంటే రోజు మధ్యలో పది నిమిషాల చొప్పున చిన్న ఎక్సర్‌సైజ్‌లు చేయండి. ఇవన్నీ శరీరాన్ని చురుగ్గా ఉంచుతాయి.
- నడవడం వల్ల బరువు తగ్గడమే కాక కాళ్లు, చేతులు, కీళ్ల కండరాలు బలంగా మారుతాయి. ఎముకలు గట్టి పడ తాయి. రక్త ప్రసరణ బాగా జరుగుతుది. నిద్రలేమి అదుపులో ఉంటుంది. ఇందుకోసం ఉన్న చోటే ఉండి కూడా ట్రెడ్‌మిల్ తరహాలో వాకింగ్ చేసేయొచ్చు. ఇదీ శరీరం మొత్తానికీ కదలిక తెచ్చి వ్యాయామ ఫలితం అందిస్తుంది.
- నడకకి ట్రాక్ సూట్లూ, బూట్లే అక్క ర్లేదు. వట్టి పాదాల తోనూ నడ వొచ్చు. అయితే ఇది శుభ్రమైన పచ్చిక బయళ్ల మీద మాత్రమే. ఈ తరహా నడక పాదాలకు రక్తప్రసరణ అందించి ఆరోగ్యంగా ఉంచుతుంది. ❑



## చెలి చిట్కా

- పెదాల వల్ల ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే వారానికి ఒసారి టేబుల్ సాల్ట్‌తోగాని, బేకింగ్‌సోడాతో గాని తోము కోవాలి.
- పెదాల వల్ల ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే రోజూ నిద్రించే ముందు మీగడగానీ,వెన్నగానీ రాస్తుండాలి.
- పెదాలు నల్లగా ఉన్నవారు రాత్రి నిద్రించే ముందు బీట్‌రూట్ రసం రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ❑

# చిన్నారులతో ఒత్తిడి మాయం

**చిన్నారులతో కలిసి ఆడటం ఆనందాన్నివ్వడంతోపాటు తల్లీబిడ్డల అనుబంధాన్నీ రెట్టింపు చేస్తుంది. అంతేకాదు.. ఒత్తిడి, ఆందోళనలను దూరం చేసే శక్తి పిల్లలకు ఉందని చెబుతున్నారు నిపుణులు.**



**మరచిపోవాలి...** పిల్లలతో ఆడేటప్పుడు వారి వయసులోకి పెద్దవాళ్లు మారిపోవాలి. వాళ్ల చిల్లిపి చేష్టలు మానసిక ఆనందాన్ని ఇస్తాయి. వారికీ కొన్ని మధుర జ్ఞాపకాల్ని అందించిన వాళ్లం అవుతాం. వారికి కథ చెప్పేటప్పుడు పూర్తిగా ఆయా పాత్రల్లో లీనమై, నటించి మరీ చెబితేనే బాగా గుర్తుండిపోతుంది. అంతేకాదు ఆ సమయంలో మన మెదడు కూడా పూర్తిగా ఆ సదర్భంలోకి జారిపోతుంది. ఇది ఒత్తిడిని దూరం చేసి మనసును ఉల్లాసంగా మార్చేస్తుంది.

**నియమాలకు దూరంగా...** చిన్నారుల ఆటల్లో వాళ్ల నియమాలనే పాటించాలి. పెద్దరికాన్ని పక్కనపెట్టేయాలి. క్రికెట్, టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటి వాటిల్లోనూ నిబంధనల గురించి చెప్పొద్దు. వాళ్లకి తెలిసినట్లు ఆడనివ్వండి. అప్పుడు మనసేకాదు.. శరీరం ఉత్తేజితమవుతుంది.

**సమస్యల్లో...** ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఆందోళనకు గురవుతుంటాం. ఆ సమయంలో పిల్లలతో కలిసి పాటలు పాడటం లేదా నృత్యం చేయడం ప్రారంభిస్తే చాలు. అలాగే వాళ్లకు తెలిసిన నృత్యాన్ని పెద్దవాళ్లూ నేర్చుకోవడానికి ప్రయత్నించాలి. అప్పటివరకు మనసులో దాగి ఉన్న ఒత్తిడి అంతా దూదిపింజలా మాయమవుతుంది. కనీసం రోజుకోసారి ఇలా చేయగలిగితే నిత్యం సంతోషంగా ఉండొచ్చు. ❑

# లంచ్‌బాక్స్ జాగ్రత్తగా..

కొవిడ్ ప్రభావం లంచ్‌బాక్స్‌ల మీదా పడింది. ఆఫీసుల్లో ఉద్యోగులు, లంచ్ బాక్స్‌ని మార్చుకుని రుచి చూసే సంస్కృతికి కాలం చెల్లిపోయింది. వైరస్ సోకే వీలు లేని లంచ్ ఏర్పాట్లే అంతాటా! ఈ కొత్త సంస్కృతిలో భాగంగా.. పెద్ద పెద్ద ఆఫీసుల్లో భోజనాన్నీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ఆధారంగానే నడుస్తున్నాయి. ఉద్యోగులు భద్రతే ప్రధానంగా సాగుతున్న ఈ నూతన ధోరణి విశేషలు ఇవి..



వర్చ్యువల్ పార్టీ! ఆఫీసుల్లో ఉద్యోగులందరూ గుంపులుగా చేరి, సరదాగా పార్టీ చేసుకునే పరిస్థితి లేదు. అయితే ఆ సరదాలను వదులుకోవడం ఇష్టంలేని సంస్థలు ప్రత్యామ్నాయాల కోసం వెతుకులాట మొదలుపెట్టాయి. ఒక ఫుడ్ డెలివరీ సంస్థ. ఓ వినూత్న ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసు కొచ్చింది. ఉద్యోగులందరూ వర్చ్యువల్‌గా కలిసి పార్టీ చేసుకునే సౌల భ్యాన్ని కలిగిస్తోంది. ఇందుకోసం 'దివర్క్ కెఫ్ డాట్ కామ్' అనే ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్‌లో ఉద్యోగుల డాటా బేస్ అప్‌డేట్ చేస్తే చాలు. ఆ సంస్థ ఆఫీసులో పనిచేస్తున్న ఉద్యోగులకు, ఇటు ఇంట్లో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న ఉద్యోగులకు ఒకే సమయంలో పిజ్జాలను డెలివరీ చేస్తుంది. డెలివరీ చేసే ఆహారంతో పాటు, అందించే బిల్‌లో, పదార్థాలను తయారుచేసే పనివాళ్ల ఆరోగ్య హామీ పత్రం వివరాలు కూడా ఉంటాయి. వైరస్ అంటుకునే వీలు లేకుండా పదార్థాలను అల్ట్రా వయొలెట్ బాక్స్‌లో డెలివరీ చేస్తారు. అంతటా మిషన్లే! వంటకు ముందు కూరగాయలను కడగడం, తరగడం లాంటి పనులకూ మిషన్లనే వాడుతోంది 'ఈట్ ఫిట్ అనే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ. ఇందుకోసం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ.ఒ.టి) అనే పరికరాలు, వైర్‌లెస్ సెన్సర్లను కూడా వాడుతోంది. వైర్‌లస్ సెన్సార్లు, వంట సిబ్బంది ధరించే రంగు టోపీలను గుర్తించి, వారి కదలికలను నమోదు చేస్తూ ఉంటాయి. ఈ విధంగా మాం సాహా, శాకాహార వంటవాళ్లు పరిధు లకు కట్టుబడి కదులుతూ ఉం టారు. కాబట్టి పదార్థాలు కలిసి పోయే సమస్యా ఉండకుండా ఈ సంస్థ జాగ్రత్తలు తీసుకుంటుంది. అలాగే పదార్థా లను బయోడగ్రేడబుల్ పైపొరతో ప్యాక్ చేస్తోంది. పి.పి.ఇ. సూట్లలో.. ఆఫీసుల్లోని ప్యాంట్రీ సేవలు కూడా 'కొవిడ్- 19'కు తగ్గట్టు రూపం మార్చు కుంట న్నాయి. దానిలో పని చేసే ఉద్యోగులు యూనిఫామ్‌ల పైన పి.పి.ఇ. సైట్లను ధరిస్తున్నారు.అలాగే కొన్ని సంస్థల్లో ప్యాంరటీ సర్వీసుల నుంచి కాఫీ, టీలు తయారుచేసే బెవరేజ్ మిషన్లను తలగించారు. ❑

# ముత్యాల ముగ్గు

15 చుక్కలు 5 వరుసలు 5 వచ్చేవరకు మధ్య చుక్కలు



కాసర సింధు
జంగారెడ్డి గూడెం
ప.గోదావరి జిల్లా



21 చుక్కలు 1 వరకు





ఎ.ప్రసూన్న,
నక్కలగూడ
హన్మకొండ

## కొత్త యేడాదిలో బిసిసిఐ సెలక్షన్‌కమిటీ




**న్యూఢిల్లీ:** కొత్త సెలక్షన్‌కమిటీ ఏర్పాటుపై వస్తున్న అపోహలు, చెలరేగుతున్నఊహాగానాలకు బిసిసిఐ తెరదించనున్నది. ఈ నెలాఖరులోగా కమిటీపేర్ల ఖరారవుతాయని బిసిసిలోని కొందరు పెద్దలే చెపుతున్నారు. వచ్చే ఏడాది జనవరిలో కొత్తసెలక్షన్‌కమిటీ ఏర్పడరుతుందని ముగ్గురు సభ్యుల క్రికెట్‌సలహామండలి కొత్త సెలక్షన్ కమిటీ సభ్యులను ఎంపికచేయనున్నట్లు తేలింది. అశోక్ మల్హోత్రా, జతిన్‌ఫరాంజపే, సులక్షణ నాయక్‌లు ముంబైలోని బిసిసిఐ కార్యాలయంలో డిసెంబరు 30వ తేదీ సమావేశం అవుతున్నారు. బిసిసిఐ అధికారులతో చర్చించి సెలక్షన్ కమిటీ సభ్యులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఆ తర్వాత ఎంపికైన వాళ్లపేర్లను ప్రకటించే ఛాన్స్ ఉంది. వచ్చే ఏడాది వన్డే వరల్డ్‌కప్‌కి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. 2011తర్వాత ఒక్క మెగా టోర్నీలోకూడా టీమిండియా విజేతగా రాలేదు. దీనితో వచ్చేఏడాది స్వదేశంలోజరిగే ప్రపంచకప్ ట్రోఫీపై భారత్‌జట్టుఫోకస్ పెరిగింది. సెలక్షన్ కమిటీ ప్రాధాన్యత ఇపుడు పెరిగింది. ఈ ఏడాది శ్రీలంకలోజరిగిన ఆసియా కప్‌లో భారత జట్టు చెత్తప్రదర్శనతో ఇంటిదారిపట్టింది. టి20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో టీమిండియా ఓటమి అనంతరం జట్టుకూర్పుపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. దాంతో చేతన్‌శర్మ కమిటీని రద్దుచేయాలనే డిమాండ్లు వచ్చాయి. సెలక్షన్‌కమిటీపై నవంబరులో బిసిసిఐ వేటువేసింది. ఆ వెంటనే నోటిఫికేషన్ వచ్చింది. ఈ పోస్టులకు అప్లైచేసుకునేవాళ్లకు ఉండాల్సిన అర్హతలను బిసిసిఐ స్పష్టంగా నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

## అఫ్ఘాన్‌జట్టు కొత్తకెప్టెన్‌గా రషీద్‌ఖాన్



**కాబూల్:** ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ కొత్త కెప్టెన్‌గా జట్టుస్టార్ ఆల్ రౌండర్ రషీద్‌ఖాన్ ఎంపికయ్యాడు. ఈ ఏడాది టి20 ప్రపంచకప్‌లో ఆఫ్గన్ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ మహ్మద్‌నబీ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అప్పటినుంచి బోర్డు కొత్త టి20 కెప్టెన్‌ఖు ఎన్నుకోలేదు. తాజాగా బోర్డు మరోసారి రషీద్‌ఖాన్‌వైపే చూసింది. గతంలో వద్దనుకున్న ఆటగాడే మళ్లీ దిక్కయ్యాడు. ఇక టి20 కెప్టెన్ రషీద్‌ఖాన్ ఎంపికవడం ఇది రెండోసారి. గతంలో 2021 టి20 ప్రపంచకప్ జట్టు ఎంపికచేసిన రెండురోజులకే రషీద్‌కెప్టెన్సీనుంచి తప2కున్నాడు. కేవలం రెండునెలలు మాత్రమే కెప్టెన్సీ నిర్వహించాడు. కొన్ని అంశాల్లో బోర్డుతో తలెత్తిన సమస్యల కారణంగానే కెప్టెన్సీనుంచి తప్పుకుంటున్నట్లు రషీద్ ఆసమయంలో వివరించాడు. రషీద్‌స్థానంలో మహ్మాద్‌నబీని బోర్డు కెప్టెన్‌గా ఎంపికచేసింది. అలా రెండేళ్లపాటు మహ్మాద్‌నబీ జట్టును నడిపించాడు. ఆతని కెప్టెన్సీలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు మంచి విజయాలునమోదుచేసింది. ఈ ఏడాదిజరిగిన టి20 ప్రపంచకప్‌లోమాత్రం నిరాశాజనకప్రదర్శన చేసింది. రెండు మ్యాచ్‌లు వర్షంతో రద్దుకాగా మిగిలినమూడు మ్యాచ్‌లలో ఓడి సూపర్12 దశలోనే వెనుదిరిగింది. ఈ ఓటమికి బాధ్యతవహిస్తూ నబీ మరుసటిరోజే కెప్టెన్సీనుంచి తప్పుకున్నాడు. కొత్త టి20 కెప్టెన్‌గా ఎంపికవడంపై రషీద్‌ఖాన్ స్పందించాడు. టి20 కెప్టెన్‌గా తిరిగి ఎంపికైనందుకు సంతోషంగా ఉంది. కెప్టెన్ పాత్రతో నాపాత్ర మరితపెరిగిందని, కెప్టెన్సీ అనేది ఎంతో సవాలుతో ఉన్నదని ఈ సవాల్‌స్వీకరించేందుకు నేను సిద్ధమేనని అన్నాడు. ఆఫ్ఘన్‌ఖు మూడు ఫార్మాట్లలో సమర్థంగా నడిపించే సత్తా రషీద్‌ఖాన్‌కు ఉంది. కెప్టెన్‌గా ఉన్నతస్థానం అందుకుంటాడని, జట్టును గౌరవస్థానంలో నిలబెడతాడని ధీమా వ్యక్తంచేసింది. ఆఫ్ఘన్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్ మీర్వాయిజ్ అష్రఫ్ మాట్లాడుతూ మొత్తం శక్తిసామర్థ్యాలుచూసాకే ఎంపికచేసినట్లు తెలిపాడు. ఇప్పటివరకూ 74 టి20 మ్యాచ్‌ల్లో 122 వికెట్లుతీసి 86 వన్డేల్లో 163 వికెట్లు ఐదు టెస్టుల్లో 34 వికెట్లు రషీద్‌పడగొట్టాడు.




టి20 క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్

## రేసులో సూర్య!

**ముంబయి:** టి20 క్రికెట్‌లో ఈ ఏడాది మంచి ఫామ్‌కొనసాగించిన ఆటగాళ్లను ఐసిసి అవార్డులతో సత్కరిస్తోంది. ఈనేపథ్యంలో ఐసిసి మెన్స్ 2022 టి20 క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ అబవార్డుకు నామినేట్ అయిన ఆటగాళ్ల జాబితాను ఐసిసి గురువారం వెల్లడించింది. అవార్డు రేసులో నలుగురు ఉన్నారు. టీమిండియానుంచి సూర్యకుమార్‌తో పాటు ఇంగ్లండ్‌యువ ఆల్‌రౌండర్‌శామ్‌కరన్, పాకిస్థాన్ ఓపెనర్ మహ్మాద్‌రిజ్వాన్, జింబాబ్వే ఆల్‌రౌండర్ సికిందర్‌రజాలు పోటీపడుతున్నారు. టి20 ప్రపంచకప్‌లో నలుగురు ప్లేయర్లు తమ జట్టు విజయాల్లో కీలకంగా నిలిచారు.

టి20ల్లో ఈ ఏడాది సూర్యకుమార్ అత్యధికరుగులు వీరుడుగా నిలిచాడు. 31 మ్యాచ్‌ల్లో 187.43 స్ట్రైక్‌రేటుతో 1164 పరుగులుచేసాడు. పొట్టిక్రికెట్‌లోసూర్య అత్యధికంగా 68సిక్స్‌లు కొట్టాడు. భీకరఫామ్ కొనసాగించిన ఆతడు రిజ్వాన్‌ఖు వెనక్కినెట్టి ప్రపంచనంబర్‌వన్‌ర్యాంకు సాధించాడు. కివీస్‌సిరీస్‌లోను సూర్య చెలరేగి ఆడి కెరీర్‌లో రెండో టి20 సెంచరీ నమోదుచేసాడు. ఇక శామ్‌కరన్ ఇంగ్లండ్‌కు కీలకంగా నిలిచాడు. డెత్ ఓవర్ల బౌలింగ్ స్పెషలిస్టు అయిన శామ్‌ప్రత్యర్థులకు దడపుట్టించాడు. టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా నిఇచాడు. ఐపిఎల్ 2023 మినీవేలంలో రికార్డుదరకు అమ్ముడయ్యాడు. పంజాబ్‌కింగ్స్ ఆతడిని 18.50 కోట్లకు కొనుగోలుచేసింది. పాక్‌ఓపెనర్ మహ్మాద్‌రిజ్వాన్ టి20ల్లో డేంజరస్ క్రికెటర్. ఒక్కసారి క్రీజులో నిలదొక్కుకుంటే ఆతడిని ఔట్‌చేయడం అంత ఈజీకాదు. ఈసారి వరల్డ్‌కప్‌లో అంతగా మెరవనప్పటికీ ఏడాదిప్రదర్శన మాత్రం అద్భుతంగానే ఉంది. రిజ్వాన్ ఈ ఏడాది 25మ్యాచ్‌ల్లో 996 పరుగులతోపాటు కీపర్‌గా తొమ్మిదిక్యాచ్‌లు మూడు స్టంపింగ్స్‌చేసాడు. వీటిలో 10 హాఫ్‌సెంచరీలుక కూడా ఉన్నాయి. ఇక పాకిస్థాన్ మూలాలున్న జింబాబ్వే ఆటగాడు సికిందర్‌రజా. తన ఇన్నింగ్స్‌తో అభిమానులను ఆకర్షించాడు. మొత్తంగా 24 మ్యాచ్‌ల్లో 735 పరుగులతోపాటు 25 వికెట్లుతీసాడు. ఇక మహిళల విభాగంలో టీమిండియానుంచి స్టార్‌బ్యాటర్‌స్మృతో మంధాన ఐసిసి వుమెన్స్ టి20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు నామినేట్ అయింది. మందానతోపాటు పాకిస్థాన్‌నుంచి నిదాదార్, న్యూజిలాండ్‌నుంచి సోఫీ డివైన్, ఆస్ట్రేలియానుంచి తాహిలా మెక్‌గ్రాత్ ఈ వార్డుకోసం పోటీపడుతున్నారు.

## డబుల్‌సెంచరీతో కేన్ విలియమ్సన్ ధమాకా!



**కరాచి:** పాకిస్థాన్‌తో న్యూజిలాండ్ కొనసాగిస్తున్న తొలి తెస్టులో కివీస్ మాజీ కెప్టెన్‌కేన్ విలియమ్సన్ డబుల్ సెంచరీతో అదరగొట్టాడు. 722రోజుల సుదీర్ఘ విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీచేసిన కేన్ డబుల్‌సెంచరీగా మలిచాడు. దీనితోకివీస్ తొలి ఇన్నింగ్స్‌ను 612/9గా డిక్లేర్‌చేసింది. అంతకుముందు పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 438 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్‌తరపున బాబర్ అజమ్ 161 పరుగులుచేసి టాప్‌స్కోరరుగా నిలిచాడు. ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ 48 పరుగులకే మూడు వికెట్లుకోల్పోయింది. ఈదశలో బాబర్ ఆజమ్ సర్ఫరాజ్ అహ్మద్ 86, 194 పరుగుల భాగస్వామ్యంతో పాక్ కోలుకుంది. రెండోరోజు అఘా సల్మాన్ 103 పరుగులతో పాకిస్తాన్ 400 పరుగులకుపైగా చేసింది. పాక్‌కు ధీటుగా కివీస్ రెండోరోజు ఆటముగిసేసమయానికి వికెట్‌నష్టపోకుండా 167 పరుగులుచేసింది మూడోరోజు టామ్ లాథమ్ 113 సెంచరీచేయగా కాన్వే 92 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. తర్వాత కేన్ విలియమ్సన్ ఓపిగ్గా ఆడి సెంచరీచేసాడు. ఊడోరోజు ఆటముగిసేసమయానికి 105 పరుగులతో నాటౌట్‌గా ఉన్న కేన్ నాలుగోరోజు దాన్ని డబుల్‌సెంచరీగా మార్చాడు. ఇష్‌సోధీ 180 బంతుల్లో 65 పరుగులుచేసయగా ఆతడితోకలిసి ఏడో వికెట్‌కు 159 పరుగులుతెచ్చాడు. వరుసోవర్లలో సోధీ వాగ్నర్‌లను పాక్‌బౌలర్లు ఔట్‌చేసారు. అజాజ్‌పటేల్ అండతో విలియమ్సన్ డబుల్‌సెంచరీచేయగానే కివీస్ 612/9 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. దీనితో న్యూజిలాండ్‌కు తొలి ఇన్నింగ్స్‌లో కీలకమైన 174 పరుగులు ఆధిక్యత లభించింది. కేన్‌మామకు టెస్టుల్లో ఇది ఐదో డబుల్‌సెంచరీ. టెస్టుల్లో అత్యధిక ద్విశతకాలుచేసిన కివీస్‌బ్యాటర్‌గా కేన్ రికార్డుసాధించాడు. బ్రెంటన్ మక్‌కల్లమ్‌ను కేన్ వెనక్కినెట్టాడు.

## రాకీభాయ్‌తో హార్థిక్ పాండ్యా



అహ్మదాబాద్: టీమిండియా స్టార్‌క్రికెటర్ పాన్ ఇండియా హీరో యష్ కలిసి దిగిన ఫోటోలు ఇపుడు నెట్‌లో హాల్‌చల్‌చేస్తున్నాయి. కెజిఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా వచ్చిన గుర్తింపుతో రాకీబాయ్‌గా భారత క్రికెటర్‌ను కలిసాడు. యష్ భుజాలపై చేతులువేసిన హార్థిక్ తను, తన సోదరుడు కృణాల్‌పాండ్య మధ్యలో ఉనన యష్ ఫోటోను తన ఇన్‌స్టాలోపోస్టుచేసాడు. ఈ ఫోటోలు కాసేపట్లోనే సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. కృనాల్‌పాండ్య సాయిబాబాలా ఉన్నాడంటూ నెటిజన్లు కామెంట్లు కూడాపెట్టారు.

పాండ్య బ్రదర్స్ గెటప్‌చూస్తుంటే రాకీబాయ్ ముంబైలోనే వారిని కలిసినట్లు చెపుతున్నారు. హార్థిక్‌కు సినీ హీరోలంటే ఇష్టం. 2022 సెప్టెంబరులో హైదరాబాద్ వేదికగా ఆసీస్‌తో మ్యాచ్ గెలిచాక పాండ్యసహా చాలామంది భారత క్రికెటర్లు ట్రిపుల్ ఆర్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపుపొందిన రామ్‌చరణ్ ఇంటికివెళ్లారు. పాండ్యసహా టీమిండియా క్రికెటర్లను చెర్రీ తన ఇంటికి ఆహ్వానించినట్లుప్రచారం జరిగింది. చరణ్ హార్థిక్‌ల ఫోటోలు వైరల్ అయ్యాయి. ఇక యష్‌పరంగచాఊస్తే ప్రపంచవ్యాప్తంగా కెజిఎఫ్ 1200 కోట్లు వసూలుచేసింది. వసూళ్లలోట్రిపుల్ ఆర్‌ను మించిపోయింది. ఇపుడు కెజిఎఫ్3 కూడా పట్టాలెక్కుతుందని అంచనా. ఈ చిత్రంలో హార్థిక్ నటిస్తున్నాడా అని కొందరునెటిజన్లు ఫన్నీ కామెంట్లు పెడుతున్నారు.




## సఫారీలపై కంగారూల గెలుపు

### 2:1తేడాతో ఆసీస్ సిరీస్ కైవసం

**మెల్‌బోర్న్:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా గెలుపొందింది. ఇన్నింగ్స్ 182 పరుగుల తేడాతోగెలిచిన ఆసీస్ మరోమ్యాచ్ మిగిలి ఉండగానే 2:1తో టెస్ట్‌సిరీస్ కైవసంచేసుకుంది. ఆసీస్‌జట్టు సొంతగడ్డపై దక్షిణాఫ్రికాపై టెస్టుసిరీస్ గెలవడం గత 16 ఏళ్లలో ఇదే మొదటిసారి. తొలి ఇన్నింగ్స్‌లో కామెరాన్ గ్రీన్ ఐదు వికెట్లతో సత్తా చాటాడు. దక్షిణాఫ్రికా 189 పరుగులకే ఆలౌట్ అయింది. డేవిడ్ వార్నర్ డబుల్‌సెంచరీ, అలెక్స్ కేరీ 111 శతకం బాదారు. స్టీవ్‌స్మిత్ 85, హెడ్51, గ్రీన్ 51 నాటౌట్‌గా నిలిచారు. ఆస్ట్రేలియా 575:8వద్ద మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. రెండో ఇన్నింగ్స్‌లోను సఫారీ జట్టు ఆకట్టుకోలేదు. తెంబా బవుమా 65 మినహా ఇతర బ్యాటర్లు క్రీజులో నిలవలేకపోయారు. వర్షంతో మూడోరోజు ఆటకు బ్రేక్ వచ్చింది. అప్పటికే 7 ఓవర్లలో 15/1తోనిలిచిన దక్షిణాఫ్రికా నాలుగోరోజు 210 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో ఇన్నింగ్‌స 182 పరుగులు తేడాతో ఆసీస్ విజంసాధించింది. అంతకుముందుబ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగాజరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఇరుజట్లు మధ్య నామమాత్రమైన మూడోటెస్టు సిడ్నీవేదికగా జనవరి నాలుగునుంచి జరిగింది.

## పన్ను పరిమితి 5 లక్షలకు పెంపు!




**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారుల నుంచి దీర్ఘకాలంగా ఉన్నడిమాండ్ ఈ సారి సాకరమయ్యే అవకాశం కనిపిస్తోంది. పన్ను మినహాయింపు పనిమితిని రూ.5 లక్షలకు పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాబోయే బడ్జెట్‌లో ఈ మేరకు ప్రకటన చేసే అవకాశమున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం రూ.2.5 లక్షలుగా ఉన్న పరిమితిని రూ.5 లక్షలకు పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీని వల్ల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థ రికవరీ సాధ్యమవుతుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. పరిమితి పెంపు ద్వారా పెట్టుబడులను కూడా ప్రోత్సహించినట్లు అవుతుందని ఆయా వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 2.5లక్షల రూపాయల వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్నూ లేదు. రూ.2.5లక్షల నుంచి రూ.5 లక్షల ఆదాయం కలిగిన వారికి 5 శాతం పన్ను వర్తిస్తోంది. 60-80యేళ్ల వయసు ఉన్న సీనియరర్ సిటిజన్లకు ఈ పన్ను పరిమితి రూ.3 లక్షలుగా ఉంది. 80 యేళ్లు పైబడిన సూపర్ సీనియర్లకు రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తోంది. 60యేళ్లలోపు ఉన్నవారికి ఆదాయపు పన్ను పరిమితిని రూ.5 లక్షలకు పెంచాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. దీనిపై గత కొన్ని బడ్జెట్‌ల్లో నిరాశ ఎదురవుతూనే ఉంది. అయితే 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో మోడీ 2.0 ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టబోయే చివరి బడ్జెట్ ఇదే అవుతుంది.

## మోడీ, నేను గుజరాత్ వాళ్లమే: అందువల్లే విమర్శలు- అదానీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** తన వ్యాపార సామ్రాజ్య వృద్ధిని ఏ ఒక్క రాజకీయ నాయకుడితోనూ ముడిపెట్టలేమని భారత వ్యాపార దిగ్గజం, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోడీతో తనకున్న సంబంధాల వల్ల వ్యాపారంలో లబ్ధి పొందారనే ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. అదానీ గ్రూప్ ప్రమాణం మూడు దశాబ్దాల క్రితం కాంగ్రెస్‌కు చెందిన రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రారంభమైందని అదానీ చెప్పారు. 'ప్రధాని మోడీ, నేను ఒకే రాష్ట్రానికి చెందినవాళ్లం. అందుకే అలాంటి నిరాధారమైన ఆరో పణలకు నన్ను సులభంగా, లక్ష్యంగా చేసుకున్నారు. ఇలాంటి కథనాలు నాపై మోపడం దురదృష్టకరం అని ఒక ఇంటర్వ్యూలో గౌతమ్ అదానీ అన్నారు.




తమ గ్రూప్ విజయాన్ని స్వల్పకాలిక దృష్టితో చూసినప్పుడే ఈ ఆరోపణలు వస్తున్నాయని, గిట్టని వాళ్లే విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. 'ఏ ఒక్క నాయకుడి వల్లో నా వృత్తిపరమైన విజయం సాధ్యం కాలేదు. మూడు దశాబ్దాలకుపైగా సుదీర్ఘ కాలంలో అనేక మంది నాయకులు, ప్రభుత్వాలు ప్రారంభించిన విధానాలు, సంస్థాగత సంస్కరణలు మా విజయానికి కారణం అయ్యాయి. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఎగ్జిమ్ విధానాన్ని సరళీకరించినప్పుడు ఇదంతా ప్రారంభమైందని తెలిస్తే చాలా మంది ఆశ్చర్యపోతారు. 1991లో నరసింహారావు, మన్మోహన్ సింగ్ ద్వయం భారీ ఆర్థిక సంస్కరణలను ప్రారంభించినప్పుడు నా రెండోదశ వృద్ధిమొదలైంది. అనేకమంది ఇతర పారిశ్రామికవేత్తల మాదిరిగానే నేను కూడా ఈ సంస్కరణల ద్వారా లబ్ధి పొందాను' అని అదానీ అన్నారు. 1995లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బిజెపికి చెందిన కేశుభాయ్ పటేల్ ఎన్నిక కావడం, ముంద్రాలో తన మొదటి ఓడరేవును నిర్మించడానికి దారితీసిన తీరప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టడం తన వ్యాపారంలో మూడో మలుపు అని అన్నారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ హయాంలో ఆ రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిసారించింది. ఆయన విధానాలు, వాటి అమలు రాష్ట్ర ఆర్థిక రంగాన్ని మార్చడమే కాకుండా, పరిశ్రమలు, ఉపాధిని కూడా అనుమతించాయి. అది నా వ్యాపార జీవితంలో నాలుగో మలుపు అయింది అని అదానీ పేర్కొన్నారు. అదేవిధంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు ధీరూభాయ్ అంబానీ నుంచి తాను స్ఫూర్తి పొందానని చెప్పారు. ఇక తన వ్యాపారాలన్నీ వృద్ధిపరమైన, సమర్థులైన సిఇఒ పర్యవేక్షణలోనే అదానీ వెల్లడించారు.

## కొచ్చర్ దంపతులు, ధూత్‌లకు జ్యుడీషియల్ కస్టడీ!

**ముంబై, డిసెంబరు 29:** విడియోకాన్ మోసపూరిత రుణాల వ్యవహారంలో సిబిఐ అరెస్టు చేసిన ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, విడియోకాన్ ఛైర్మన్ వేణుగోపాల్ ధూత్‌లను ముంబై సిబిఐ స్పెషల్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఆదేశాలిచ్చింది. బ్యాంకు మోసం కేసులో ముగ్గురిని వచ్చే యేడాది జనిరి 10వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీకి కోర్టు గురువారం అనుమతిచ్చింది. విడియోకాన్ కేసులో కొచ్చర్ దంపతులను కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) అధికారులు గతవారం అరెస్టు చేసిన విషయం విదితమే. అనం తరం ఈ నెల 27న విడియోకాన్ ఛైర్మన్ వేణుగోపాల్ ధూత్‌ను కూడా సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో పలుమార్లు ముగ్గురికీ రిమాండ్ విధించిన కోర్టు తాజాగా విచారణనిమిత్తం మరో14రోజులు జ్యుడీషియల్ కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీచేసింది. విడియో కాన్ గ్రూప్ కంపెనీలకు 2012లో ఇచ్చిన రుణాలకు సంబంధించి అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో చందాకొచ్చర్ దంపతులపై సిబిఐ కేసు నమోదు చేసింది. ఆ సమయంలో ఐసిఐసిఐబ్యాంకు సిఇఒ హోదాలో చందా కొచ్చర్ 3,250కోట్ల రుణాలను మంజూరు చేశారు.

## 5జికి ఎయిర్‌టెల్ రూ.28వేల కోట్ల పెట్టుబడి!

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** టెలికం కంపెనీ భారతీ ఎయిర్ టెల్ రూ.27-28 వేల కోట్ల పెట్టుబడి వ్యయం చేయనున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా 5జి నెట్‌వర్క్ విస్తరణ లక్ష్యంగా ఈ పెట్టుబడి ఉంటుంది. మొబైల్ యాంటెన్నాలు, ఫైబర్, బ్రాడ్‌బ్యాండ్, ఎంటర్‌ప్రైస్ టెక్నాలజీ డేటా సెంటర్స్‌పై ఈ ఖర్చు చేస్తారు. ఎయిర్‌టెల్ మూలధన వ్యయం గత మూడేళ్లలో ఖర్చు చేసిన దానికి అనుగుణంగా ఉంటుంది. 5జి వేగవంతమైన రోల్‌అవుట్ కారణంగా ఇది హెచ్చు తగ్గులు ఉండవచ్చు. యేడాదివలో ఈ వ్యయంలో పెరుగుదలను చూడవచ్చు. క్రమంగా అదే స్థాయిలో కొనసాగవచ్చు అని కంపెనీ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. నవంబరు 26 నాటికి కంపెనీ 5జి నెట్‌వర్క్ కోసం 3,293 బేస్ స్టేషన్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. మొబైల్ సేవల ధరలు పెరిగే అవకాశం ఉందని అధికారి వెల్లడించారు. మార్కెట్ పరిస్థితులను బట్టి ధరల శ్రేణి ఆధారపడి ఉంటుందని అన్నారు.




## గూగుల్‌కు రూ.2,274 కోట్ల జరిమానా! : సిసిఐ

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** పోటీ వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నందుకు విధించిన పెనాల్టీని నిర్ణీత గడువులోపు చెల్లించనందుకు గూగుల్‌కు కాంపిటిషన్ కమిషన్‌ఆఫ్ ఇండియా (సిసిఐ) డిమాండ్ నోటీసులు జారీచేసింది. గూగుల్‌కు వ్యతిరేకంగా సిసిఐ అక్టోబరు చివర్లో రెండు ఆదేశాలు జారీచేసింది. రెండు కేసుల్లోనూ మొత్తం రూ.2,274 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ ముందు గూగుల్ సవాల్ చేసింది. వీటిపై ట్రిబ్యునల్ ఇంకా విచారణ నిర్వహించాల్సి ఉంది. పెనాల్టీ చెల్లించేందుకు గూగుల్‌కు ఇచ్చిన 60 రోజుల గడువు ఈ నెల 25నే ముగిసింది. దీంతో గూగుల్‌కు సిసిఐ డిమాండ్ నోటీసులు జారీచేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వాస్తవానికి సిసిఐ నిబంధనల కింద జరి మానా చెల్లించేం దుకు 30 రోజుల గడువే ఉంటుంది. సిసిఐ ఆదేశాలపై అప్పీల్‌కు వెళ్లామని, స్టే రాకపోతే చెల్లించాల్సి వస్తుందని గూగుల్ పేర్కొంది. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ రూపంలో గూగుల్ తన ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందని, అనుచిత వ్యాపార విధానాలను అనుసరిస్తోందంటూ సిసిఐ అక్టోబరు 20న 1,337.76 కోట్ల రూపాయల జరిమానాను విధించడం విశేషం. ప్లేస్టోర్ విధానాలపరంగా తనకున్న అధిక మార్కెట్ వాటాతో అనైతిక విధానాలు అనుసరిస్తున్నందుకు రూ.936 కోట్ల జరిమానా విధించాలంటూ అక్టోబరు 25న మరో కేసు విషయంలో సిసిఐ ఆదేశించింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడిం గ్ ప్రారంభించిన మార్కెట్లు దాదాపు చివరి అరగంట వరకు అదే బాటలో కొనసాగాయి. చివర్లో కొనుగోళ్ల అండతో లాభాల్లో ముగి సాయి. చివరకి సెన్సెక్స్ 223.60 పాయింట్లు పెరిగి 61,133.88 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 68.50 పాయింట్లు పెరిగి 18,191.00 వద్ద ముగిసింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.79 వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, టాటాస్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, సన్‌ఫార్మా, మహీంద్రాఅండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, టైటాన్, అల్ట్రాటెక్‌సిమెంట్స్, హిందుస్థాన్ యూని లీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, రిలయన్స్ వంటి షేర్లు క్షీణించాయి. కంపెనీకి చెందిన పలు ఆస్తులను మానిటైజ్ చేసి కొత్తగా మూలధనాన్ని సమీకరించడం కోసం మెక్లాయిడ్ రస్సెల్ పలువురు ఇన్వె స్టర్లతో చర్చలు జరుపు తోంది. దీంతో కంపెనీ షేరు ఇంట్రాడేలో మూడు శాతానికిపైగా పెరిగింది. చివరికి 2.48 శాతం లాభంతో రూ.31.05 వద్ద స్థిరపడింది.

# వాణిజ్యం

## నీరసించిన కెఫిన్ టెక్నాలజీ లిస్టింగ్

**ముంబై, డిసెంబరు 29:** ఆర్థిక సేవల ప్లాట్‌ఫారమ్ కెఫిన్ టెక్నాలజీస్, మార్కెట్ ఎక్ఛేంజీల్లో వీక్ లిస్టింగ్ జరిగింది. కంపెనీ ఐపిఒ బిఎస్‌ఇలో రూ.369 వద్ద లిస్ట్ అయ్యాయి. ఇదే క్రమంలో నేషనల్ స్టాక్‌ఎక్ఛేంజీలో కంపెనీ షేర్లు రూ.367 వద్ద లిస్టయ్యాయి. అయితే ఐపిఒలో పార్టిసిపేట్ చేసిన వారికి కంపెనీ రూ.366 వద్ద షేర్లను కేటాయించింది. కెపిన్ టెక్నాలజీస్ షేర్లు ప్రస్తుతం బిఎస్‌ఇలో 3శాతానికిపైగా క్షీణించి రూ.356.85 వద్ద ట్రేడవుతున్నాయి. ఇదే సమయంలో ఎన్‌ఎస్‌ఇలో కంపెనీ షేర్లు 2.16శాతం క్షీణించి రూ.358.10 వద్ద ట్రేడడయ్యాయి. కెఫిన్ టెక్ షేర్లు మార్కెట్లో లిస్ట్ అయిన తర్వాత ప్రమోటర్ల వాటా గతంలో కంటే తగ్గింది. ఈ ఐపిఒ 19డిసెంబరు 2022న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభించబడింది. ఆ సమయంలో కంపెనీ షేర్ ప్రైస్ బ్యాండ్‌ను రూ.347-366గా నిర్ణయించింది. ఈఐపిఒ ద్వారా కంపెనీ రూ.1500 కోట్లను సమీకరించింది. రిటైల్ ఇన్వెస్టర్లు గరిష్టంగా 13 లాట్‌లకు దరఖాస్తు చేసుకునేందుకు కంపెనీ అనుమతించగా, లాట్‌లో 40 షేర్లు ఉన్నాయి. గతంలో ప్రమోటర్లకు కంపెనీలో మొత్తం 74.37శాతం వాటా ఉండగా, ఐపిఒ తర్వాత అది 49.91శాతానికి తగ్గింది.

## వార్త జర్నలిజం కళాశాల

### ట్రైనీ జర్నలిస్టులకు ఆహ్వానం

జాతీయ తెలుగు దినపత్రిక 'వార్త' నిర్వహిస్తున్న జర్నలిజం కళాశాలలో ప్రవేశానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం.

**అర్హతలు** : తెలుగు, ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం కలిగి ఉండాలి. వర్తమాన సామాజిక అంశాలపై అవగాహన, విశ్లేషణ సామర్థ్యం అవసరం. కనీస విద్యార్హత ఏదైనా డిగ్రీ.

**దరఖాస్తు విధానం** : వయసు, విద్యార్హతలు, తదితర విషయాలను వివరంగా తెలియజేయాలి. అభ్యర్థుల ఫోటో జతచేస్తూ, సర్టిఫికేట్లు జిరాక్స్ ప్రతులు అందజేయాలి.

అభ్యర్థుల ఆసక్తికి తగినట్లుగా ఎడిటింగ్, రిపోర్టింగ్‌లో శిక్షణ ఉంటుంది. శిక్షణ కాలంలో నెలకు రూ.10 వేలు స్కాలర్‌షిప్ లభిస్తుంది. 6 నెలల శిక్షణ అనంతరం అర్హులైన వారికి తగిన వేతనంతో 'వార్త' ఎడిషన్లలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుంది. అభ్యర్థులు కనీసం రెండేళ్లు వార్తలో పనిచేయవలసి ఉంటుంది.

అభ్యర్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ఉంటాయి. సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలపై సొంతంగా రాసిన వ్యాసం జతచేసి దరఖాస్తులు పంపాలి.

అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ ప్రకటన నుంచి పదిరోజులలోగా అందేట్లు పంపాలి రాత పరీక్ష, ఇంటర్వ్యూ తేదీలు వారికి తెలియజేయడం జరుగుతుంది.

దరఖాస్తులు పంపవలసిన చిరునామా
ఎడిటర్,
'వార్త' జాతీయ తెలుగు దినపత్రిక
# 396, లోయర్ టాంక్ బండ్, హైదరాబాద్.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.